20th February, 1979

Tuesday

Phalguna 1900

THE ANDHRA PRADESH

LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

Ninth Day of the Third Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday, the 20th February 1979.
The House met at Half-past Eight of the Clock

(Mr. Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

Extension of Drinking Water Scheme In Nuzvid Town

)7—

*2284 (W) Q.—Sri P. Venkata Rao (Nuzvid):—Will the Minister for Panchayati Raj be pleased to state.

(a) the action taken by the Government on the representation given by the Local Legislator about the extension of drinking water scheme in Nuzvid Town;

(b) the population of this town and the number of people for whom drinking water is supplied by the Government;

(c) whether water is chlorinated ,

(d) if not, the action proposed to be taken in this matter; and

(e) whether the Government will consider to extend the scheme due to its backwardness ?

పంచాయతీ రాజ్ శాఖ మంత్రి (శ్రీ యం. కాగారెడ్డి):—

(ఎ) ఆ విజ్ఞాపన పత్రాన్ని పరిశీలించి నివేదిక పంపేవిమిత్తం హైదరాబాదులోని పంచాయతీరాజ్ శాఖ చీఫ్ ఇంజనీరుకు కృష్ణా కలెక్టరుకు పంపటం జరిగింది.

(బి) 1971 జనాభా లెక్కల ప్రకారం పట్టణం జనాభా 28,892. ప్రస్తుత పథకం మూడవవంతు జనాభాకు మాత్రమే ఉపయోగపడుతున్నది.

(సి) అవునండీ.

(డి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

*An asterisk before the name indicates confirmation by the Member.

(ఇ) నూజివీడు పట్టణం అంతటికీ మంచినీటి సరఫరాను విస్తరింపజేసే నిమిత్తం రక్షిత నీటి సరఫరా పథకం రూ. 10.00 లక్షల ఖర్చుతో పూర్తి గ్రాంటు పాక్షికపద్ధతిపై కేంద్ర సహాయ కార్యక్రమం క్రింద మంజూరు చేయబడింది.

శ్రీ పి వెంకటరావు — మంత్రిగారికి సమాచారం వేరుగా వచ్చింది. క్లోరిన్ కలుపబడుతున్నదా అంటే యస్ అన్నారు. కాని అటువంటిదేమీ లేదు. గత 45 రోజులుగా ఇస్పుడు సప్లయి చేస్తున్న మూడవ వంతు పాక్షికానికి కూడ సప్లయి లేకుండా పోయింది. 5 పంప్‌సెట్స్ పోయాయని చెప్పినప్పటికి మరమ్మత్తు కాలేదు. ఇప్పటికి త్రాగడానికి నీరు లేని పరిస్థితి వుంది? వెంటనే తగు చర్య తీసుకొంటారా ?

శ్రీ యం. భాగారెడ్డి :— ఇప్పటి పరిస్థితులలో మూడవ వంతు ప్రాంతానికి సరిపోయిన నీరు వుందని ఇందులో చెప్పబడింది. 10 లక్షల రూపాయల ఖర్చులో సి.ఐ పి. క్రింద మొత్తము జనాభాకు సరిపోయిన స్కీము శాంక్షన్ చేయబడింది. ఎస్టిమేట్స్ రెడీ అవుతున్నాయి. వెలలోపుగా పెండరు పిలవాలిన్ వానికి చెప్పడం జరిగింది. క్లోరిన్ బదులు బ్లీచింగ్ పౌడరు కలుపుతున్నారు అని తెలుస్తున్నది. ప్రస్తుతానికి సాధ్యోతుందనేది అర్థమవుతున్నది ఏదో కారణం ముగా ఇప్పుడున్న పంప్ సెట్స్ పనిచేయకపోతే లేదంటే వెంటనే అర్డర్సు ఇచ్చి రెక్టిఫై చేయిస్తాను.

శ్రీ పి. వెంకటరావు — జనరల్‌గా ఒక్కొక్క స్కీము క్రింద 10 గ్రామాలు కవర్ అయ్యే పరిస్థితి వుంది. పంప్ సెట్స్ చెడిపోతే ఒక్కొక్కటి 4 నెలలు నీరు సప్లయి కాని పరిస్థితి ఏర్పడుతున్నది. అందువల్ల స్టాండ్ బైగా డివిజ్ లెవెల్‌లో పంపు సెట్స్ పెట్టుకుని వెంటనే అవసరాలు తీర్చడానికి వీలుగా ఆ ప్రివిపుల్ని ఇవాల్వ్ చేస్తారా ?

శ్రీ యం. భాగారెడ్డి:— అది చాల మంచి సలహా. అమలు చేస్తాము

Special Scheme For Making Panchayats To Purchase Agricultural Implements

9 —

*2651 Q.—Sri Kasu Venkata Krishna Reddy (Narasaravpet):— Will the Minister for Panchayati Raj be pleased to state:

(a) whether there is special scheme with the Government, ma e Panchayats to purchase agricultural implements; and

(b) if so, the number of Panchayats involved in such scheme?

శ్రీ యం. భాగారెడ్డి:— (a) లేదండి.

(b) ఈ ప్రశ్న వుత్పన్నం కాదు

(శ్రీ కె. వి. కృష్ణా రెడ్డి :— గుంటూరు జిల్లాలో మందుల పంపకము జరిగినపుడు ఎక్కువగా కష్టి జరిగింది. కనీసము ఇకముందు రోజులలో అయినా అట్లా జరగకుండా పంచాయతీ సమితుల ద్వారా ఈ కార్యక్రమాన్ని విస్తృత పరిస్తే బాగుంటుంది. అలాంటి కార్యక్రమాన్ని తీసుకునే ఆలోచనం వుందా ?

(శ్రీ యం. బాగారెడ్డి — ఫండ్స్ అవైలబిలిటిని బట్టి ఇటువంటి కార్యక్రమాన్ని తీసుకునే అవకాశం సెక్షన్ 56 ప్రకారం గ్రామ పంచాయతీలకు వుంది. రు. 1000 ల వరకు ఖర్చు పెట్టి పెట్టికైడ్స్, స్ప్రేలు, డస్టర్స్ కొనడానికి అవకాశము వుంది. వారు చెప్పినట్లు ఫండ్స్ అవైలబుల్‌గా వుంటే ప్రభుత్వం ఎటువంటి నిబంధనలు పెట్టదు.

(శ్రీ సిపెచ్ విఠల రెడ్డి (నర్సాపూర్) :— వరి పైరుకు తెగుళ్ళు ఎక్కువగా పెరుగుతున్నవి కాబట్టి స్ప్రేలు కొనడానికి పంచాయతీలకు ఆపరల్ ఆర్డర్సు యిస్తారా ? రు 1000/ల వరకు పంచాయతీలు కొనుక్కోవచ్చువని మంత్రిగారు అంటున్నారు అట్లా లేదు. ఒక వేళ కొన్నా కలెక్టరు పెర్మిషన్ కాని, ప్రభుత్వం యొక్క పెర్మిషన్ గాని తీసుకొనవలసివుంటుంది. ఆ రెస్ట్రిక్షన్స్‌ని తొలగించడానికి చర్యలు తీసుకుంటారా ?

(శ్రీ యం. బాగారెడ్డి :— ఫండ్స్ అవైలబుల్‌గా వుంటే ఆ రెస్ట్రిక్షన్స్ లేనట్లు ఆలోచిస్తాము

(శ్రీ పి. సుబ్బయ్య (మార్కాపూర్) — చేలకు గ్రామాలలో పట్టాలు యిస్తున్నాం, వారు పొలాన్ని దున్నుకొనేదానికి కావలసిన పనిముట్లు లేక రైతులు చాల యిబ్బంది పడుతున్నారు. ప్రభుత్వమే పనిముట్లు సరఫరా చేస్తారా ? ఫిర్కాకు ఒక ట్రాక్టరు పెట్టి పేదలు పేద్యము చేసుకునేదానికి దోహదం చేస్తారా ?

(శ్రీ యం. బాగారెడ్డి :— చాల మంచి సలహా. గ్రామ పంచాయతీకి ట్రాక్టర్సు కొని మెయిన్ టెయిన్ చేసే కెపాసిటీ వుండదు ఇప్పుడు అందులోను పంచాయతీలు చిన్నవి అయినాయి అది సాధ్యమవుతుందో లేదో.

(శ్రీ పి. వెంకటరావు:— పీపుల్స్ కంట్రిబ్యూషన్‌తో ప్రభుత్వం మంచి వచ్చే ఫండ్స్ తగ్గాయి. ఇప్పుడు లేబెస్ట్ ఎక్విప్‌మెంట్ వచ్చింది. వారి డిపార్టుమెంట్ స్టాఫ్ ఖాళీగా వుంటున్నారు. ప్రజలు డబ్బు యివ్వడానికి సిద్ధముగా వున్నారు. ప్రతి సమితి లెవెల్‌లోను రెండు లేక మూడు లక్షలు రూపాయలు ప్లోట్ చేసి కావలసిన పనిముట్లు ఆక్కడే పెట్టుకొని తీయడం పాటులో వుంచడానికి చర్య తీసుకుంటారా? ప్రజలు కంట్రిబ్యూషన్ యివ్వడానికి సిద్ధముగా వున్నారు.

(శ్రీ యం. బాగారెడ్డి :— చాలా సమితులలో ఇన్సిన్సెంట్స్ వున్నాయి. ఇంటివి రిపేర్ చేస్తూ మెయిన్ టెయిన్ చేస్తున్నారో లేదో, కాపాడుకోవడం మన కర్తవ్యం. వీలయినము అభివృద్ధి చెందుతున్న [illegible]

పనికిరాకుండా పోయే ప్రమాదము వుంటుంది. పశిశిపోట ట్రాక్టర్స్, ఇంప్లిమెంట్స్ కావాలని అంటున్నారు. పంచాయతీ రాజ్ డిపార్టుమెంట్ బడ్జెటు పెర్మిట్ చేస్తే వాటిని కొనడానికి ప్రభుత్వం ఆలోచిస్తుంది.

Merger of Potti Sreeramulu And Jaisurya Govt. Homeo Colleges At Hyderabad

99—

*2290 (Y) Q.—Sri Pellakuru Ramachandra Reddy (Kovvur):- Will the Minister for Technical Education and Indian Medicine be pleased to state:

(a) whether it is a fact that the Director of Indian Medicine and Homeo had recommended for the merger of both the Potti Sreeramulu and Jaisurya Government Homeo Colleges at Hyderabad into one;

(b) the opinion of the Government about the above proposal;

(c) whether it is a fact that there is no Homeo college in Rayalaseema district:

(d) Whether there are any long pending representations for opening of such a college in Rayalaseema area; and

(e) whether the Government will consider to open one such college before the admission of students into the existing Homeo colleges this year?

సాంకేతిక విద్య, భారతీయ వైద్యశాఖామంత్రి (శ్రీ టి హయగ్రీవాచారి):- (ఎ) అవునండీ.

(బి) హైదరాబాదులోని డా. జైసూర్య ప్రభుత్వ హోమియోపతి వైద్య కళాశాలను. శ్రీ పొట్టి శ్రీరాములు ప్రభుత్వ హోమియోపతి వైద్య కళాశాలను సంలీనం చేసి ఒకే సంస్థగా పనిచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

(సి) అవునండీ.

(డి) అవునండీ.

(ఇ) ఇప్పుడున్న హోమియోపతి కళాశాలలలో ఈ ఏడాది విద్యార్థులను చేర్చుకోవడానికి పూర్వమే అట్టి కళాశాలను ప్రారంభించే విషయం పరిశీలించడానికి వీలు పడదు.

1-40 a. m

శ్రీ పి. రామచంద్రారెడ్డి :—ఈ రెంటిని సంలీనం చేసిన తరువాత ఆసుపత్రుల సీమలో పెట్టటానికి అవకాశం వుంటుందా?

శ్రీ టి. హయగ్రీవాచారి:— రాయలసీమలో పెట్టాలనే ఆలోచన ప్రభుత్వానికి వుంది. ఫండ్స్ ఎలాగైనా తీసుకొని శంకుస్థాపన చేయడమైనది అనే విషయాలు పరిశీలిస్తున్నాము; ఇప్పుడు కొలంగాడా రాయలసీమకు

ఇవ్వడం జరుగుతున్నది. రాయలసీమలో పర్చాటు అయిన తరువాత ప్రత్యేకంగా ఎడ్మిషన్స్ జరుగుతాయి.

శ్రీ పి.వెంకటేశ్వరరావు (సిరిపిల్ల).— శ్రీ సూర్య పేరు వున్న కళాశాలను, పొట్టి శ్రీరాములు పేరు వున్న కళాశాలను మెర్జ్ చేశారు. అలా మెర్జ్ చేసిన తరువాత ఏ పేరు పెట్టారు? పొట్టి శ్రీరాములు పేరు లేకుండా చేయడం జరుగుతుందనే అభ్యంతరాలు వస్తున్నాయి కనుక ప్రభుత్వం పేరు పెట్టే విషయంలో ఏమి నిర్ణయం తీసుకున్నది?

శ్రీ టి. హయగ్రీవాచారి:—పేరుకు అనేక సూచనలు వచ్చాయి. దీనిని కాబినెట్ సబ్ కమిటి 21-2-79 నాడు సమావేశమై నిర్ణయం తీసుకుంటుంది.

శ్రీ పి. వెంకటరావు:—గతంలో కౌన్సిల్‌లో ప్రభుత్వం హామీని ఇచ్చింది. కావాలంటే రాయలసీమలో కొత్తగా పెడతాము, వీటిని మెర్జ్ చేయము అని హామీ ఇవ్వడం జరిగింది. ఇప్పుడు వున్నవాటిని మెర్జ్ చేసే అవసరం ఏమి వచ్చింది?

శ్రీ టి. హయగ్రీవాచారి:—పోయిన ప్రభుత్వమే మెర్జ్ చేయాలనుకున్నారు. హాస్పిటల్ లేదని, వసతులు లేవని శాశ్వతంగా పోస్ట్‌పోన్ చేయడం జరిగింది. డిప్లోమా హోల్డర్స్‌కు బాస్ సర్టన్‌కు వెళ్తే సీలు లేకుండా వుండేది. ఇప్పుడు ఆ అవకాశం ఇస్తూ ట్రైనింగ్ ఇవ్వడానికి 200,800 బెడ్స్ వుండకపోతే కాగుండదు అనుకోవడం జరిగింది. ఈ విషయంలో విద్యార్థులు స్ట్రయిక్ కూడా చేశారు. వీటిని క్యాబినెట్ పరిశీలించి రెండు కళాశాలలను కలిపి ఒకటిగా చేసి ప్రతి సంవత్సరం బెడ్స్ సంఖ్య పెంచుకుంటూ వస్తున్నది కానీ వేరే ఉద్దేశంతో చేయలేదు.

శ్రీ డి. చిన్నమల్లయ్య (ఇందుర్తి):— రాయలసీమలో డి. సంజీవయ్య గారి స్మారకార్థం వారి పేరుతో కళాశాలను పర్చాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు వుంది. ఇంతవరకూ కార్యరూపం రాలేదు. అలాంటి నిర్ణయం తీసుకున్న మాట వాస్తవమా? అయితే అది స్థాపించటానికి ఎందుకు వెనుకంజవేస్తున్నారు?

శ్రీ టి. హయగ్రీవాచారి:— కళాశాల పెట్టాలని అనుకున్నాము. ఈ సంవత్సరం ఫండ్స్ లేక పోస్టుపోన్ చేశారు, అది పరిశీలనలో వుంది. వచ్చే సంవత్సరం దాని గురించి ఆలోచిస్తాము.

శ్రీ యం. ఓంకార్ (నరసంపేట):— రాయలసీమలో కళాశాల పెట్టటానికి వున్న కండిషన్స్ ఏమిటి?

శ్రీ టి. హయగ్రీవాచారి:— ఇదమిద్ధమైన కండిషన్స్ లేవు. అక్కడ జనాభా పర్చాటు చేసుకుని సంజీవయ్యగారి స్మారకంగా ప్రీక్షాటుగా పెట్టాలని అనుకున్నారు. లోకల్ కంట్రిబ్యూషన్ అడుగుతున్నాము. ఎందుకంటే మండి కూడా డబ్బు డిస్పటానికి అవకాశం వుండాలి. ఊరిలో శాశ్వతంగా పెట్టి తరువాత తీసివేస్తే కాగుండదు. వచ్చే సంవత్సరం దానిని పరిశీలిస్తాము.

Repair to X-Ray Plant in Parvathipuram Govt Hospital

100 -

*2283 (W) Q —Sri Ch Parasuram Naidu (Parvathipuram) :— Will the Minister for Health and Medical be pleased to state:

(a) the period from which the X-Ray plant in the Parvathipuram Government Hospital has been out of order;

(b) the reasons for its non repair so far,

(c) when it will be put into operation after repair, and

(d) if it is not repairable whether there will be urgent replacement by another workable unit, as Parvathipuram is a divisional headquarters?

వైద్య శాఖ మంత్రి (శ్రీ మదన్ మోహన్) :—(ఎ) (బి) (సి) పార్వతీపురం ప్రభుత్వ ఆసుపత్రిలోని ఎక్స్‌రే యంత్రం బాగా పని చేస్తున్నది. అది ఎప్పుడూ చెడిపోలేదు. కాని ఎక్స్‌రే గదికి మరమ్మత్తు చేస్తున్నందువల్ల 1978, ఫిబ్రవరి నుండి దానిని ఉపయోగించ లేదు ఇప్పుడు ఆ యంత్రం పనిచేస్తున్నది.

(డి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ సిహెచ్. పరశురామ నాయుడు :—గది మరమ్మతు అని బాగా పని చేస్తున్నాయని మంత్రిగారు చెప్పినది తప్పుడు సమాచారము. నాకు స్వయంగా తెలుసు. అక్కడ ఎక్స్ రే పని చేయక ఎన్నో కేసులు శ్రీకాకుళం పంపినవి వున్నాయి. ఎక్స్‌రే చెడిపోతే రిపేర్ చేసే మెషినరి వున్నదా ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :—అసిస్టెంటు ఇంజనీరు రోడ్సు అండు బిల్డింగు మరమ్మత్తుకు పెండర్సు పిలవడం మొదలైన పనులవల్ల ఫిబ్రవరి నుండి అక్టోబరు వరకూ ఎక్స్ రే పని చేయలేదు. పనంబరు 16 వ తేదీన రేడియోగ్రాఫరును నియమించడం జరిగింది. అక్కడే కాదు. శ్రీకాకుళంజిల్లాలో అన్నిచోట్లా ఎక్స్‌రే ప్లాంట్సు బాగా పని చేస్తున్నాయని మనవి చేస్తున్నాను.

శ్రీ యం జగన్నాధం (వర్ధన్నపేట) :—ఎక్స్‌రే ప్లాంట్సు సంవత్సరాల తరబడి పని చేయడం లేదు. డార్క్‌రూం లేదని ఏవేవో కారణాలు చెబుతున్నారు. అవి పని చేసేట్లు చర్యలు తీసుకుంటారా ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :—రేడియోగ్రాఫర్సుకు ట్రయినింగు ఇస్తున్నాం. వారు రాగానే వేస్తాము.

శ్రీ వి. వరకృష్ణంరాజు (కొత్తూరు) :—మంత్రిగారు శ్రీకాకుళముజిల్లాలో అన్నిచోట్లా పని చేస్తున్నాయని చెప్పారు. పాలకొండలో పని చేయడం లేదు. సంవత్సరం నుండి అక్కడ పని చేయడం లేదు.

శ్రీ ఎ. మదన్ మోహన్ :—నా వద్ద వున్న సమాచారం బట్టి చెప్పాను. వేరు కనుక్కొంటాను.

మిస్టర్ స్పీకర్ :—పరశురామనాయుడుగారు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబితే సరిపోయేది, మొత్తం శ్రీకాకుళం జిల్లాలో అన్నీ పని చేస్తున్నాయని మీరు చెప్పడంవల్లనే పాలకొండ ప్రస్తావనకి వచ్చినది. The question is about Parvathipuram. Why can't you confine to Parvathipuram only?

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు (ఉదయగిరి) :—మంత్రిగారు వారివద్ద వున్న సమాచారం ప్రకారం అన్ని ఎక్స్ రే ప్లాంట్సు శ్రీకాకుళంజిల్లాలో పని చేస్తున్నట్లుగా చెప్పారు.

We believe the version of the Hon'ble Member. He said that the X-Ray Plant at Palakonda is not working since one year. The Minister says that he is having information that no X-Ray plant in Srikakulam District is out of order. Will the Hon'ble Minister take action on the officials who furnished the wrong information to him?

మిస్టర్ స్పీకర్ :—మీరు మొత్తం శ్రీకాకుళంలో అన్ని బాగా పని చేస్తున్నాయని చెప్పడం వల్ల ఇదంతా వచ్చింది. అడిగిన ప్రశ్నకే సమాధానం చెబితే సరిపోయేది. మీకు తప్పుడు సమాచారం వచ్చిందని నిష్కర్షలు అంటున్నారు. దానిని గురించి విచారించండి. 8-50 a. m.

Sri A Madan Mohan :—According to the report of the Director of Medical and Health Department, no other X Ray Plant in Srikakulam is out of order. Any way, I will check it up.

శ్రీ కె.బి. సిద్ధయ్య (పుత్తూరు) :—ఇప్పుడు సమాచారం ఇచ్చినవారి మీద చర్య తీసుకుంటారా?

మిస్టర్ స్పీకరు :—అది ముందు చెకప్ చేసుకోవాలిగదా.

శ్రీ కె.వి. కృష్ణారెడ్డి :—అధ్యక్షా, మెడికల్ కాలేజీలు వున్న చోట్ల-ఎటాచ్‌డ్ హాస్పిటల్స్ వున్న చోట్ల తప్ప ముఖ్యంగా తాలూకా హెడ్ క్వార్టర్సు హాస్పిటల్స్‌లో ఎక్స్-రే ప్లాంట్సు పని చేయడం లేదు. నర్సారావుపేటలో సుమారు రెండు సంవత్సరాల నుండి పని చేయడం లేదు. రేడియోగ్రాఫర్సు లేరన్నారు. ఈ రాష్ట్రములో వున్న రేడియోగ్రాఫర్సు అందరు హైదరాబాద్‌లోనే వున్నట్లు తెలుస్తున్నది. వేరే ప్రాంతాలలో కూడ వేయాలిగదా.

శ్రీ ఎ. మదన్ మోహన్ :—ఇప్పుడే చెప్పాము. ల్యాక్ ఆఫ్ ట్రెయిన్డ్ పర్సన్స్ వల్ల ఇబ్బంది వుంది. ట్రెయినింగు ఇచ్చి వీలైనంతవరకు ప్రయత్నం చేస్తాం.

శ్రీ సి హెచ్. పరశురామనాయుడు.—డిపార్టుమెంట్‌లో గా మెకానిక్స్‌ను ఎప్పాయింటు చేసి రిపేర్సు చేసే అవకాశం వుందా?

Sri A. Madam Mohan :—Sir, I cannot answer you on hand.

శ్రీ సి హెచ్. పరశురామనాయుడు :—మెకానిక్స్ వున్నారో లేరో చెప్పకపోతే ఎట్లా?

Sri A. Madan Mohan :—The question was relevant Sir, you have rightly pointed out. Since I had the additional information of

the whole district, I gave it. Now if ou have to get the maximum information, other than the relevant matter, I have to find out to what extent it is possible...

Providing Employment to Qualified Nursing Course Candidates

101—

*2286 (E) Q.-Sri B. Sammaiah (Parkal) :—Will the Minister for Health and Medical be pleased to state :

(a) the number of unemployed qualified Nursing Course candidates in the State; and

(b) the steps being taken by the Government to provide employment for them ?

ఆరోగ్య, వైద్యశాఖ మంత్రి (శ్రీ ఎ. మదన్ మోహన్).—

(ఎ) 80 (ఎనభై) మంది.

(బి) వైద్య విద్య, పరిపాలనాశాఖ డైరెక్టరు, తాత్కాలిక ప్రాతిపదికపై ఇతర జోన్లలో లభించే మిగులు అభ్యర్థులను నియమించడం ద్వారా ఈ ఖాళీలను భర్తీచేసే నిమిత్తం ప్రతిపాదనలు సమర్పించారు. ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

(శ్రీ జి. సమ్మయ్య :—అధ్యక్షా, మంత్రిగారు 80 మంది అన్నారు. ఈ 80 మంది ఎప్పటినుండి వున్నారు? ప్రస్తుతం ఎంత మంది నిరుద్యోగులుగా వున్నారు? వారి ఉపాధికల్పన గురించి ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. నర్సింగ్ క్వాలిఫైడ్ అభ్యర్థులు చాలామంది వున్నారు, మనవద్ద 80 మంది అని చెబుతున్నారు, పూర్తి వివరాలు చెప్పాలని కోరుతున్నాను.

(శ్రీ ఎ. మదన్ మోహన్ :—1978 వరకు 80 మందికి దొరకని మాట వాస్తవమే. సిక్స్ పాయింటు ఫార్ములా ప్రకారం లోకల్ క్యాండిడేట్ డిఫిషియన్సీ వుంటేనే వుద్యోగాల్లో అవకాశమిస్తారు. గౌరవసభ్యులు చెప్పింది వాస్తవం. తెలంగాణా ప్రాంతంలో ఎక్సెస్-నెగెటివ్ వున్నవి. ఆరుగురు రిలాక్సేషను కొరకు ప్రయత్నిస్తున్నారు. డైరక్టరుగారికి చెప్పడం జరిగింది. వారు ప్రపోజల్స్ పంపిస్తే రిలాక్స్ చేసి నిరుద్యోగులుగా వున్నవారిని ఎక్కడ నుండి అయినా తీసుకొని తాత్కాలికంగా మూడు సంవత్సరాల కొరకు తీసుకొని ఆ తరువాత సిట్యుయేషను రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వ ఆలోచనలో వుంది.

(శ్రీ యం. ఓంకార్ :—సిక్స్ పాయింటు ఫార్ములా ప్రకారం జోన్స్ వున్నాయి కాబట్టి పాపిటి ఆఫ్ ఫండ్స్ కారణంగా వారిని వుద్యోగములోకి తీసుకోవడంలేదనే విషయం వాస్తవం కాదా? దాని గురించి ఏమి చర్య తీసుకుంటారు?

(శ్రీ ఎ. మదన్ మోహన్ :—వేమ యిందాక మనవి చేశాను. తెలంగాణా ప్రాంతములో చాలా ఖాళీలు వున్న మాట వాస్తవం. క్వాలిఫైడ్ నర్సెస్ లేక పోవడంవల్ల వున్నారు. ఉదాహరణకు చెబుతాను

జోను-1	వెకన్సీస్ 26,	నెంబరు ఆఫ్ అనెంప్లాయిడు	28
జోను-2	వెకన్సీస్ 5	,,	18
జోను-3	, నిల్	,,	38
జోను-4	,, 16	,,	నిల్
జోను-5	,, 181	,,	నిల్
జోను-6	.. 102	,,	1

పొజిషను యీ విధంగా వుంది. లోకల్ క్యాండిడేట్ సర్టిఫికేటు తీసుకురావాలి అందుకని అవసరమైతే రూలు రిలాక్స్ చేసి అదనంగా ఎక్కడయితే వున్నారో వాళ్ళని తెచ్చి భర్తీచేసి మూడు సంవత్సరాలు చూసి తరువాత రెవ్యూ చేయ మని ప్రభుత్వం ఆలోచనలో వుంది.

(శ్రీ యం. ఓంకార్ :—ఇంతతీవ్రమయినటువంటి వ్యత్యాసాలు ఒక్కొక్క జోనులో వున్నప్పుడు కోటింగు యిచ్చేప్పుడు జోనువారిగా ఎందుకు తీసుకోలేదు? అనెంప్లాయిడుతో భర్తీ చేసినా ఖాళీలు పూర్తి కావు అవసరాకనుగుణంగా అభ్యర్థులను తీసుకొని కోటింగు యిస్తారా ?

(శ్రీ ఎ. మదన్ మోహన్ :—ఇదివరకే ఆ ఆచారం వుంది. ఒక ప్రాంతంలో అప్లికేషన్స్ ఎక్కువ వచ్చి మరో ప్రాంతములో రాలేదు ఇక్కడ కోటింగు యివ్వకుండా అక్కడ ఇవ్వాలని లేదు. ప్రభుత్వం ఎప్పుడూ విస్తృతపాఠంగా ఆలోచన చేస్తుంది.

(శ్రీ సి హెచ్. విటల్ రెడ్డి :— పిక్స్ పాయింటు ఫార్ములా మార్చి ఎండ్ తో వైండప్ అవుతుంది ఆ ఫార్ములా క్రింద ఆలోచన చస్తున్నామంటు న్నారు. తెలంగాణాలో వేకన్సీస్ విపరీతంగా వున్నవి. వాటిని భర్తీ చేయడానికి ప్రభుత్వ డబ్బు నుండి కేటాయించాలి. దాని గురించి ఆలోచన చేస్తారా ?

(శ్రీ ఎ. మదన్ మోహన్ :— ఫండ్సు విషయం అనలేదు లోకల్ క్యాండిడేట్సు డెఫినేషనులో వారు వారు గనుక రూల్సును రిలాక్స్ చేసి యీ ప్రాంత ములో మూడు సంవత్సరాల కొరకు భర్తీ చేసి తరువాత రెవ్యూ చేయాలని అవసరమైతే కైలెక్టరును ప్రపోజల్సు పంపించుమని చెప్పడం జరిగింది.

(శ్రీ పి. వెంకటరావు :— స్టేటులో ఆసుపత్రులు ఆర్జించే ప్రైవేటు డాక్టర్సు వున్నారు. వారి వద్ద వుండే నర్సెస్ ట్రేనింగు అయినవారా లేదా ? ట్రేండ్ నర్సెస్ కాకపోతే how are you allowing them to take untrained nurses ? వారికి ప్రొటెక్షన్ ఏమిటి ? ఆ రూలు దీనికి ఎందుకు వర్తించకూడదు ?

Sri A. Madan Mohan :— That is a separate question I am not having the information.

Sri P. Venkat Rao :—It is policy matter.

Mr. Speaker :—It is not a policy matter. The Minister does not have the information.

(శ్రీ కె. బి. సిద్ధయ్య — మంత్రిగారు ఖాళీల సంఖ్య నిరుద్యోగుల సంఖ్య చెప్పారు. ఖాళీలు వుండి నిరుద్యోగులు లేకపోతే భర్తీ చేసేదానికి లేని పరిస్థితి వచ్చు. ఖాళీలు వున్నాయి, నిరుద్యోగులు వున్నారు. ఆ ఖాళీలు ఎందుకు భర్తీ చేయలేదు? ప్రతి జోనులో యీ ఖాళీలు వున్నవి. నిరుద్యోగులు లేరంటే పరిస్థితి లేదు. ఒకటి రెండు జోన్సులో తప్ప అన్నిటిలో ఖాళీలు వున్నవి, నిరుద్యోగులు వున్నారు నిరుద్యోగులు వున్నప్పుడు ఖాళీలు ఎందుకు భర్తీ చేయలేదు?

Sri A. Madan Mohan :—Sir, Six point formula is there That must be the latest position They are being absorbed. ఒక ప్రాంతములో పూర్తిగా ఖాళీలున్నవి. అంటే క్వాలిఫైడ్ నర్సెస్ లేరు అంకోక ప్రాంతంలో 10, 15 వుంటే లేకెక్ట్ పొజిషను కావచ్చు. ఎట్లా అయినా అబ్జర్వ్ చేయబోతున్నాం.

Training for Graduates as Non Medical Assts.

102—

*2283 (K) Q—Sri M. Venkaiah Naidu :—Will the Minister for Health and Medical be pleased to state:

(a) whether the Government have given any training for Graduates as Non-Medical Assistants;

(b) whether it is also a fact that bonds were taken from trainee that they should serve the Government for a particular period; and

(c) whether it is also a fact that the above trained candidates were not given any posting orders so far?

9.00 a.m.

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి (శ్రీ ఎ. మదన్ మోహన్):—(ఎ) అవునండీ

(బి) అవునండీ, శిక్షణ పూర్తి అయిన తరువాత, వారు జాతీయ కుష్ఠు రోగ నియంత్రణ కార్యక్రమం కింద రాష్ట్రంలో మూడేండ్ల పాటు పనిచేస్తామని బాండ్లు వ్రాయించుకోబడ్డాయి.

(సి) అవునండీ, భారత ప్రభుత్వం కావలసినంత మొత్తాన్ని విడుదల చేయవండున, ప్రస్తుత పరిణామక్రమంలో జాతీయ కుష్ఠురోగ నియంత్రణ కార్యక్రమం కింద మంజూరైన ఉద్యోగాలను నిధుల కొరత కారణంగా భర్తీ చేయలేదు. అందువల్ల సుమారు 250 మంది శిక్షణపొందిన నాన్ మెడికల్ అసిస్టెంట్లకు నియామకపు ఉత్తర్వులు ఇవ్వలేదు.

(శ్రీ ఎం వెంకయ్య నాయుడు:—250 మంది గ్రాడ్యుయేట్సుకు శిక్షణ ఇచ్చి వారి దగ్గరనుంచి బాండు వ్రాయించుకున్నారు మేము మీ సంవత్సరాలు మీ దగ్గర పని చేస్తామని వ్రాయించుకున్నారు. అంద చేత వారికి వేరేవిధంగా ఎంప్లాయిమెంటునుంచి వచ్చే అవకాశం లేదు. ఆఫిరియాడు స్కీమ్ అయితేనేకాని బయటకువెళ్ళటానికిలేదు; పోస్టింగ్స్ ఇవ్వడంలేదు. వారి గతి ఏమిటి. వారు ఏమి చేయాలి? కొంతవరకు కేంద్ర ప్రభుత్వం నిధులు రిలీజు చేసింది. మిగతా డబ్బుకు కేంద్ర ప్రభుత్వం అప్రూవలిస్తు ఇచ్చినప్పుడు ముందు స్టేట్ గవర్నమెంటు భరిస్తే మిగతా ఫండ్సును కేంద్రప్రభుత్వం రిలీజు చేస్తుంది కదా

కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ దృష్ట్యా వీటిని పెంటనే ఎక్స్‌టెన్షన్ చేస్తారా?

Sri A Madan Mohan:—I am grateful to the Hon'ble Member, as he has answered half of the question. He knows the position, that this was a scheme of Central Govt with 100% subsidy, which was introduced in 1976-77 only. There was cut in the expenditure, with the result that 250 persons are unemployed. We have been corresponding with the Govt. of India not only for the release of funds the release of funds for 77-78 and 78-79 but for the present position also. They have asked us more particulars and we supplied them. At one time only they were reluctant and not in a position to do. Now we hope that the Government of India will support the latest trend and is going to release the funds. ఈ పరిస్థితి ఇలాగ ఉండగా భారత ప్రభుత్వం మొదట తీసుకున్న నిర్ణయం కన్నా కొంత రిలైజు చేసి ఆలోచిస్తున్నారు. అతిత్వరలో ఫండ్సు వస్తాయని మేము ఆశిస్తున్నాము. వచ్చినప్పుడు వీరందరిని భర్తీ చేయవచ్చు. వారిదగ్గర 8 సంవత్సరాలకు మేము బాండు వ్రాయించుకొని వారు ఎటూపోకుండా నిర్బంధం చేసామని గౌరవ సభ్యులు చెప్పారు. అటువంటి ఆవేదన ఉండి బయటకు వేరే ఏవేరే ఉద్యోగం దొరుకు తుందనే పరిస్థితిలో ఉంటే, అటువంటి రిప్రజంటేషను ఏమైనా ఉండి వారు నాకు చెబితే వారందరిని ఆ బాండునుంచి రిలీజు చేసి వేరే ఉద్యోగాలు చూసుకొనడానికి కూడా మేము ప్రయత్నం చేస్తాము.

(శ్రీ పి. సుబ్బయ్య:—ఇది కుష్టు వ్యాధులకు సంబంధించింది. సెంట్రల్ గవర్నమెంటు ఫండ్సు ఇచ్చిందా, లేదా అని ప్రశ్న కాదు. మన రాష్ట్రంలో కుష్టు వ్యాధులు ఎక్కువగా ఎరుగుతున్నాయి. దాని దృష్ట్యా రాష్ట్ర బడ్జెటునుంచి అయినా నిధులను కేటాయించి మీరు ఏమైన కార్యక్రమం కొనసాగిస్తారా?

(శ్రీ ఎ. మదనమోహన్:—ఇప్పుడు మెడికల్ అండ్ హెల్తు బడ్జెటును గౌరవసభ్యులు చూసారు. పై నాన్సు మినిష్టరుగారు బడ్జెటు స్పీచ్ చదువగానే 'My condolences to Mr Madan Mohan' అని అన్నారు. మేము ప్రయత్నం చేస్తున్నాము. మాకూ ఆవేదన ఉంది. రాష్ట్ర వనరులు కూడా మీకు తెలుసు. ఎక్కువగా ఖర్చు భరించే పరిస్థితిలో లేము. అందుచేత మనం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడడం జరుగుతున్నది.

(శ్రీ పి. సుబ్బయ్య:—కేంద్ర ప్రభుత్వం గ్రాంటు ఇస్తున్నది. వారు ఇచ్చే లోగా డబ్బు లేదని ఊరుకోకుండా ముందు మనం పెట్టి తరువాత రిఇంబర్సు చేసుకోవచ్చు కదా. అది పెద్ద విషయం కాదు.

(శ్రీ ఎ. మదనమోహన్:—అధ్యక్షా, నాకు ఒక కథ గుర్తుకు వస్తున్నది. మాబోటివారు బాగా భోజనంచేసి ఒక వైద్యుని దగ్గరకు పోయి తమాషా ముందు ఇమ్మని అడిగాడట. అయన ఏమీ లేదు, రెండు జిలకర్ర బద్దలు నోములుంటే బాగుంటుందని అన్నాడట. అది నాదగ్గర ఉంటే నీదగ్గరకు వచ్చి ఆ పనులో

ఎందుకు అడుగుతాను అన్నాడట. వారు చెప్పే సలహా మా దృష్టిలో ఉంది. వనరులు లేవు కాబట్టి మేము చేయలేకపోయాము అని మనవిచేస్తున్నాను.

(శ్రీ) సిహెచ్. కాళయ్య (కొత్తగూడెం):—ఇప్పుడు గవర్నమెంటు దగ్గర డబ్బు లేకపోయినా ఇప్పుడు ఏదైనా ఉన్న వాలంటరీ ఆర్గనైజేషనుకు కాని లేక మీరు ఇంకొక ఆర్గనైజేషను పెట్టుకొని కాని చేస్తే బాగుంటుంది కదా. సినిమా యాక్టర్సు పోర్‌గ్రాములకు, పబ్లిసిటీకి చాలా నిధులు వచ్చాయి. కుష్టు రోగుల సమస్య చాలా తీవ్రమైనది. వారి యందు సానుభూతి చూపవలసి ఉంది కాబట్టి ఆ నిధులను ఈ కుష్టు రోగులకు ఖర్చు పెట్టుటకు నిర్ణయం చేసి వీరికి ఎంప్లాయిమెంటు పొజిషను చూపిస్తారా? Sri A. Madhan Mohan :Employment position is one aspect As far as leprosy is concerned it is highly endemic, which is another aspect అది మనం నివారణ చేయాలనేది ఒక యాస్పెక్టు. వారిని మనం అబ్జార్బు చేసుకుంటే వారికి కూడా లాభం అవుతుందనే మాటలో నాకు బేధాభిప్రాయం లేదు. మేము ఆలోచన చేస్తున్నాము. కేంద్ర ప్రభుత్వం మనం ఆలోచించినంత ముందుకు రాకపోతే గౌరవసభ్యులను నేను కాన్‌ఫిడెన్సులోకి తీసుకొని ఏ యాస్పెక్టులో మనం ఫండ్సుకోసం రిసోర్సెస్‌ను మొబిలైజు చేయగలుగుతామని వారి సలహాలు పొంది వాటి ప్రకారంగా చేసే ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను.

(శ్రీ) డి. చిన్న మల్లయ్య —ఈ కుష్టు వ్యాధి సందర్భంలో వీరికి రెండు సంవత్సరాల క్రితం ట్రెయినింగు ఇవ్వడం జరిగింది. ట్రెయినింగు అయిన తరువాత విధులు లేవని అంటున్నారు దీనికి 85 లక్షల రూపాయలు కేటాయించినట్లు మాకు తెలిసింది. నిధులు ఉండి, 2 సంవత్సరాల ట్రెయినింగు అయిన వ్యక్తులు ఉన్న తరువాత కూడా 14 మంది సూపర్ వైజర్సును ప్రమోటు చేయలేని పరిస్థితి ఎందుకు ఉంది?

(శ్రీ) ఎ. మదనమోహన్:—మాదగ్గర విధులు లేవు కనుక వీరిని తీసుకోలేదని స్పష్టంగా తెలుపుతున్నాను. When I make a statement, I will make a very responsible statement.

(శ్రీ) సిహెచ్. విఠల్ రెడ్డి:—1977-78 లో కేంద్ర ప్రభుత్వం కొంత డబ్బు ఇచ్చింది. 1978-79 కి కూడా కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని చెప్పించారా? కేంద్ర ప్రభుత్వం సగం ఎయిడ్ ఇవ్వవలసి ఉంటుంది. కాబట్టి దీనికోసం ఏమి ప్రయత్నాలు చేస్తున్నారు?

Sri A. Madan Mohan:—Sir, I have answered this already sufficiently.

Commitee on A· P. Public Libraries Act, 1960

103—

*2152 Q. Sri K. Govinda Rao (Anakapalli). - Will the Minister for Tourism be pleased to state:

the action taken by the Government on the recommendation[s] in the report submitted by the Committee appointed by the Committee appointed by them to review the working of the Andhra Pradesh Public Libraries Act, 1900 ?

పార్లమెంటరీ సెక్రటరీ (శ్రీమతి టి. సత్యవతి) :—

(ఎ) సమీక్షా సంఘం 184 సిఫారసులు చేసింది. వాటిపై ప్రభుత్వం తీసుకొన్న చర్యను గురించి తెలిపే వివరణ సభా సమక్షంలో ఉంచబడింది.

(Statment).

Action taken so far by the Government, on the Recomemndations of the Review Committee on the Working of the Andhra Pradesh Public Libraries Act, 1960.

Chapter	Sl.No. & Gist of recommendations accepted.	Sl.No. & Gist of recommendations accepted but which require amendment to A.P.P.L. Act. 1960	S.No. & Gist of recommendations accepted& follow up action has to be taken by the D.P.L.	S.No. & gist of recommendations referred to the D.S.E. & D A E , etc. for action	S No & Gist of recommendations referred to Finance sub-Committee	S No. & Gist of recommendations deferred	S.No. and Gist of recommendations not accepted	S.No. & Gist of recommendations under examination.
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)
CHAPTER III The future structure of Public Library Administration.								
(c) State Library Authority.							Recommendations Nos 1,2, 3,4,5 & 6 on Minister for Libraries being the State Library Authority with powers to oversee functions of libraries under the Act, and to act in default by any library authority etc , have not been agreed to The D P.L., has the powers under	

		the existing A P P.L. Act 1960, except that of acting on behalf of Z G.S. in case of default. Thi spower is vested in the Govt. under Section 19 of of the A P P L. Act
1) Directorate	Recommendation No 7,8,9, on duties of D P L No 11 & 11c on the Directorate having the audit, administration and inspection (technical) branches have been accepted. Posts of Asst. Director of Public Libraries (Technical) Asst Director of Public Libraries (Audit) created Recommendation No. 10 on Status of D P.L. is being examined by the Govt Recommendation No. 12 on annual reports is accepted	Recommendations No 11 A&B regarding Deputy Directors post oos been deferred till a decision on the status of the D P.L. in taken with refer the Recommendation No 10 recomendation No. 13 of furtherst engt ining uf the Directorate to be considered after the posts of Asst. Directo/s are filled in and they function for some tme.

(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)
(e) State Library Council	Recommendation No. 17 on term of office of State Library Council and recommendation No. 20 on furnishing annually a report on the working of the library are accepted.	Reocommendation No 14 on the change in name State Library Authority to State Library Council No. 15 on composition of the State Library Committee and recommendation No 18 on the functions of two council have been accepted with slight modification in the composition to reduce the number to about 25 These recommendations involve ammendments to the A P P L Act, 1960.					Recommendation No 16 on a non-official being Chairmen of the State Library Committee (Council) and recommendation No 19 that the State Library Council will be the Library Authority for the State Central Library and Regional Libraries are not accepted.	
(f) State Central Library.	Recommendations No. 21 to 32 regarding - development of State Central Library as a reference and research library, and other details of its Working and functions have	Recommendation No 38 on name of the State Central Library accepted This a so invoves amendment to the Act				Recommendation No 39 on the status of Library, State Centra Library is deferred	Recommendation No 33 that the State Central Library has to supervise and aid library education is not accepted	

	been accepted in principle The D P L., has to formulate proposals on the reconstructuring of the library on a functional basis. Recommendation No 36 accepted.				Similarly recommendation No 35 on preparation of annual report as this is function of the Director of Public Libraries and recommendation 34 as the Director of Adult Education has to take action Recommendation 37 not accepted.
(g) Regional Libraries.	Recommendation 42 on the status of Librarian of Regional Libraries and recommendations 44 to 45 on functions of Regional Libraries accepted.				Recommendation No 40, 41 43 & 46 are under examination
4) (A)Zilla Grandhalaya Samstha	Recommendation No 47 on jurisdiction accepted. Recommendation on No 49 on powers of Z G S , to open libraries in accordance with the rules prescribed has been accepted	Recommendation 48 accepted and requires amendment of the A.P.P.L. Act, 1960	Recommendation No 51 on powers of Z G S , to incur expenditure has been referred to D P L. to formulate proposals	Recommendation No.50 on amendments to A P L , Act deferred for consideration after (decisions) are taken on all items.	

(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)
(B) Zilla Grandhalaya Samstha for twin cities of Hyderabad & Secunderabad.	Recommendation No. 54 accepted.	Recommendations No 52 on composition of City Grandhalaya Samsthas accepted.						Recommendation No 53 to be examined.
(C) Employees of Dept of Libraries.							Recommendation 54 On repeal of section 19 A of the A. P P.L Act,1969 relating to library service for Z G S has not been accepted	
Chapter No. IV Finance.					Recommendation No 55 to 60 have been referred to Finance Sub-Committee constituted in G O Ms No 581, Edn ,dt 10-5-1978 The items are under examination with reference to report of the sub-committee	Recommendation No 61 deferred The Govt have constituted a Committee in G O Ms 167-Edn.,dated 14-2-1979 to suggest suitable staff pattern for different categories of libraries to locate the excess staff and report		Under col 8. Recommendation No 62 on seperate budget for Public Libraries has not beenaccepted Instead the Minister (Libraries) will be furnishing a policy statement on Libraries when the budget demand

		on the ruling of ban on full-time employment of Library staff vis-vis the Master Plan for development of Libraries	is moved in the Legislature
Chapter V Libraries role on eradicating Illiteracy.	Recommendation No.64 on Organising Library Service and No 67 on purchase of Audio Visual materials from Raja Rammohan Roy Library Foundation and No 69 of books as paid of the campaign to fight illiteracy have been accepted and referred to the D P L for follow up action.	Recommendation No 63,65, 66 & 68 on agency to fight against illeteracy and allied matters have been referred to Director of School/Adult Education for action and report	
Chapter V School Library with Children's Sections.	Recommendation No 76,77, 79 & 81 on Public Libra-	Recommendation No 70,71, 72,73,74,75,80, 82 &83 on pro-	Recommendation No 78 on writing of books in To-

(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)
			ries having a Children's section under trained librarians, co-operation between Public Libraries and School Libraries etc have been accepted and referred to the Director of Public Libraries for follow up action on	vision of well-equiped library in schools, training for teachers in library service, selection of books for school libraries etc., have been referred to the D S E ,for follow up action and report Recommendation No 72 (b) on inclusion of acourse in Children's Library Service as part of the training programme of teachers has been referred to the Director of higher Education for action and report				langana for Children is under examination.
Chapter No. VII. (a) Implementation of Press and–				Recommendation No 84& 85 have been			Recommendation No.86– that the Book	

	Registrar of Books Act, 1867 and - Book Delivery Act, 1954.		referred to Registrar of Books for action and report		selection Committee should select only the books delivered under the Press and Registration of Books Act, 1867 and Books Delivery Act, 1954 has not been accepted	
(*b*) Selection of books and other library materials.	Recommendation 81 to 89, 91 & 92 on selection of books by a Committee accepted.	Recommendation No 90 on approval of book lists by selection Committee has been accepted in principle. This require amendment of the A P P.L Act, 1960				
(*c*) Removal of unwanted material.	Recommendation No. 93, 94, & 95 (part) on weeding out of unwanted mateiral-accepted.			Recommendation No 95 (Part) on-constitution of a committee for weeding out the unwanted material has been deferred.		
Chapter No. VIII.						
Institutional and Private Libraries.	Recommendation No. 96 on Survey of existing Association-owned Public Libraries accepted.	..	Recommendation No. 98, 99 on provision of technical advice and assistance	.	Recommendation No. 100 on amalgamation of Institutionally owned Public Lib-	Recommendation No. 97 on framing of grant-in-aid rules for private libraries

(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)
			by Department of Libaries to Institutional Libraries is accepted and referred to the Director of Public Libraries foraction				raries not accepted,	Libraries by the Go - ernment is under consideration A committee was constituted in G O M.S No 765 Edu , dated 19-7-1978 under Sri Vavilala Gopala krishnaiah to go in to role of private libraries and norms for sanction of grant-in-aid The Committee's report is under examination.
Chapter No.1 X.								
Planning of Library Service.	Recommendation No. 102 to 104 agreed to with a proviso that the plans will be prepared the Director of Public Libraries considered by the State Library Authority and sent to	..	Recommendation No. 106 on provision of Mobile Library Service accepted and reference to the Director of Public Libraries for				Recommendation No. 105 deferred.	Recommendation No 101 on setting up of State Planning Authority for libraries not agreed to.

	Government for approval.	follow up action.		
Chapter No. X.				
Library Building Programme.	..	..	..	Recommendation No 107 to 111 referred to the Finance Sub-Committee. The report of the Committee is under examination Nevertheless, the Government have sanctioned for nine Z.G S S. Rs 26 lakhs for construction, their District Central Library building at cost of Rs. 3 lakhs each and another Rs 1 lakhs for providing the library with stock and furniture Rs 9lakhs is the outlay programmed for 1978-79.

(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)
Chapter XI.								
Library Co-operation and Inter Library loan.	Recommendation No. 114 and 115 on training of Librarians and keeping catalogues are accepted	.		..	.	Recommendation No 11 and 113 deferred.	..	.
Chapter XII.								
Librarians and their training.	..	Recommendation No. 116, 122, 123, 132 and 133 have been accepted. Recommendation No 119 and 120 on apprenticeship period and duration of training Course accepted with a reduction in the period. Recommendation No 124, 125, 126 on syllabus, examition system etc., accepted in principle	Recomendation No 128 on training of Adult Education workers in Library administration has been referred to the Director of Adult Education for action Recommendation No. 130 has been referred to Director of Telugu.	..	Recommendation No 121, 127, 129, 131 have been referred to the Finance Sub-Committee & their report is under examination.	Recommendation po 118 and 134 on conducting aptitude test for admission of students to library training schools and availability of full-time Teching staff for a library schools are deferred.	Recommendation No 117 on basic educational qualificationsfor admission t o training course being raised to first or second class intermediate is not accepted	..

	with the proviso that D P L. will have an examination unit in his office The items have been referred to the D P L , follow up action is being taken by the D P.L on the (details) of the training scheme for librarians and training teachers, syllabus,conduct of examinations and issue of certificates, etc	Akademy and D P L for action

శ్రీ ఎం వెంకయ్య నాయుడు:-ఇప్పుడు రాష్ట్రీ వ్యాపితంగా చాలా గ్రంథాలయాలు అమితవిలువైన పుస్తకాలుఉండి కూడా స్థానికంగా ఉన్నటువంటి కమిటీలు సరిగా పని చేయలేకపోవడంవల్ల కాని ఆ మేనేజిమెంటు సక్రమంగా నిర్వహించకపోవడంవల్ల కాని ఆ విలువైన పుస్తకాలు చెదలు పట్టి చెడిపోయే పరిస్థితి వచ్చింది. అలాంటి గ్రంథాలయాలలో ఒక గ్రంథాలయం నెల్లూరులో ఉన్నటువంటి వర్ధమాన సమాజం వారి దగ్గర చాలాపు 7.80 వేల రూపాయలు విలువగల పుస్తకాలు ఉన్నాయి. ఇవన్ని చాలా విలువైన పుస్తకాలు. ఇవి పాత రోజులలో సేకరించినవి. మేము వాటిని నిర్వహించలేని పరిస్థితిలో ఉన్నాము అని వారు అన్నారు. కాబట్టి అటువంటివాటిని ప్రభుత్వం స్వీకరించడానికి ఆలోచన ఉందా?

శ్రీమతి రోడామిస్త్రీ:-బుక్సు అన్ని డామేజ్ అయినాయని గౌరవ సభ్యులు చెప్పారు.

మిస్టరు స్పీకరు:-డామేజి అయినాయని చెప్పలేదు, డామేజ్ అయ్యే పరిమాదం ఉందని అన్నారు.

*Smt. Roda Mistry:—Sir, In certain cases we have been requested to take over the valuable manuscripts and books and we are very happy to inform the House that we are making utmost efforts to see that these books are ta en over. Only the thing is that they were in remote places and it is very difficult for us to preserve manuscripts here. Sir, in one case I myself offered to take those books to the city as they were all fade up, for cure and rebinding etc , After due repairs, they could be returned.

Sri M. Venkaiah Naidu:—This is about the general things. But specifically in Vardhamana Samajam there are books worth of one lakh of rupees along with preserved papers of ancient history etc., They are ready to hand over the Library to the Government, if the Government is ready to maintain the Library in Nellore itself.

*Smt Roda Mistry:-I think this is the same instance I am mentioning, about some valuable books and manuscripts. but I am not sure sir, Any Centre which has such collection we will be happy to take them over if they are proved valuable. We will certainly take over, bring them all here in city for repairs and after that we would always send them back to them, for to the place they belong.

Restriction on Opening of Branch Libraries.

104—

*2464 Q—.Sri V. Sanyasi Naidu (Elamanchili):— Will the Minister for Tourism be pleased to state·

(a) whether the Government have stopped the opening of Branch Libraries;

(b) if so, the reasons therefor; and

(c) whether there is any proposal before the Government to remove the above restriction?

శ్రీమతి టి. సత్యవతి (పార్లమెంటరీ సెక్రటరీ) :— (ఎ) లేదండీ అయితే జిల్లా గ్రంథాలయ సంస్థలలో పూర్తి కాలిక సిబ్బంది నియామకంపై నిషేధం ఉన్నది.

(బి) జిల్లా గ్రంథాలయ సంస్థలకు లభ్యమయ్యే నిధులు సిబ్బంది ఖర్చు పైకాక సాధ్యమైనన్ని ఎక్కువ పుస్తకాలను కొనుగోలు చేయడానికి వీలుకల్పించేందుకు ప్రభుత్వం, జిల్లా గ్రంథాలయ సంస్థలలో ముఖ్యంగా డిపాజిట్ లైబ్రరీల స్థాయిలో పూర్తికాలిక సిబ్బంది నియామకాన్ని 1975 జులైలో నిషేధించింది వాటిని పార్ట్-టైము సిబ్బంది ద్వారానే నిర్వహించాల్సి ఉంటుంది.

(సి) అవునండీ ఈ విషయం పరిశీలనలో ఉంది.

శ్రీ వి. సన్యాసినాయుడు :—ఎలమంచిలి పంచాయతీ సమితిలో రాయవరం 9-10 a. m.
గ్రామ పంచాయతీ బ్రాంచి లైబ్రరీ ఓపెన్ చేయడానికి ప్రపోజల్ వచ్చి ఉంది అని వారు. ఇప్పుడు ఫండ్ లేదు అని చెబుతున్నారు. అది ఉత్తదా, నిజమా?

* శ్రీమతి రోడా మిస్త్రి :—లైబ్రరీలు ఓపెన్ చేసేదానిమీద ఏమీ బాన్ లేదు స్టాఫ్‌ని ఫుల్ టైము అప్పాయింటు చేసే దాని మీద బాన్ ఉంది.

We have already informed the Grandhlaya Samsthas that they can open branches by reorganising the staff among themselves.

శ్రీ వి. సన్యాసినాయుడు :—ఎన్. రాయవరము గ్రామ పంచాయతీ బ్రాంచి లైబ్రరీ విషయం పెండింగులో ఉంది. దానిని శాంక్షన్ చేస్తారా?

శ్రీమతి రోడామిస్త్రి :—నేను తప్పకుండా ఎగ్జామిన్ చేస్తాను.

Amenities to Pilgrims Visiting Mandeshwaralayam at Mandapalli.

105—

*2681 Q.—Sri K.B. Siddaiah :—Will the Minister for Planning and Endowments be pleased to state :

whether there is any proposal to provide amenities to the pilgrims visiting Mandeswaralayam (Saneswaralayam) at Mandapalli, near Kothapeta, East Godavari District?

(శ్రీ) వి. వెంకటనారాయణ :—అవునండి. తూర్పుగోదావరి జిల్లా కొత్తపేట దగ్గర మందపల్లి గ్రామంలో శనీశ్వరాలయము ఉంది. అక్కడ శని త్రయోదశికి యాత్రికులు చాలమంది వస్తున్నారు. సౌకర్యాలు లేవు అనే విషయం వచ్చింది. ప్రస్తుతము అక్కడ ఒక కళ్యాణ మండపము కట్టడానికి ఏర్పాట్లు చేస్తున్నారు అభిషేక మండపము స్నానాల గదులు ఏర్పాటు చేస్తున్నారు.

(శ్రీ) కె. వి. సుబ్బయ్య :—దేశం అంతకూ ఉండేది ఒకటే శనీశ్వరాలయము. ఈ దేవాలయము పైన కొంత చిన్నచూపు ఉంది ప్రభుత్వముగాని ఆశాఖ వారుగాని దానిని సరిగా చేపట్టకపోతే ఆశాపము తగిలే ప్రమాదముకూడా ఉంది. యాత్రికులు చాల వినీతంగా ఈ దేవాలయానికి వస్తున్నారు. చాల ఇబ్బంది ఉంది.

మిస్టర్ స్పీకర్ :—శని మిమ్మలను పట్టినాడా ?

(శ్రీ) పూల సుబ్బయ్య :—శని ఈశ్వరునికే పట్టింది

(శ్రీ) వి. వెంకటనారాయణ :—అది శనేశ్వరాలయము శని త్రయోదశినాడు మాత్రమే ఎక్కువ యాత్రికులు వస్తారు ఆ వెళ్ళిన యాత్రికులు దగ్గర ఉన్న గోదావరి కాలువలో స్నానముచేసి పూజలుచేసి అభిషేకము చేయించి అక్కడ ఏమీ ఆహారము తీసుకోకుండా ఉండే ఒక సాంప్రదాయము ఉండేది తరువాత ఇది కొంచెము అలవాట్యానికి గురి అయింది ఇప్పుడు జనము రద్దీ ఎక్కువ అయింది. ఉన్న పరిమితిలో ఆర్థికవనరులలో ఒక అభిషేక మండపము, స్నానాలకు బట్టలు మార్చుకోడానికి గదుల్లు, ఓవర్ హెడ్ టాంకు అన్ని ఏర్పాటుచేసి సర్వాంగ సుందరంగా చేసి యాత్రికులకు ఉన్న శని బాధను తప్పించాలని ప్రభుత్వము ప్రయత్నము చేస్తున్నది

(శ్రీ) కె. వెంకటరామయ్య (గూటి) :—ఈ శనీశ్వరాలయములు మనస్టేట్‌లో ఇంకా ఎక్కడైనా ఉన్నాయా ? వాటి పరిస్థితి ఏమిటి, వాటిని కూడా పునరుద్ధరణ చేస్తారా ?

(శ్రీ) వి. వెంకటనారాయణ :—అక్కడ నవగ్రహాలలో శనీశ్వరుడు కూడా ఒకరు. అక్కడ నవగ్రహాలకు తిలతైలాభిషేకం చేయస్తారు. నేను కూడా 5, 6 సంవత్సరాల క్రితము వెళ్ళివచ్చాను. అది సర్వత్రా ఉన్నట్లు కనబడుతుంది నవగ్రహాలు ఉన్నప్పుడు శనికూడా వెంటనే ఉంటుందని గ్రహించాలి.

(శ్రీ) ఎస్. అల్వార్ దాస్ (విశాఖపట్నం - 1) :—మంత్రిగారు 5 సంవత్సరాల క్రితము వెళ్ళాము అన్నారు కదా, ఇప్పుడు శని విడిచి పోయిందా ?

(శ్రీ) వి. వెంకటనారాయణ :—ఇప్పుడు అక్కడికి వెళ్లినపుడు అనుకోకుండా [illegible] అయితే అక్కడ ఒక వెంటివెంటు ఉంది. అక్కడ నిలవ [illegible] యాత్రికులకు [illegible]

ఉండడం చేత అవసరం లేదని జాగు చేస మాట వాస్తవమే ఇప్పుడు చేస్తున్నారు.

L.A Q Postponed from 12-2-1979 to 20-2-1979
Reduction of Staff in Urban Family Welfare Clinic

29—

*2294 Sri S Alwar Das —Will the Minister for for Health and Medical be pleased to state

(a) whether it is a fact that the staff in Urban family welfare Clinics is reduced by the Government of India ·

(b) whether the State Government represented to the Central Government to restore the staff and further increase the number of clinics due to the increase in populatiou and

(c) whether there will be any retrenchment if the Centre does not agree to rescind the new orders?

(శ్రీ ఎ మదన్ మోహన్:—(ఎ) అవునండి

(బి) అవునండి

(సి) రాష్ట్ర ప్రభుత్వం క్రింద పనిచేస్తున్న పట్టణ కుటుంబ సంక్షేమ కేంద్రాలకు సంబంధించి, సవరించిన విధానం ప్రకారం అదనంగా మిగిలిపోయిన సిబ్బందిని ఏలీనం చేసుకోవలసిందని ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరక్టరకు ఆదేశాలు జారీచేయబడినాయి స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న పట్టణకుటుంబ సంక్షేమ కేంద్రాలలో పనిచేస్తున్న మిగులు సిబ్బందికి సంబంధించి, వారిని కొనసాగించాలా వద్దాఅనే విషయాన్ని ఆయా సంస్థలే నిర్ణయించాల్సి వుంటుంది.

(శ్రీ ఎస్ అళ్వార్ దాస్ ఆ స్టాఫ్ ని కంటిన్యూ చేస్తారా, లేదా?

Sri A Madan Mohan :—We will continue. It is for the voluntary agencies to decide whether they will keep them or not. As far as the Government is concerned, we are going to absorb.

Setting Up of Art Galleries In Every District

106—

* 664 Q.-Sarvasri Bhattam Srirama Murthy (Paravada), Poola Subbaiah:—Will the Minister for Education be pleased to state:

(a) whether the State Lalitakala Akademy is planing to set-up Art Galleries in every district and taluk Head Quarters;

(b) whether any such proposal was received by the Government from the Akademy: and

(c) if so, the action taken in this regard?

విద్యాశాఖమంత్రి (శ్రీ బి. వెంకటరామారెడ్డి):—

(ఎ) అవునండీ,

(బి) అవునండీ.

(సి) ప్రతిపాదన పరిశీలించబడింది. కాని తీవ్రమైన డబ్బు కొరత కారణంగా, ఆ విషయం వాయిదా వేయబడింది.

శ్రీ పూల సుబ్బయ్య డబ్బు కొరత ఎప్పుడూ ఉంటుంది. ఇదిచాల ప్రధానమైన అంశము కాబట్టి డబ్బు కొరతను తీర్చుకొని ఎంత కాలంలో మీరు ప్రారంభిస్తారు?

శ్రీ బి వెంకటరామ రెడ్డి —వీలైనంత త్వరలో ప్రారంభించడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఎం. ఓంకార్ —సుమారు ఎంత ఖర్చు అవుతుంది? జిల్లాకు ఒకటి స్థాపించడానికి ఎంతడబ్బు కావాలి?

శ్రీ బి వెంకటరాము రెడ్డి.—మొట్టమొదట 15 వేల రూపాయలు అని అంచనా చెప్పారు ఆ తరువాత 50 వేలు అవుతుందని అన్నారు. 15 వేలు అన్నప్పుడు ప్రజలపైవుమంచి కొన్ని కంట్రిబ్యూషన్స్ వస్తాయనిచెప్పి ఎక్స్ పెక్టుచేసి ఉంటారు. కాని అవి ఏవి రావడంలేదు. 50 వేలు అన్నారు కాబట్టి ప్రస్తుతానికి అవకాశం లేకుండా పోయింది.

Taking Over of Adarsha College of Schience, Commerce and Arts Jammikunta

107—

*1447-UQ.-Sarvasri M Omkar, D China Mallaiah and Poola Subbiah:—Will the Minister for Education be pleased to state:

(a) whether it is a fact that the Government issued G.O.Ms. No. III (Education) dated 1-2-1978 for taking over the Adarsha College of Science Commerce and Arts, Jammikunta in Karimnagar district:

(b) whether it is also a fact that the said college has not been taken over so far: and

(c) if so, the reasons therefor?

శ్రీ బి. వెంకటరామారెడ్డి :-(ఎ) అవునండీ.

(బి) కళాశాలను ప్రభుత్వంగా స్వాధీనం చేసుకొనేందుకు ఉత్తరువులు జారీ అయినవి.

(సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎం. ఓంకార్ :—ఇది దాదాపుగా కొన్ని సంవత్సరాల నుంచి, దాదాపు గత వాలుగు ఐదేళ్ళ నుంచి ప్రభుత్వం ఎదుట ఉంది. ప్రతిసారీ ఎసెంబ్లీలో ఈ విషయం మీద చర్చ జరగడం మేము మెమొరెండమ్ తీసుకుంటామ్,

అని హామీ ఇవ్వడం జరుగుతూ ఉందికదా. ఇప్పటికైనా ఏ నెల లోపల దీనిని మీరు పూర్తి చేస్తారు? కనీసం ఈమార్చి ఎండింగు వరకు అయినా దీనిని మీరు స్వాధీనం చేసుకుంటారా?

శ్రీ బి వెంకటరామరెడ్డి :—అధ్యక్షా, తెలుగులో సమాధానం చెబితే గౌరవ సభ్యులకు అర్థము చేసుకోలేరు అని చెబితే అపార్థము చేసుకోరు అనుకుంటాను. ఎందుకంటే ఆ పదము సరిగా వాడటం అనేది కుదరలేదేమో. "Orders are under issue for taking over the colleges physically." అని అంటే నిన్ననే మేము ఈ విషయం అంతా కూడా ఫైనలైజు చేయడం జరిగింది. ఆర్డర్స్ ఇష్యూ చేయబడుతున్నాయి. తేదీ నిర్ణయం కూడా జరగడం అయిపోయింది జమ్మికుంట కాలేజి టేకోవర్ చేసినట్లే భావించమంటున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :—నిన్ననే ఆర్డర్స్ ఇస్తే చాలా సంతోషం. కాని వాళ్లు అంతా హంగరు స్ట్రైకు మీద కూర్చున్నారు. ఇక్కడ జి.ఓ ఎం.ఎస్ నం 117 ఎడ్యుకేషన్ డేటెడ్ 1-2-79 ఆర్డరు జారీ అయితే ఇంతవరకు అమలు జరపకుండా ఉండడానికి అక్కడ పలుకుబడి గలిగిన వర్గము అపుతూ వచ్చింది. ఈ అనుమానం దృష్ట్యా నేను తమ ద్వారా మంత్రిగారిని కోరేది ఏమిటంటే మళ్లీ తిరిగి ఇన్ వ్లుయన్సుకి లోను అయి ఈ నిర్ణయం వాయిదా పడకుండా హామీ ఇస్తారా?

శ్రీ బి వెంకటరామరెడ్డి :—అధ్యక్షా, ఇప్పటి వరకు ఏ ఇన్ ఫ్లుయన్సుకి లోను కాలేదు ఒకటి, రెండవది ఆ ఇచ్చినటువంటి జి.ఓ.లో కాలేజి ప్రెసిడెంటుగారు ఒక క్లియరెన్సు సర్టిఫికెట్ ఇవ్వాలి అనే మాట ఉన్నందుకు ఆది నిన్నగాక మొన్ననే మాకు అందిన కారణంగా నిన్న నిర్ణయం తీసుకోవడం జరిగింది అని మనవి చేస్తున్నాను. వారు చెప్పినట వంటి అధ్యాపకుల ఆమరణ నిరాహారదీక్ష ఆమాట ప్రకారం మాని వేశారని కూడ మనవి చేస్తున్నాము.

శ్రీ కె వెంకటేశ్వరరావు (కొల్లాపూర్) :—వర్తమాన సంవత్సరంలో 9.20. a.m. జమ్మికుంట కాలేజితోబాటు మహబూబ్‌నగర్ కాలేజిని కూడా స్వాధీనం చేసుకుంటున్నారా?

శ్రీ బి. వెంకటరామరెడ్డి :—అది పరిశీలనలో ఉంది.

శ్రీ పూల సుబ్బయ్య :—జి.ఓ. 1-2-78న ఇచ్చారు. వారు 12-2-79న హంగర్ స్ట్రైయిక్‌లో కూర్చున్నారు ఎందుకు ఇంత దీర్ఘకాలం అలస్యం అయింది? ఇకముందు దీనికి ఎటువంటి అవాకులు చవాకులు కాకుండా ప్రభుత్వం చూస్తుంచా? గిద్దలూరు మొదలైన చాలా కాలేజీల కోసం హంగర్ స్ట్రైయిక్సు జరుగుతున్నాయి. వాటి విషయం మంత్రి ఏమి చర్య తీసుకుంటారు?

శ్రీ బి.వెంకటరామరెడ్డి:-1978వ సంవత్సరంలో ఇచ్చిన జి ఓ.కు సంబంధించి జరిగిన జాప్యానికి ప్రభుత్వానికి ఏమీ బాధ్యత లేదు. ఈ విషయం పరిశీలన పర్యవేక్షణ చేస్తూనే ఉంది. రెండు సార్లు మా ఆఫీసర్లను పంపించాము దర్యాప్తు చేయించాము. చివరికి ఒక అంగీకారం కుదిరింది. జమ్మికుంట విషయంలో,

ఇతర కాలేజీల విషయం అధ్యాపకులు సంగర్ స్ట్రయిక్ మానుకున్నారు. వాటి విషయం కూడా సత్వరం చర్య తీసుకొనడానికి ఏర్పాటు చేయబడింది.

చూసుకొని హైదరాబాదు వచ్చి ప్రతి ఒక్కరూ నిరాహారదీక్ష చేయవలసిన పరిస్థితినే కొన సాగించదలచుకున్నారా? విద్యామంత్రిని తెలుపమని కోరుతున్నాను. ఇది రాష్ట్రంలో ఉన్న విద్యార్థులకు గాని ప్రజానీకానికిగానీ విద్యా వ్యవస్థకుగానీ ఏమాత్రం శ్రేయకరం కాదు They are left with no alternative except to come to Hyderabad and do the demonstration and all these things. ప్రభుత్వం ఇచ్చిన హామీలే, ప్రభుత్వం పాస్ చేసిన జి. ఓ. లే కొంత మంది ఇన్ప్లుయన్స్ ఉన్నవారు తొక్కిపెడుతున్నారని వారు ఆరోపణ చేస్తున్నారు, ఇది చాలా తీవ్రమైన విషయం. దీనిపైన ప్రభుత్వం ఒక నిర్ణయం ప్రకటించి ఇలాంటి పరిస్థితులు రాకుండా చర్య తీసుకోడానికి ప్రభుత్వ పూనుకోవాలని కోరుతున్నాను.

11-10 a.m. (శ్రీ బి. వెంకటరామిరెడ్డి:—అధ్యక్షా. ప్రప్రథమంగా ఓంకార్ గారు చెప్పిన దాంట్లో వెంకయ్యనాయుడుగారు చెప్పిన దాంట్లో ప్రభుత్వం ఎవరో ఇన్ఫ్లుయన్స్డ్ సెక్షన్వల్ల జాప్యం చేస్తున్నదని వారి వత్తిడులకు లొంగిపోతున్నదని అనే మాట నిజం కాదు అట్లా ఏ పరిస్థితులలో కూడా వత్తిడులకు లొంగిపోయే ఉద్దేశ్యం ప్రభుత్వానికిలేదు కాలేజి ఉపాధ్యాయులకు సంబంధించినంత వరకు విద్యారంగంలో అనేక సమస్యలు ఉన్నమాట వాస్తవమే వీటి అన్నిటిని కూడా ఎప్పటికప్పుడు వారితో సంప్రదిస్తూ వారి ప్రతినిధులతో సంప్రదిస్తూ వీలైనంత ఎక్కువగా సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం విమగ్నమై వుంటే చేస్తుంది కూడా, గౌరవ సభ్యులు అది అంగీకరిస్తారని కూడా ఆశిస్తున్నాను. అయితే ఉన్న సమస్యలు అన్నీ చాలా ఎక్కువగా ఉన్నందువల్ల మేగ్నిట్యూడ్ ఆఫ్ ది ప్రాబ్లమ్స్‌నుబట్టి అన్నీ ఒకేసారి సాల్వ్ చేయడం అనేటటువంటిది సాధ్యం కాకపోవచ్చు. ఫైనాన్సియల్ ఇంప్లికేషన్స్ ఉండేచోట్ల వనరుల లోపమువల్ల కొన్ని సాధ్యం కాకపోవచ్చును, ఎడ్మినిస్ట్రేటివ్ డిఫికల్టీస్‌వల్ల కొన్ని సాధ్యము కాకపోవచ్చును. కాని వారి ప్రోబ్లమ్స్ సాల్వ్ చేయకూడదనే ఉద్దేశం మాత్రం ప్రభుత్వానికి ఎప్పుడూ లేదు. ఈ విషయంలో ప్రభుత్వం ఎప్పుడూకూడా జాగరూకతతో వ్యవహరిస్తుందని మనవి చేస్తున్నాను. వెంకయ్యనాయుడుగారు అన్నట్లుగా శాసనసభలు ఉన్నప్పుడు ఇక్కడ నిరాహార దీక్షలకు పూనుకోవడం అన్నదానిలో ఒక విషయం మాత్రం మనవి చేస్తున్నాను. ఈ సమస్యను సాల్వ్ చేయబోతున్నాం, సాల్వ్ చేస్తానని ఇవ్వనేని ఒక పిట్టకథ చెప్పినప్పుడుకూడా ఆ సమస్యను ప్రజల ముందుకు తీసుకొస్తున్నామనే తృప్తికోసం, లేకపోతే ఇలా చేస్తే తప్ప ప్రభుత్వం వారితో మాట్లాడదనే ఒక రివాజువల్ల ఇలాంటివి జరుగుతూ వున్నాయి. అవి జరగకూడదనే ఉపాధ్యాయుల ప్రతినిధులకు చెప్పి, వారి తరపున వచ్చినటువంటివారికికూడా నేను చెప్పుతూ వస్తున్నాను. మీ ద్వారా తిరిగి ఆమనవి చేస్తున్నాను. చేయకపోవడమన్నా, తీసుకున్నప్పుడు వారి కోర్కెలు పెడచెవిన పెట్టివేయడమన్నా రెప్యూట్ చేసినప్పుడు, విసికిపోయిన పరిస్థితిపదయిన వుంటే. చివరిపారిగా ఎన్నో ప్రయత్నాలు చేసి అయిపోయిన పరిస్థితులు ఉన్నప్పుడు తప్ప వారు అట్టుపట్టి కూర్చోవడం న్యాయం కాదని మనవి చేస్తున్నాను. ఇందాక ఒక ప్రశ్నకు

సమాధానం చెపుతూ జమ్మికుంట కాలేజి విషయంలో చెప్పాను. మేము ఆ ప్రయత్నము అంతా చేస్తూవున్నాము చేస్తూవుంటే నిన్నటికి ఒక క్లియరెన్స్ సర్టిఫికేటు రావడం జరిగింది. రాగానే చర్య తీసుకోవడం జరిగింది. అది వారికి తెలిసికూడా, మేము ఏదో ఎక్కడో ఒత్తిడులకు లొంగిపోతున్నామనే అనుమానంతోటి, భ్రమలతోటి గుడారాలు వేసుకొని ఆమరణ నిరాహారదీక్షలకు పూనడం అన్నది న్యాయం కాదని మనవి చేస్తున్నాను. ఆరకమైన సమస్యలు సమయానికి ఉన్నప్పుడు గౌరవ సభ్యులు తగిన సలహాలుకూడా ఇస్తే ఎంతో బాగుంటుంది వేరు వారికి మనవి చేస్తున్నాను.

ఇక పోతే ఓంకార్ గారు చెప్పినట్లు అధ్యాపకులు ఈమధ్య రిలే నిరాహారదీక్షకు పూనుకున్నమాట వాస్తవమే. వారికి ఉండే సమస్యలను కొన్నింటిని మాకు ఇచ్చి వాటిని పరిష్కరించాలి, మేము రిలే నిరాహారదీక్షకు పోతామనేమాట అన్నారు. ఈ విషయంలో అన్నీ చర్చించాలనే ఉద్దేశముతో ఈరోజు 12-00 గంటలకు ముఖ్యమంత్రిగారితో ఒక సమావేశము ఏర్పాటు చేయబడింది. వాటినన్నిటిని సమగ్రంగా చర్చించబోతూ ఉన్నాము. ఇవి చర్చించిన తరువాత దీనికి సమాధానము ఎల్లుండి చెపితే బాగుంటుంది. లేదా చెప్పమంటే ఇప్పుడు చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. ఆ నిర్ణయం వారికి వదిలివేస్తున్నాను.

(శ్రీ యస్. వెంకయ్యనాయుడు :—ఎల్లుండి చెప్పడమే మంచిది.

(శ్రీ యం. ఓంకార్ :—దానికి ఎల్లుండి చెప్పడమే మంచిది.

re: (2) Strike notice issued by the State Teachers Union on 9-2-79 to resort to indifinite hunger strike and complete dharna from 19-2-79.

(శ్రీ యం. ఓంకార్ :—స్టేట్ టీచర్స్ యూనియన్ వారు హంగర్ స్ట్రయిక్‌కు పూనుకున్నారు. వారి డిమాండ్సు చాలా సమంజసంగా ఉన్నాయి. 16-9-1979 తేదీనాడు అప్పటి జిల్లా పరిషత్ సెక్రటరీ హైదరాబాదువారికి ఒక హామీ యిచ్చారు. అదేమిటంటే కంటోన్మెంటు ఏరియాలో ఉన్నటువంటి ఉపాధ్యాయులను ఎవరిని ఆ పాఠశాలను తాము స్వాధీనపరచుకొనేదాక అక్కడనుంచి తబాదలా చేయమని అన్నారు దానికి భిన్నముగా కొందరిని ట్రాన్స్‌ఫర్ చేశారు. కాబట్టి వాటిని కేన్సిల్ చేయాలి. (2) Payment of C. D. amount of third instalment అది ఇంతవరకు వే చేయలేదు, చేయమన్నారు. (3) Sanction of NGGO's concession bills since four years అవి పెండింగులో ఉన్నాయి, అవి ఇవ్వము అన్నారు. (4) Sanction of all the pending bills of the teachers అవికూడా పూర్తి చేయాలి అన్నారు (5) Joining pendidion to Smt. B. Nagamani, B.Ed., Maths Assistant అమె ప్రసవ కాలముతో సెలవులో వున్నారు. సెలవు అయిన తరువాత డ్యూటీకి వచ్చే విధముగా ఉన్నారు. వారిని డ్యూటీలోకి తీసుకొనేదానికి ఆర్డరు ఇవ్వలేదు. (6) Discrepancies of seniority lists of all cadres of teachers in Zilla Parishad and other problems mentioned in the letter dt. 3-2-1979. అవి అన్నీ చాలా

సింపుల్ విషయాలు. పైపులైన్ ఇన్‌స్టలేషన్స్ లేనటువంటివి. ఈ సమస్యను పరిష్కారం చేయమని కోరుతున్నాను. పరీక్షలు దగ్గరకు వస్తున్నాయి. అసలు మొదటే చదువు చాలా అధ్వాన్నముగా వుంది. అందులో ఉపాధ్యాయులు సమ్మెలకు కూర్చుంటే యింకా నష్టం జరుగుతుంది కాబట్టి వెంటనే ప్రభుత్వం దీనిని పరిష్కరించడానికి ఏమి చర్యలు తీసుకుంటుంది?

(శ్రీ బి. వెంకట్రామిరెడ్డి :— గౌరవసభ్యులు చెప్పిన సమస్యలు నా దృష్టికి ఇంతవరకు తీసుకొని రావడం జరగలేదు. ఆ వివరాలు కనక నాకు వారు పాస్ ఆన్ చేస్తే మూడు నాలుగు రోజులలో సమాధానం ఇస్తాను.

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

re : (1) Secretary of drinking water in Vinukonda, Guntur District.

పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ యం. వీరారెడ్డి) :—గుంటూరు జిల్లా, వినుకొండలో జీవిత బీమ సంస్థ రుణ సహాయ కార్యక్రమం క్రింద 1976, మార్చిలో రక్షిత నీటి సరఫరా పథకాన్ని మంజూరు చేశారు దీనికి రూ. 5.87 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా. ఈ ఖర్చులో 25 శాతం గ్రాంటుగా లభిస్తుంది. మిగిలిన 75 శాతం పంచాయతి వితరణగా ఇస్తుంది. ఈ పథకానికి ఉన్న ఒకే ఒక వనరు సింగారం చెరువు. ఇది పేద్యపునీటి చెరువు. ఈచెరువును నాగార్జునసాగర్ కాలువల వద్ధతి క్రిందికి తెచ్చే విషయం పరిశీలనలో వుంది. పూర్తి పంపిణీ వద్ధతిని చేపట్టడానికి వీలుగా ఈ పథకం ఖర్చును రూ.11.87 లక్షలకు సవరించారు. అదనంగా ఖర్చు అయ్యే రూ. 6 లక్షలు 1977–78 కేంద్ర సహాయ కార్యక్రమం క్రింద సమకూర్చబడింది. ఓవర్ హెడ్ సర్వీసు రిజర్వాయరు పని పూర్తయింది. రక్షిత మీనీసరఫరా పథకాన్ని నిజాంపేట్‌కాలనీలో అమలుజరుపుతారు.

ఈ స్కీములో ఉన్నది ఒకేఒక ఇబ్బంది. ఈ సింగార చెరువు నుండి తాగేదానికి నీరు తీసుకోబోయే విషయములో. ఇది పేద్యవు నీటి చెరువు. దీని క్రింద సుమారు 800 ఎకరాలు ఇరిగేషను అవుతుంది. అయితే ఈ ఇరిగేషనుకు ఉన్న 800 ఎకరాలు నాగార్జునసాగర్ కెనాల్ ఆయకట్టు లోపల లేదు. ఇది ఆయకట్టు లోపల చేర్చినట్లయితే దీనికి ప్రొపెక్టెడ్ వాటర్ పన్నయి స్కీము క్రింద నీరు తీసుకోవాలనే ఉద్దేశముతో ఫీల్డ్ ఇంజనీరు, నాగార్జునసాగర్ కెనాల్స్‌కి 17–12–78వ తేదీన పర్మిషన్ కొరకు వ్రాయడం జరిగింది. అంతే కాకుండా పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంటు సెక్రటేరియట్ నుంచి ఇరిగేషన్ సెక్రటేరియట్‌కు కూడా పర్మిషన్ కొరకు వ్రాయడం జరిగింది దీనిని మేము పర్సూ్యు చేస్తామని మనవి చేస్తున్నాము.

(శ్రీ ఎ. వెంకటేశ్వర్లు (వినుకొండ) :— వినుకొండ పంగతి మీకు తెల్సును. అవులు ఎండా కాలమనేనే ప్రజలు భయపడి పారిపోయే పరిస్థితి అక్కడ ఉంది. ఈ స్కీము పూర్తయి చేబితప్పుకు ఈసింగారా చెరువు క్రింద ఉండే భూమిని

నేద్యానికి నాగార్జునసాగర్ కాలువ నీటి గురించి ఆలోచించలేదా. మూడు సంవత్సరములు అయినా ఇప్పటికి ఓవర్ హెడ్ టాంకు పని మాత్రమే పూర్తయింది పైప్‌లైన్ ఇన్‌ఫిల్ట్రేషన్ కాలేదు. సింగరకొండ చెరువు మాగాణి విషయములో ఏమి చేయాలి అన్నది తెలుపలేదు. ఇది మంచి నీటికి సంబంధించిన సమస్య కాబట్టి ఈ 800 ఎకరాల ఆయకట్టును నాగార్జునసాగర్ కాలువలకు చేర్చే దానికి ప్రభుత్వము ఆర్డర్లు ఇచ్చి ఒక సంవత్సరం లోపల ఈ పని పూర్తిచేయడానికి తగిన చర్యలు తీసుకుంటారా ?

(శ్రీ యమ్. బాగారెడ్డి — నేను ఇవ్వాళ మధ్యాహ్నం చీఫ్ ఇంజనీరు గారికి వ్రాయడం జరిగింది చీఫ్ ఇంజనీరుకు వ్రాయడమే కాకుండా వెంటనే వాటర్ డిపార్టుమెంటు సెక్రటేరియట్ నుంచి ఇరిగేషన్ సెక్రటరీకు వ్రాయడం జరిగింది అంతే కాకుండా అవసరం అనుకుంటే మేజర్ ఇరిగేషన్ మినిస్టరు గారిని కూడా కలుసుకొని ఈ విషయంలో ఆలోచించి ఒక నిర్ణయాన్ని కూడా తీసుకుంటామని మనవి చేస్తున్నాము.

(శ్రీ ఎ వెంకటేశ్వర్లు — అవసరం అనుకుంటే కాదు, ఇది మంచి నీటి సమస్య. చాలా రోజులబట్టి ఇక్కడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఆ 800 ఎకరాల మాగాణికి నాగార్జునసాగర్ కెనాల్ నుంచి నీరు ఇప్పించండి. చాలా నీరు వృధాగా పోతోంది. కనీసం సీపేజ్ వాటర్ ద్వారానైనా చేర్చుకోవటానికి అవకాశం ఉంది. ఏ విధంగా అయినా ఆ మాగాణికి వాటర్ సోర్సు మాత్రం ఏర్పాటు అయితే ఈ స్కీముకు ఆర్డర్లు ఇస్తారా ? ఆలోచించి చేయడానికి తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

(శ్రీ యమ్. బాగారెడ్డి — అది చెప్పాము. దానిని బట్టి నిర్ణయం తీసుకుంటాము.

re : Deplorable State of Affairs Prevailing in the Institution of Sri Saradaniketanam, Guntur.

(శ్రీ ఎ. వెంకట్రామిరెడ్డి — అధ్యక్షా, గుంటూరులో శ్రీ శారదానికేతనం 1 వేదాంతాయ్ నియంత్రణ కోసం ప్రభుత్వం ఒక ఆఫీసరును ఎడ్మినిస్ట్రేటరుగా నియమించారు దానిని విచారణ చేయవలసిందిగా ప్రభుత్వం కోరుకోవలసిందిగా ప్రార్థిస్తున్నాను. ఇప్పటి వరకు అందలేదు.

(శ్రీ ఎల్. ఈశ్వరరావు (గుంటూరు-1) — అధ్యక్షా, ఉన్నత విద్యాశాఖా మంత్రిగారు సమాధానం చెబుతున్నారు. ఆ విద్యాసంస్థలో జరిగిన అవకతవకలలో కొన్నింటిని సరిదిద్దడం జరిగింది. పరిపాలనా సౌలభ్యం కోసం ఈ ఏర్పాటు చేయాలని ఈ ఆర్డినెన్స్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. ఇప్పటికే ఎడ్మినిస్ట్రేటరును నియమించి ఆడిట్ చేసి అవసరమైన చర్యలన్నీ తీసుకోవడం జరిగింది. ఆ సంస్థ వ్యవహారాలు సంతృప్తికరంగా నడిపించడం జరిగింది. ఈ పనులన్నీ ప్రస్తుతం ఎడ్మినిస్ట్రేటరు సమక్షంలో జరుగుతున్నాయి. ఈ పనులన్నీ ప్రస్తుతమైన పద్ధతిలో జరగడం

దానికి ఎన్నో ఆస్తులు ఉన్నాయి. ఆ ఆస్తులవల్ల వచ్చే ఆదాయం స్వల్పంగా వున్నది. ట్రస్టీలవల్ల సక్రమమైన పద్ధతిలో మెయిన్‌టెయిన్ కావడంలేదు. దానిని ప్రభుత్వం వారు టేక్ ఓవర్ చేసి గుజరాత్ కాశీ విద్యా పీఠం మాదిరిగా ఏర్పాటు చేయవలసిన అవసరం వున్నది ఆ విశ్వవిద్యాయం అప్పటో జాతీయోద్యమంలో ప్రముఖపాత్ర వహించినది. స్వాతంత్ర్యోద్యమం కోసం వాలంటీరులను ఎక్కువగా ఆ విశ్వవిద్యాలయం నుంచి పంపించడం జరిగింది అందువల్ల ఆ విశ్వవిద్యాలయాన్ని ప్రభుత్వం వారు టేక్ ఓవర్ చేసి ఉన్నపై లక్ష్మీనారాయణ పంతులుగారు ఏ ఆశయాల కోసం ఆ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారో ఆ ఆశయం సిద్ధించడానికి ప్రభుత్వం వారు చర్య తీసుకుంటారా ?

(శ్రీ బి వెంకట్రామ్‌రెడ్డి :—ఇప్పుడే మనవి చేసి ఉన్నాను. ఈ విద్యాలయాన్ని దేవాదాయశాఖవారు నడుపుతన్నారు. అంతే కాకుండా గౌరవ సభ్యులు చెప్పిన సూచనలుకూడ మనస్సులో పెట్టుకొని ఆ విద్యాలయాన్ని యింప్రూవ్ చేయడానికి కావలసిన చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను. అది దేవాలయశాఖతో కూడ సంప్రదించి ఆ విద్యాలయానికి ఎంత ఆస్థిపాస్తులు ఉన్నాయో, దాని మీద వచ్చే ఆదాయంతో చేయగలిగినది ఏమైనా ఉన్నదా అనే విషయం తప్పకుండా పరిశీలన చేస్తాను అని మనవి చేస్తున్నాను

(శ్రీ ఎల్ ఈశ్వరరావు :—ఉన్నవ లక్ష్మీనారాయణగారి శతజయంతి ఉత్సవాలు ఈ సంవత్సరం జరుగుతున్నాయి. ఆ సందర్భంలో వారి స్టాంప్‌ను విడుదల చేయవలసిందని కేంద్రప్రభుత్వాన్ని రాష్ట్రప్రభుత్వమును కోరమని విన్నవిస్తున్నాను.

(శ్రీ బి. వెంకట్రామ్‌రెడ్డి:—తప్పకుండా ప్రయత్నం చేస్తాము.

PAPERS LAID ON THE TABLE

Copy of the notification issued with G O. Ms. No. 1109 P. R. (S-I) Department Dt. 9-11-1978.

Sri M Baga Reddy —Sir. I beg to lay on the Table copies of the notification issued with G. O. Ms. No. 1109, Panchayati Raj (Samithi-I) Department dated 9-11-1978 with which certain rules have been made under sub-section (1) read with clause (xi) of sub-section (2) of section 217 of the said Act and published at pages 1-3 of Rules Supplement to Part-VII of the Andhra Pradesh Gazette, dated 14-12-1978 as required under Sub-section (5) of section 217 of the Andhra Pradesh Gram Panchayats Act, 1964.

Copies of the notification issued with G O Ms.No 1265 P. R. (S-I) Department dated 16-12-1971.

Sri M Baga Reddy :—Sir, I beg to lay on the Table copies of the notification issued with G O Ms. No. 1265, Panchayati Raj (Samithi-I) Department, dated 16-12-1978 with which certain rules have been made under section 217 (1) read with 125 (1) of the Andhra Pradesh Gram Panchayats Act, 1964 and which has been published at pages 1-3 of the Rules Supplement to Part-VIII of the Andhrh Pradesh Gazettee, dated 4-1-1979, as required under Sub-section (5) of Section 217 of the Aohra Pradesh Gram Panchayats Act. 1964

Copies of the notification issued with G. O Ms No 5 P.R (S-I) Department dt. 4-1-1979.

Sri M. Baga Reddy :—Sir, I beg to lay on the Table copies of the notification issued with G.O Ms. No 5, P.R (Samithi-(1) Department dated 4-1-1979 with which certain rules have been made under section 12, 12-A 14 (1) and 14 (2), 15 and 217 (2), (i) of the Andhra Prahesh Gram Panchayats Act, 1964, and which has been published at pages 1 2 of Rules Supplement to Pari-VII of Andhra Pradesh Gazette, dated 18-1-1979 as required under Sub-section (5) of section 217 of the Andhra Pradesh Gram Panchayats Act, 1964

Copies of the G O Ms. No 1185, P R Dt. 1-12-1978 etc.

Sri M. Baga Reddy :—Sir, I beg to lay on the Table copies of the following notifications with which certain rules have been made and which have been published in the Andhra Pradesh Gazette as required under sub-section (5) of section 217 of the Andhra Pradesh Gram Panchayats Act and sub-section (2) of section 69 of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959.

1. G O Ms No 1184, P. R. Dt. 1-12-1978 Published at pages
2. G. O. Ms. No 1230, P. R Dt 7-12-1978 1 26 of Rules Supplei
3. G O. Ms. No. 1247, P.R. Dt. 12-12-1978 ment to Part-VII of
4. G. O. Ms. No. 1279. P.R. Dt. 22-12-1978 Andhra Pradesh
5. G. O Ms. No. 1240, P R Dt. 22-12-1978 Gazette, Dt. 11-1-79
6. G. O. Ms. No 8, P. R Dt. 4-1-1279.

Mr. Speaker :—Papers laid.

ANNOUNCEMENT

re: Time fixed for the recept of cut motions to

Demand for Grants for the Budget 1979-80

Mr. Speaker :—I am to announce to the House that cut motions to Demand for Grants for the Budget 1979 80 will be received upto 5-00 p. m. on Friday the 23rd February, 1979.

Annual Financial Statement (Budget) for 1979-80 General Discussion.

(శ్రీ గొతు లచ్చన్న (పోంపేట) :— అధ్యక్షా, మేము ఎన్నో మార్లు మొర పెట్టుకొన్నా ప్రభావమైన చర్చలో ముఖ్యమంత్రిగారు లేకపోవడం, అఖరుకు ఫైనాన్స్ మినిస్టరుగారు లేకపోవడం.

Sri Y. Venkat Rao:— He is in the other House.

(శ్రీ గొతు లచ్చన్న :—నోట్స్ వ్రాస్తారు. ఇంతమంది ఉన్నాము. ఆ మాత్రం చేయలేరా? నేను చెప్పేది అది కాదు బడ్జెట్ ఆవరణ్ మీటింగ్ ప్రారంభం అవుతుందనే సంగతి ముప్పది ఆకస్మాత్తుగా వచ్చినవికాదు. ముందుగా వచ్చినవి. అటువంటప్పుడు అక్కడ ఎందుకు బిజినెస్ పెట్టుకోవాలి అని నా ప్రశ్న అక్కడ బిజినెస్ పెట్టుకోవడం అనేది నవ్యమైన పద్ధతా? అక్కడ బడ్జెట్ మీద

జనరల్ డిబేట్ జరుగుతున్నప్పుడు ముఖ్యమంత్రిగారు లేకపోతే లేకపోనచ్చుగాని ఫైనాన్స్ మినిస్టర్‌గారు డబ్బులు లేకపోయినా మనిషి అయినా మిగిలి ఉండవద్దా ?

శ్రీ వై. వెంకటరావు:— డబ్బులు యిస్తారు. మనిషి ఉంటాడు.

శ్రీ గౌతు లచ్చన్న:— మనిషి ఉంటాడు మనిషి లేరని చెప్పడం లేదు అంత పాపం నా నోటితో చెప్పమంటారా ? మనిషి లేరని చెప్పడం లేదు ఇప్పుడు ఉన్నవలసిన కనీస ధర్మం వున్నది ఇటువంటి ప్రధానమైన విషయాలలో ఎక్కడో ప్రోగ్రామ్ వచ్చింది, అక్కడికి పోయినాము అని చేయి అక్కడ వాయిదా వేస్తే సరిపోయేది. అధ్యక్షులు వారికి వినయపూర్వకమైన మనవి. మీరు యికముందు యిట్లాంటివి జరగికుండా రక్షణ కల్పించాలి. మీరున్నంతవరకు ఈ విషయంలో దయచేసి సభ్యులకు మర్యాద దక్కేటట్లు చూడాలి ఈ విషయంలో రక్షణ కలిగించాలని మనవిచేస్తున్నాను.

(Mr Deputy Speaker in the Chair)

మొట్టమొదట ఈ బడ్జెట్ ఉపన్యాసం చదివినితే వేదాంతం చాలా ఎక్కువగా వున్నది అందులో ఇదివరకు మనవి చేసినట్లుగా శుష్కప్రియాలు, శూన్య హస్తాలుగా బడ్జెట్ ఉపన్యాసం అలా వున్నది ముఖ్యంగా ఒక విషయం ప్రభుత్వం జాగ్రత్తగా ఆలోచించవలసి వుంది ప్రతి ఏటా బడ్జెట్‌లో సాధారణంగా ఆదాయానికి సంబంధించిన అంశాలు సప్లిమెంట్ చేయడం, ఖర్చులకు సంబంధించినవి కొన్ని యిన్ ప్లియేట్ చేసి డెఫిసిట్ అని ఆ డెఫిసిట్ వచ్చినప్పుడు మేము క్రొత్త పన్నులు ఏమీ ప్రతిపాదన చేయడం లేదని, డెఫిసిట్‌ను పూర్తి చేయడానికి అదనంగా పన్నులు వేయకుండానే ప్రభుత్వం తన యొక్క పరిపాలన దక్షత వల్ల పటుత్వం వల్ల వాటిని సవరించుకోవడానికి ప్రయత్నిస్తాము అనే మాటలు చెప్పడం పరిపాటి అయిపోయింది తమరు మొదటి నుంచి చూస్తూనే వున్నారు. ప్రతీ బడ్జెట్ స్పీచ్‌లోను కనబడుతున్నది రివైజ్డ్ బడ్జెట్‌లోకి వెళ్ళాము అంటే వాటి లెక్కలు అన్నీ తారుమారు అవుతున్నాయి. ఇక్కడ మంత్రిగారు చెప్పిన దానిని బట్టి ఈ సంవత్సరం బడ్జెట్ అంచనాలలోకు, 28 కోట్ల 84 లక్షలు మిగులు తేలుతుంది. అమకొన్నాము అని మొట్టమొదట చెప్పినవి కానివరించిన అంచనాల ప్రకారం 69 కోట్ల 20 లక్షల రూపాయలు రెవెన్యూ మిగులు చూపిస్తున్నారు ఈ బడ్జెట్ అంచనాలు బాధ్యతగా జాగ్రత్తగా అంచనాలు వేయడం లేదనేది దీనిని బట్టి మనం స్పష్టంగా చెప్పవలసి వున్నది వారు అంచనాలు వేస్తే ఈ యొక్క తేడాలు రావలసిన అవసరం ఉండేది కాదు. మిగులు ఏ లెక్కన కనబడ్డది అనడానికి వారే కారణం చెప్పారు. రిజిస్ట్రేషన్ ఫీజ్, ఎక్సైజ్ సుంకాలు ఎక్కువగా వసూలు చేయడం ఒక కారణం. మోటారు వాహనాలు మీద పన్ను అమ్మకం పన్నులు పెంచడం వల్ల పెరుగుదల వచ్చినది అన్నారు ప్రతీ బడ్జెట్‌లో అదనపు పన్నులు వేయకుండా ఎలా ఉండలేము, ఈ బడ్జెట్‌ను యథాతథంగా మా పరిపాలనా దక్షత వల్ల పరిపెట్టుకోడానికి ప్రయత్నిస్తాము అనే మాట బడ్జెట్ ప్రతిపాదన సమయంలో చెప్పి మధ్య కాలంలో ఆర్డినెన్స్ ద్వారా పన్నులు

వసూలు పెంచే పద్ధతి అరాచక పద్ధతి అవునా కాదా అని తమరు పరిశీలించాలి. 11.30 a.m.
బడ్జెట్‌లో చెప్పవలసిన విషయాలేమంటే—ప్రభుత్వం ప్రజలకు ఈ సంవత్సరంలో ద్వారా ఆ ఏడాది తనకు వచ్చిన ఆదాయంఎంతో, ఖర్చు ఎంతో తెలియజేస్తూ, ఆదాయానికి లోటు వున్నట్లయితే, ఆ లోటును ఏ విధంగా పూర్తి చేసుకోబోతున్నదో బడ్జెట్ ప్రతిపాదన సమయంలోనే చెప్పడం కనీస ధర్మం, అని ప్రజాస్వామ్యంలో అనుసరించవలసిన కనీస ధర్మం బడ్జెట్ ప్రతిపాదించేటప్పుడు—మేము పన్ను లేమీ వెయ్యము, లోటును మేము సవరించుకుంటాము మా పరిపాలనవల్ల, మా ఖర్చులు తగ్గించుకుంటాము—అని చెప్పడం, మధ్యకాలములో ఆర్డినెన్సులద్వారా పన్నులు పెంచడం జరుగుతున్నది. పెంచేటప్పుడు—మేము ధనవంతులపై వేశాము—అంటారు. అమ్మకం పన్ను పెంచారు. ఈ అమ్మకం పన్ను ఎవరు కడతారు? ఈ పన్నును వినియోగదారులు కడతారు. వ్యాపారం చేసేవాడు అమ్మకం పన్ను కడితే ఆయన యీ లోకంలో వుండడు అనేది నేను ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మూడు నెలల్లో దివాళా తియ్యడం, యీ ప్రపంచాన్ని వదలిపోవలసి వస్తుంది. అందువల్ల, సామాన్య ప్రజలకు సేవ చెయ్యడానికి ధనవంతులపై పన్నులు వేస్తున్నాం అని చెప్పడం బూటకం కాదా అని నేను అడుగుతున్నాను మోటారు వాహనాలపై పన్నులు పెంచారు. ఈ పన్నులు ఆ వాహనాలపై తిరిగే పాసింజెర్లనుండి, లారీలలో సరుకులు రవాణా చేయించుకునే వారినుండి ఆ వ్యాపారస్తులు రాబడతారు అదివరకు వది రూపాయలున్న ఒక ఎస్తు యీ అమ్మకంపన్ను వేసిన తరువాత పన్నెండు, వదమూడు రూపాయలు అవుతుంది, యిది వినియోగదారుల నెత్తిపై పడుతుంది. పన్నులు పెంచకూడదని నేను చెప్పడంలేదు. పన్నులు లేకుండా పరిపాలన సాగుతుందని, సాగాలని నేను చెప్పడంలేదు. మీరు వేసే పన్నులేవో బడ్జెట్ ప్రతిపాదించేటప్పుడు ఎందుకు చెప్పారు? బడ్జెట్ ప్రతిపాదించే సమయంలో చెప్పకుండా, మధ్యంతరంగా పన్నులు వేయడం—యిది ఫ్రాడ్ ఆఫ్ ది బడ్జెట్ ప్రొసెడ్యూర్—అని వామనరావు. ఈ పద్ధతి యికనుంచయినా విరమించాలని, ఇప్పుడు కొత్త పన్నులు లేవు అని చెప్పిన యీ ప్రభుత్వం నీతి నిజాయితీతో కొత్త పన్నులు లేకుండా యీ సంవత్సరాంతంలోపల వెయ్యకుండా వుంటామనే హామీ మన ఆర్థికమంత్రిగారు గాని, ముఖ్యమంత్రిగారుగాని యివ్వగలరా? అని నేను అడుగుతున్నాను.

ఇక పోతే, భూమిశిస్తు వసూలు గురించి, '79-80 బడ్జెట్ చూస్తే—భూమిశిస్తు వసూళ్లు రు.69 కోట్ల 20 లక్షలు అంటున్నారు, భూమిశిస్తు వసూళ్లు ఎక్కువగా వుంటాయని ఆశిస్తున్నాం. అమ్మకంపన్ను, మోటారు వాహనాలపై ఇదివరకే పన్నులు ఎక్కువ చేయడంవలన ఈ రెండింటిలో కూడ ఎక్కువ మొత్తాలు వసూలు చేయగలమని ఆశిస్తున్నాము; అంటున్నారు. భూమిశిస్తు వసూళ్లు ఎక్కువ చేయగలము—అన్నారు. ఏ విధంగా ఎక్కువ చేయదలచుకున్నారు? భూమిశిస్తు పెంచి ఎక్కువ చేస్తారా? లేక పాత బకాయిలన్నింటినీ ఖర్చిపోగా ఇవ్వలు చేసి చేయదలచుకున్నారా? మీ యీ మాటల్లోనే మీయొక్క వైఖ్యరూపం బయటపడుతున్నది. ఎందుకంటే ఆకాలపున రెవిన్యూ రాబడి చూస్తే—రెవిన్యూపై గతసంవత్సరంసవరించిన అంచనా రూ.28 కోట్ల 66 లక్షలు, ఈ సంవత్సరం

వస్తు దని వారు అంచనా వేసింది రు.40 కోట్ల 66 లక్షలు ఈవిధంగా రు.12 కోట్ల ఆ రూపంలో అదనపు ఆదాయంగా చూపిస్తున్నారు ఆదాయం చూపిస్తున్నారే గాని అదనపు పన్నులు వెయ్యము అని చెప్పడంలేదు. ఇందులో ఏమైనా మో ం వుందా? దీనిపై ప్రత్యేకంగా వివరణ యివ్వాలని నేను మంత్రిగారిని కోరుతున్నాను. ఈ భూమి శిస్తుపైన నిన్న మొన్న మనం చర్చ చేశాము. నేను ప్రత్యేకంగా యిప్పుడు ఏమిచెప్పినా ఆది చెవిటివాడిముందు శంఖం వూదడమే అవుతుంది. శ్రీరంగనీతులు ఎన్నో చెబుతున్నారు, ఆదాయం పన్నుకట్టే పెద్ద వ్యాపారస్తుడికి, సేల్సుటాక్సు కట్టే మామూలు సామాన్యమైన వ్యాపారస్తుడికి మీరు ఎగ్జంప్షన్ క్లాబ్ పెట్టారు. ఆ ఎగ్జంప్షన్ క్లాబ్ వెనుకవున్న ధర్మం ఏమిటో అందరికీ తెలిసినదే. అది ఎందుకు పెట్టారు? దానికి నేను వ్యతిరేకినికాదు, కాని ఆధర్మం రైతులకుకూడా ఎందుకు వర్తింపజేయరు? అని నేను అడుగుతున్నాను. ఒక వ్యాపారస్తుడు తన కుటుంబాన్ని పోషించుకునే నిమిత్తం అతని నికరాదాయం పదివేల రూ. లకు వచ్చేంతవరకూ అతనిపై ఇన్‌కంటాక్సు వెయ్యవద్దు అన్నారు. ఎన్ని లక్షల వ్యాపారంచేస్తే పదివేలు నికరాదాయం వస్తుందో ఆలోచించండి. ఈ విధంగా లక్షలకొలది వ్యాపారం చేసే పెద్ద వ్యాపారస్తుడికి రక్షణ కల్పిస్తున్నారు. అలాగే సేల్సుటాక్సు 25 వేలు టర్నోవర్ వుండేవాడికి వాడి కుటుంబపోషణ నిమిత్తం—25 వేల వరకు—సేల్సుటాక్సునుంచి మినహా యించాలని చెప్పి యీ ప్రభుత్వం రైతు విషయంలో యీ ధర్మాన్ని ఎందుకు పాటించదు? అని నేను అడుగుతున్నాను. ఆ ప్రశ్న రైతు విషయంలో ఎందు కని లేదు? రైతుయొక్క ధరలు ఏ విధంగా పడిపోయినవో, రైతు ఏవిధంగా బాధపడుతున్నాడో వారిచ్చిన రిపోర్టులోనే స్పష్టంగా వున్నది. రైతు రక్షణ గురించి తేనె కబుర్లు వల్లించడంతప్ప ఆచరణలో మాత్రం ఏమీ కనబడదు. ఈ వివరాలు ఒక్కసారి గమనించండి. '77 లో అగ్రికల్చరల్ కమొడిటీస్ యొక్క ఇండెక్స్ ఫిగర్-178 0, '78 డిశంబర్‌కు చూస్తే 157.5. అంటే 21 పాయింట్స్ ఆ ఇండెక్స్ పడిపోయిందన్నమాట. ఆ విధంగా వారి ఆదాయం పడిపోయిందన్నమాట ఇ.తకుముందు మనం కాలెటన్ మోషన్‌లో చర్చించి వున్నాం. మీకు నిజంగా రైతుపై అభిమానం వుంటే కనీసం భూమి శిస్తును రద్దుచేయండి. దానవలన కొంపమునిగిపోయేదేమీలేదని నేను మనవిచేస్తున్నాను. మన స్టేట్ టాక్సెస్ క్రింద 451 కోట్ల 48 లక్షలు వస్తుంటే అందులో లాండ్ రివిన్యూ వలన వచ్చేది 40 కోట్ల 66 లక్షలు మాత్రమే. ఎక్స్‌పెండిచర్ సైడ్ చూస్తే—జనరల్ సర్వీసెస్ క్రింద కలెక్షన్ ఆఫ్ టాక్సెస్ క్రింద — రూ. 20 కోట్ల 28 లక్షల రూపాయలు ఖర్చు అవుతున్నది. ఇందులో మిగిలినది రు. 20 కోట్లు మాత్రమే. 1600 కోట్లు మన బడ్జెట్‌లో యీ 20 కోట్లు రద్దుచేస్తే మనం దివాళా తీస్తాం, అడుక్కుతింటాం, పనులు చెయ్యలేము అని చెప్పడం ఎంత
11-40 a. m. హాస్యాస్పదమో ఆలోచించమని మనవిచేస్తున్నాను. ఇది సరైన వాదనకాదు. మనకు ఇరుసు పొరుగున ఐదెకరాలు మాగాణి లేదా పదెకరాల మెట్టకు భూమి శిస్తు రద్దుచేసిన రాష్ట్ర ప్రభుత్వాలున్నాయి. ఒరిస్సాలో గా భూమి శిస్తును రద్దుచేసారు. అటువంటి దానిని గురించి ఇక్కడ

ఎందుకు తలపెట్టారో నాకు అర్థం కావడంలేదు. రైతుల మీద విపరీతమైన దౌర్జన్యాలు, జలదస్తీలు జరిపిస్తూ రైతులను ఏదోవిధంగా రక్షించే ఆలోచన మా మనస్సులో ఉందని చెబుతూ వేమమాత్రం ప్రజకి ఉంటామనే ధోరణిలో ఉంటున్నది. అని చెప్పే మాటలు అమలు జరుగుతాయనే నమ్మకం లేకుండా ఉంది. రైతులమీద అభిమానం ఉంటే వెంటనే భూమి శిస్తును రద్దుచేసే విషయాన్ని ఈ బడ్జెటు సమావేశాల లోపలనే చెప్పగలిగితే మిమ్మల్ని తప్పకుండా రైతాంగం అభినందిస్తారు. మిమ్మల్నే శాశ్వతంగా అధికారంలో ఉండాలని కోరుతున్నా తప్పులేదు. దానికి ఎవరికి కడుపుమంట కూడా ఉండదు. అది చేయకపోతే, ఈనాడు జరుగుతున్న వ్యత్యాసాలు, డిస్క్రిమినేషను—మాగాణి రైతుకు ఒక ధర్మం మెట్ట రైతుకు మరొక ధర్మం, ఈ రకంగా ఈర్ష్యాలమధ్యలను పెంచి రైతులపై పగ సాధించే ప్రయత్నంవల్ల ప్రయోజనంలేదు. తగిన ప్రాయశ్చిత్తం పిలైనంత త్వరగా జరిగితీరుతుందని మనవిచేస్తున్నాను. దీని పునరాలోచన చేయక తప్పదని మనవిచేస్తున్నాను. పదవ ఆర్థికసంఘంవారి సిఫార్సుల గురించి ఆర్థిక మంత్రిగారు చెబుతూ మన ఆదాయం రెండింతలు పెరిగిందని చెప్పారు వెంటవెంటనే "State share has decreased from 8.16% to 7.698%" అన్నారు. ఒకప్రక్క ఆదాయం రెండింతలు పెరిగిందని చెబుతూ మరొకప్రక్క వాస్తవానికి వచ్చే ఆదాయం తగ్గిందని చెప్పుకోలసిన పరిస్థితి ఎందుకు వచ్చిందో వివరించవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. మన రాష్ట్ర ప్రణాళిక క్రింద రు. 1522 కోట్లు విలువ కలిగిన ప్రణాళికను కేంద్ర ప్రభుత్వానికి పంపినట్లు చెప్పారు దానిలో ఈ సంవత్సరానికి 840 కోట్ల రూపాయలు అనుకున్నది కేంద్ర ప్రభుత్వంవారు రు.305 కోట్లకు తగ్గించారని అంటున్నారు ఈ తగ్గింపుకు గల కారణాలు చెప్పడంలేదు. ఎందుకు తగ్గించవలసి వచ్చిందో వివరాలు తెలియచేయవలసిన అవసరం ఉంది 1978-83 లో పంచవర్ష ప్రణాళిక క్రింద 800 కోట్ల రూపాయలవరకు సిఫారసు చేసినప్పుడు మనం 480 కోట్లకే ప్రణాళిక సబ్‌మిట్ చేయడం జరిగింది. ఈ తగ్గింపుకు గల వివరాలు ఏమిటో తెలియ చేయాలి. పదవ ఆర్థిక సంఘపు సిఫారసులవలన అభివృద్ధి చెందిన, వెనుకబడిన రాష్ట్రాల రిసెన్యూ ఖాతాల మిగులులో వ్యత్యాసాలు ఎర్పడ్డాయి. దీనివల్ల కొన్ని సమస్యలు వచ్చాయని మాకు ఇందులో చెప్పారు. ఆ సమస్యలు ఏవివరించలేదు. అవి దేనికి సంబంధించినవి, వాటి పరిష్కారం గురించి ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నది తెలియచేయాలి. ఆర్థిక పరిస్థితి ఒకవిధంగా గత సంవత్సరంకంటే ఈ సంవత్సరం స్థితి మెరుగైనదని సెలవిచ్చారు. మన ఆదాయం 8.2 శాతం పెరిగింది అన్నారు. 1978 లో వరదలు వచ్చాయి, ఐనా వ్యవసాయ రంగంలో ఉత్పత్తి ఇప్పుడు బాగానే ఉంది అన్నారు. వరి, జొన్న, ఎప్పు ధాన్యాలు పండించిన విస్తీర్ణం అంతకు ముందుకంటే పెరిగింది అన్నారు. పరిశ్రమలలోకూడా ఉత్పత్తి 11.7 శాతం పెరిగింది అన్నారు. కార్మిక పరిస్థితి బాగానే ఉంది అన్నారు. ఈ రోజు టోకు, చిల్లర ధరలలో కొద్దిగా పెరుగుదల కనిపించిందంటూ మొత్తంమీద ధరలు నిలకడగా ఉన్నాయన్నారు. పెరిగింది, తగ్గింది అంటూ ఒక మాటకు మరొక మాటకు సంబంధం లేకుండా చెబుతున్నారు. వీటి పూర్వాపరాలు ఏమిటో మాకు అర్థమయ్యేట్లు చెప్పాలని

కోరుతున్నాను. ఏదో మాటలు చెప్పి అంతా బాగున్నదని అనిపించుకుని తృప్తి పడే ధోరణి తప్ప తగినన్ని వివరాలు లేవని మనవిచేస్తున్నాను. ఉద్యోగ వసతిని గురించి 12.89 కోట్లు రూపాయల ఖర్చుతో 13 కార్యక్రమాలు ప్రారంభించామని అన్నారు. వీటిలో 18 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు దొరుకుతాయని అన్నాను ఏ యే జిల్లాలలో యీ స్కీములు ప్రారంభించారో వివరించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ప్రొఫెషనల్ ఉద్యోగాల కల్పన విషయంలో వచ్చే యేడాదికి రెండు కోట్ల మాత్రమే కేటాయించారు. 18 స్కీముల గురించి అన్ని వివరాలు తెలియచేయవలసిన అవసరం వుంది. మనకు 22 జిల్లాలున్నాయి. 14 స్కీములు మాత్రమే ఎంచుకున్నాము, కేంద్ర ప్రభుత్వం పూర్తిగా యిస్తున్న గ్రాంటుతో 11 జిల్లాలలో పారిశ్రామిక కేంద్రాలు ప్రారంభించారు. అవి ఆచరణలో ఏ స్థితిలో వున్నాయో తిరుపతికల్ పొజిషనుని చాటి కార్యరూపం చాల్చాయో లేదా అనేది తెలియచేయవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. బలహీన వర్గాలకు ఇండ్ల స్థలాలు యివ్వడం, ఇళ్లు కట్టించడం గురించి 11 లక్షల మందికి ఇండ్ల స్థలాలు పంపిణీ చేసారని అన్నారు ఏ యే జిల్లా లో ఎన్ని వేల మందికి ఇచ్చారు, వారిలో హరిజనులు, వెనుకబడిన తరగతులవారు, షెడ్యూల్డు ట్రైబ్స్, ఆర్థికంగా వెనుకబడినవారు ఎవరెవరు ఎంతమంది వున్నారో దయచేసి ఆర్థికమంత్రిగారు వివరాలు వ్వాలని కోరుతున్నాను ఇండ్ల నిర్మాణం గురించి 50 వేల ఇండ్లు సిక్స్ పాయింటాలోను మరొక లక్ష వేల ఇండ్లు వల్లె పాయింటాల లోను కట్టించడానికి పూనుకుంటున్నట్లు ఆ దులో చెప్పారు. ఏ ఏ జిల్లాలలో ఎన్ని ఇండ్లు కట్టించాలనేదానిపై ఏదయినా ప్రపోజలు వుందా, ఉంటే దానిని మాకు అందించాలని కోరుతున్నాను. వ్యయంగా ఇండ్లు కట్టుకోడానికి కూడా సహాయం చేస్తాం, అన్నారు. ఏ వృత్తులవారికి అనుకూలమయ్యే విధంగా ఆ వృత్తులవారు ఇండ్లు కట్టించుకోవచ్చునని కూడా చెప్పారు. దీనివల్ల కొన్ని ఇబ్బందులుంటాయనిపిస్తుంది. వేరు వేరు వృత్తులకు సంబంధించిన వారి ఇండ్లు ఏ విధంగా కట్టుకుంటే సదుపాయంగా ఉంటుందో డిజైన్సు యేర్పాటుచేసి ఆ విధంగా కట్టించే యేర్పాటు చేయాలని వారే కట్టుకోవాలంటే పరిగా ఉండదని నేను అభిప్రాయపడుతున్నాను. సన్నకారు రైతులగురించి ఎస్.ఎఫ్.డి.ఏ. క్రింద చాలా మాటలు చెప్పారు చిన్న రైతులకు లోన్సు పైసలు చేయడంలో బాంకులు అనేక ప్రతిబంధకాలు కల్పిస్తున్నాయి. ఇదివరకు ఇచ్చిన లోన్సు రికవరు కాలేదు కనుక కొత్తగా లోన్సు ఇవ్వము అనేమాట వారు చెబుతున్నారు. సెక్యూరిటీ లేదుగనుక ఇవ్వము అంటున్నాను. రీ సేమెంటు సెక్యూరిటీ గురించి ఆబ్బందులు కలిగిస్తున్నారు. ప్రభుత్వం యేమి చేయగలచుకున్నది స్పష్టం చేయలేదు. ఈ స్కీములపల్ల 80.88 కోట్ల రూపాయలవరకు వరపతి లభించింది, మూడు లక్షల మందికి మేలు చేకూరిందని అన్నారు. జిల్లాలవారిగా వీటికి సంబంధించిన లెక్కలు మాకు కావాలి. సన్నకారు రైతులనుంచి ఏ యే జిల్లాలనుంచి ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఎన్ని దరఖాస్తులకు సహాయం దొరికింది, యింకా ఎన్ని దరఖాస్తులు పెండింగులో ఉన్నాయో అన్ని వివరాలు మాకు యివ్వాలని కోరుతున్నాము.

ఎన్ని గ్రామాలకు ఇచ్చారో లెక్కలు కావాలి. వాటిని ఆర్. టి. సి. ద్వారా నడిపిస్తున్నారో లేక ప్రైవేటు సంస్థలకు రూట్స్ ఇచ్చి నడిపిస్తున్నారా వివరాలు తెలియచేయాలి.

సేద్యపు నీటిపారుదల, మేజర్ ప్రాజక్టు కంటిన్యూ అవుతున్నవి ఉన్నాయి. మాటలు ఎంత మీయగా చెబుతున్నా చిన్న నీటిసంపరుల గూర్చి ఈ ప్రభుత్వం శ్రద్ధ తీసుకొనటంలేదు. బడ్జెటు ప్రతిపాదనల వల్ల ఋజువవుతోంది. మెట్ట ప్రాంతాలలో గాని ఏజన్సీ ప్రాంతాలలోగాని స్వయంపోషక శక్తిని కల్గించే విధంగా చిన్న నీటి వనరులకు ప్రాధాన్యతనిచ్చి ఇవ్వాలని చెబుతున్నారు కాని ఆచరణలో జరగడములేదు. ఈ సంవత్సరమైనా చిన్న నీటివనరుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపించి ఆదనమైన బడ్జెటు ఎలాట్‌మెంటును చూపించి తగిన అవకాశం కల్పించాలని కోరుతున్నాను అలా చేయనిదే అభివృద్ధి ఎంత మాత్రమూ జరుగదు, గ్రామీణ ప్రాంతాలలో బలహీన వర్గాలకు న్యాయము జరగాలంటే చిన్న నీటివనరుల పట్ల ఎక్కువ శ్రద్ధవహించి ప్రయారిటీ ఇవ్వవలసిన అవసరం వుంది.

విద్యుచ్ఛక్తి, ఈ నాడు విద్యుచ్ఛక్తి కార్యక్రమాలను తీసుకుంటున్నారు, మైము ప్రకారం ఎస్టిమేట్సు వేసుకుని అమలులోకి రావడంలేదు. దానివల్ల నిర్మాణపు ఖర్చులు పెరిగిపోతున్నాయి. డబ్బు వుంటే సిబ్బంది లేకనో, సిబ్బంది ఉన్నప్పుడు డబ్బు లేకనో. ఆఖరుకు యంత్రాలను తెప్పించి రైల్వే స్టేషన్సులో, హార్బర్స్‌లో పెలలు, సంవత్సరాల తరబడి పడి ఉండే పరిస్థితుల వల్ల ఈ ప్రాజక్టు విలువ పెరిగిపోతూ ఉంటున్నది. ప్లానింగ్‌లోనే వున్న లోపాలను సవరించవలసిన అవసరం వుంది. హైడ్రో ఎలక్ట్రిసిటి మీద ఆధారపడ్డం అంటే ప్రకృతి ఇష్టానిష్టాల మీద ఆధారపడ్డం అవుతుంది కనుక థర్మల్ స్టేషన్సు ఎక్కువగా అభివృద్ధి చేయాలనే ఆలోచన కేంద్రం నుంచి, రాష్ట్రము వరకు అంగీకరించారు. ఇప్పుడు బెజవాడలో థర్మల్ స్టేషను కార్యక్రమం ప్రారంభమైనది పని జరుగుతోంది. అది మంద కొడిగా జరుగుతోంది. విశాఖపట్టణం ప్రాంతములో థర్మల్ స్టేషను, రాయలసీమ ప్రాంతములో ఏ గుంతకల్లు ప్రాంతంలోనో ఒక థర్మల్ స్టేషను పెట్టడానికి ప్రతిపాదనలు కేంద్రమునకు పంపించి ఈ రెండు థర్మల్ స్టేషన్సు ప్రారంభించడానికి ప్రయత్నం చేయాలి.

పాడి పరిశ్రమ. వని జరగలేదని చెప్పడం కాదు. జరుగుతోంది, కాని అన్ని ప్రాంతాలకు సమానమైన వ్యాయాన్ని కల్గించే దృష్టితో జరగలేదని చెప్పక తప్పదు. శ్రీకాకుళం జిల్లాలో పాడి పరిశ్రమ, పశుపోషణ హీనతిహీనమైన స్థితిలో వున్నాయి. దానిని నార్త్ ఈస్ట్ ప్రాంటియర్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గా పరిగణించి శ్రద్ధ తీసుకోవాలి. ఇది మంది మంత్రులు ఉన్నారు. ఏ ఒక్క మంత్రికి దానిపైన శ్రద్ధలేదు. శ్రీకాకుళం, రాయలసీమ వంటి వెనుకబడిన ప్రాంతాలకు ప్రాధాన్యత ఇచ్చి కొత్త స్కీములు ప్రారంభించాలని మనవిచేస్తున్నాను.

12-00 Noon

ఈ పరిశ్రమల గురించి చెప్పాలంటే గవర్నమెంటు కంపెనీలు స్టాట్యూటరీ కార్పొరేషన్స్ మన రాష్ట్రంలో వున్నాయి. కంపెనీలు 28, సబ్సిడరీస్ 19 స్టాట్యూటరీ కార్పొరేషన్స్ 4, ఇతర కంపెనీలు 5, మొత్తం 45 వున్నాయి. ఈ

గాక గవర్నమెంటు స్పాన్సర్డ్ కార్పొరేషన్స్ 28 వున్నాయి. ఈవిధంగా మన రాష్ట్రంలో 78 వరకూ వున్నాయి వీటిలో ప్రజల సొమ్ము పెట్టుబడిగా పెట్టి కంపెనీయాక్టు క్రింద రిజిస్టరు చేశారు. కాని వాటి ఎక్కౌంట్స్ చూచే అధికారం శాసనసభకు లేదు. వాటి మంచి చెడ్డలను పరిశీలించే అవకాశం మనకు ఇవ్వటం లేదు. దానిని మార్పు చేయాలని క్రింపటిసారి మేము కోరాము. అలా ఎక్కౌంట్స్ పరిశీలించి మంచి చెడ్డలు చూచే అధికారం శాసనసభకు వుండాలని చాలా కాలం నుండి ప్రతిపక్షం ఆందోళన చేస్తున్నది. ప్రభుత్వం దాని గురించి పట్టించుకోవటమే లేదు. మన రాష్ట్రంలో.

The Singareni Collieries Company Ltd.
The Nizam Sugar Factory Limited.
The Hyderabad Chemicals and Fertilizers Limited.
Republic Forge Company Limited.
Andhra Pradesh Industrial Development Corporation Limited.
Andhra Pradesh Mining Corporation Ltd.
Andhra Pradesh Small Scale Industrial Development Corporation Ltd.
Andhra Pradesh State Trading Corporation Limited.
Andhra Pradesh State Police Housing Corporation Limited.
Andhra Pradesh State Construction Limited.
Andhra Pradesh Industrial Infrastructure Corporation Limited.
Leather Industries Development Corporation of Andhra Pradesh Ltd.
Andhra Pradesh Dairy Development Corporation Limited.
Andhra Pradesh State Irrigation Development Corporation Limited.
Andhra Pradesh State Civil Supplies Corporation Limited.
Andhra Pradesh State Textile Development Corporation Limited.
Andhra Pradesh Forest Development Corporation Limited.
Andhra Pradesh State Film Development Corporation Limited.
The Hyderabad Allwyn Metal Works Ltd
Andhra Pradesh State Seeds Development Corporation Ltd.
Andhra Pradesh State Agro Industries Corporation Limited.
Andhra Pradesh Fisheries Corporation Limited.
Andhra Pradesh State Meat and Poultry Development Corporation (pvt) Ltd.

Andhra Pradesh Civil Supplies Corporation, Hyderabad.
Andhra Pradesh State Road Transport Corporation, Hyderabad
Andhra Pradesh State Financial Corporation, Hyderabad.
Andhra Pradesh Ware-Housing Corporation, Hyderabad.
Andhra Pradesh State Scheduled Caste Co-operative Finance Corporation, Hyderabad.
Andhra Pradesh Women Co-operative Finance Corporation, Hyderabad.
Andhra Pradesh Forest Development Corporation, Hyderabad.
Andhra Pradesh State Girijan Co-operative Corporation, Visakhapatatnam.
Andhra Pradesh Backward Class Co-operative Finance Corporation Hyderabad
Harijan Development Corporation.

Andhra Pradesh and Tourism Development Corporation..etc.

ఇలా మొత్తం 78 వున్నాయి వీటి వ్యవహారాల గురించి ఎలా ఖర్చవుతోందనేవి పరిశీలించే అధికారము మనకు లేదు. ఇండోనిప్పన్ విషయంలో ఎప్పటి నుండో ఆందోళన జరుగుతున్నది గవర్నమెంటు తరపున వున్న ఫ్యాక్టరీలను ప్రైవేటు కంపెనీలకు యిచ్చి కొత్తవిస్థాపించి దేశంలో ఆర్థికాభివృద్ధి సాగిస్తామన్న పాలసీని క్రిందటి ముఖ్యమంత్రి చెప్పారు. దానిపై తిరిగి అడిగినప్పుడు కోపార్టనర్‌గా కొలాబరేషన్ క్రింద ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు రిలయబుల్ వార్త నాకు తెలిసింది కోపార్టనర్ అని చెప్పి, కొలాబరేషన్ అని చెప్పి ఎందుకు వక్కర్తోవ పట్టిస్తారని అడుగుతున్నాను ఇంతకాలం నష్టము వస్తే ఎందుకు వచ్చిందో పరిశీలించాలి దానికి బాధ్యులైన వారిపై చర్య తీసుకోవాలి. దోమలు వున్నాయని వున్న ఇల్లు తగులపెట్టి కొత్త ఇల్లు కట్టుకొంటాను అన్న ఆలోచన సరైనది కాదు. అందువల్ల ఇండోనిప్పన్ విషయంలో మంత్రిగారు స్పష్టమైన ప్రకటన చేయాలని కోరుతున్నాను ఇంతకాలం పెట్టుబడి పెట్టి కష్టనష్టాలకు ఓర్చి అభివృద్ధి లోనికి తెచ్చిన సంస్థను ఇప్పుడు ఏవో కారణాలుచెప్పి మరొకరికి అప్పగించడం దేశానికి, ప్రజలకు అపకారం చేసినట్లు అవుతుందని మనవిచేస్తున్నాను ఆంధ్రప్రదేశ్ స్కూటర్ కంపెనీలో నిరుద్యోగులకు రెండు నెలల శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు కాని ఆ వివరాలు ఏమిటో తెల్పలేదు. ఏ ఏ జిల్లాల నుండి ఎంతమందిని తీసుకోవటానికి అవకాశం వుందో తెలియచేయాలి ఆ వివరాలు తెలియచేయాలి.11 జిల్లాలలో పరిశ్రమ కేంద్రాలు పెట్టడం జరిగిందని, ఈ ఏడాది మిగిలిన 11 జిల్లాలలో పెడతామని అంటున్నారు. కేంద్రప్రభుత్వం యొక్క ప్రత్యేక సహాయంతో నడుపుతున్న ఈ కార్యక్రమము ఏ రూపంలో, ఏవిధంగా స్కీము తయారు చేశారో తెల్పాలి గవర్నమెంటు తన పాలసీని మార్చుకోవలసివుంది. నిరుద్యోగ సమస్య పరిష్కారం కావాలంటే తప్పని సరిగా పరిశ్రమల అభివృద్ధి జరగాలి. ఈనాడు ఎంప్లాయిమెంట్ ఎక్స్‌చేంజిలో రిజిస్టరు చేసుకొన్న వారి కంటే వాలుగు రెట్లు మంది రిజిస్టరు చేసుకోకుండా గారిమాలలో వున్నారు మీకు నమ్మకం లేకపోతే సర్వే జరిపించండి. ఈనాడు భారీ పరిశ్రమలకే కాకుండా, మధ్య చిన్న, కుటీర పరిశ్రమలకు ఆన్ని విధాల సహాయం చేస్తామని, రాయితీలు కల్పిస్తామని కేంద్రప్రభుత్వం పదే పదే ప్రకటిస్తున్నది. దానికి తగిన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూపొందించాలి. ఏ జిల్లాలో ఏ పరిశ్రమ పెడితే లాభదాయకంగా వుంటుందో, ఏ పరిశ్రమకు ఎంత పెట్టుబడి వుండాలో అనే వివరాలన్నీ డిపార్టుమెంటు వద్ద వుండాలి ఉద్యోగులు అవిధంగా వివరాలు తయారు చేయాలి. కావాలంటే అలా తయారు చేసిన అధికారులకు రిపోర్టుయివ్వండి మాకు అభ్యంతరంలేదు. అలా ఏ జిల్లాలో ఏ పరిశ్రమకు అవకాశం వుంది, ఎంత పెట్టుబడి పెట్టాలి ఏ ఏ సదుపాయాలు కలుగచేయాలి అనే వివరాలు అధికారులు తమంతట తామే పూర్తి చేసి దగ్గర పెట్టుకొంటే మన రాష్ట్రం త్వరగా అభివృద్ధి చెందుతుంది. ఈనాడు జుడిషియల్ ఎస్టేట్స్‌లో వున్న అవే ఇండస్ట్రీలు దివాళా తీయడం మనము చూస్తున్నాము. బ్యాంక్ వర్డు పరియాలలో డెవలప్‌మెంట్

కింద కొన్ని ఇన్సెంటివ్స్ యిచ్చి అప్పులు ఇప్పించిన వాటికే అప్పు తీర్చలేక జప్తుకు వచ్చిన సందర్భాలు వున్నాయి. ఇటువంటి పరిస్థితి లేకుండా ప్రభుత్వం అన్ని విధాల ఆన్ని దృక్కోణాలనుండి సమస్యలు పరిశీలించి దానికి రూపం యిచ్చే కార్యక్రమం తయారు చేసేదానికి ప్రత్యేకమైన కృషి తీసుకోవలసిన అవసరముంది. అప్పుడు తప్పకుండా రాష్ట్రములో పరిశ్రమల అభివృద్ధి కార్యక్రమము త్వరగా జరగడానికి నిరుద్యోగ 12-10 p. m. సమస్య నివారించడానికి అవకాశముంటుంది ఈరకమైన స్కీములు చెప్పకుండా ఆచరణలో చిత్తశుద్ధితో పని చేయగల వాతావరణాన్ని తయారు చేయాలి.

ఇక విద్యను గురించి చెప్పాలంటే మన రాజ్యాంగ చట్టములో ఆ సూత్రం మారలేదు. పది సంవత్సరాలలో చదువురానివాడు యీ సమాజములో వుండకుండా చేస్తామన్నారు. కాని గత లెక్కలు చూస్తే 88 పర్సంటు కంటే పెరగ లేదు. ప్రాథమిక విద్యావిధానంలో ఎంత మెరుగుదల వున్నామో ప్రత్యేకంగా చెప్పవలసిన పనిలేదు. మొత్తం మీద ప్రాథమికవిద్యగురించి చిన్న చూపు చూస్తున్నారు మంత్రులు గ్రామాలకు వెడుతున్నారు, వారుకూడ చూస్తున్నారు, డిక్లరేషన్లు ఇస్తున్నారంటే తప్పకుండా పాఠశాలు క్రమంగా అటెండెన్సు రిజిస్టరు చూపించి సంతకం తీసుకోవడం జరుగుతున్నది తప్ప విద్య క్రమంగా జరగడం లేదని అందరకు తెలుసు, దానిని చక్కబరచడానికి ఏమి చర్యలు తీసుకున్నారు? ఏమీ కనబడడం లేదు. ముఖ్యమంత్రి గారు క్రొత్తగా ఒకమాట చెబుతున్నారు. ఒకసంస్థను ఏర్పాటుచేసాను ఐనాదానివల్ల అదవ గావచ్చే సంవత్సరానికి ప్రాథమిక విద్యా విధానములో గుణాత్మకమైన మార్పు తీసుకు రావాలనీ, శక్తివంతంగా వుండేట్లు చేయాలని ప్రభుత్వం భావించింది. పిల్లలు అన్ని విధాలా వికాసం పొందడానికి యిది మనకి వస్తుంది. దీనికోసం యీ యేడు ప్రభుత్వం అభ్యుదయ ప్రాథమిక విద్యా సంస్థను ఏర్పాటు చేసింది. 1979 జనవరి 1వ తేదీ నుండి 709 పాఠశాలలు యీ సంస్థకు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తరువు జారీ చేసింది అన్నారు. అయితే యీ 709 పాఠశాలు ఏ ఏ జిల్లాలో ఎన్ని పాఠశాలలలో నెలవిచ్చాలి. ఈ ప్రతిపాదన ఆచరణలో వలసిందే. దానికి హర్షిస్తున్నాం. పిల్లంది విషయములో వివరణ లేదు. కావలసిన ఉపాధ్యాయుల నియామకము ఏర్పాటు కొరకు ప్రత్యేక కార్యక్రమాలు ప్రారంభిస్తున్నామంటున్నారు. ఇంకొకటి చెప్పాలి. ప్రాథమిక విద్యలో హరిజనులకు ఒకటవ తరగతి నుండి స్కాలర్‌షిప్స్ యివ్వడానికి అంగీకరించారు. ఇతర బలహీన వర్గాల వారికి ఈ అవకాశం యివ్వటానికి ఎందుకు యివ్వడం లేదు. అందరికి సమానమైన అవకాశాలతో శాసనాన్ని, సమాజాన్ని నిర్మాణం చేయాలన్నప్పుడు అందరికి సమానావకాశాలు యివ్వాలని అంగీకరిస్తూ రెండవ ప్రశ్నకు జవాబు చెప్పారు కాని ఒకటవ తరగతి నుండి స్కాలర్‌షిప్స్ అవకాశం ఎందుకు విస్తరించ లేదు? దీనివల్ల మీరు తలపెట్టిన సామాజిక ధృక్పథం, విద్యా విధానం వున్నాయని సంకల్పించాలి, నీతి ధర్మం పెంపొందించాలంటే ఆలోచన ఎంతవరకు అమలు జరుగుతుంది దీనివల్ల న్యాయం జరుగుతుందా? అంతవల్ల యీ విషయములో తప్పకుండా శ్రద్ధ వహించాలి. స్వాతంత్ర్యం వచ్చి 31 సంవత్సరాలలోనూ వున్నాము. పది సంవత్సరాలలో అంటే రాజ్యాంగ పరమైన చట్టములో చదువురాని వాడిని లేకుండా చేస్తామని రాజ్యాంగ చట్టముతో చేసిన ప్రమాణం, యిచ్చిన

వాటి భగ్నం అయిపోయాయి. ఇకనైనా మైమరచిపోండు పెట్టుకొని ఒక కార్య క్రమం రూపొందించవలసిన అవసరముంది. దాని గురించి ప్రభుత్వము ఆలోచించాలి

పట్టణ అభివృద్ధి సంస్థలను హైదరాబాదు, విజయవాడ విశాఖపట్టణం లాంటి వాటికి పెట్టారు. మిగతా పట్టణాలకు ఎప్పుడు అవకాశం కల్పిస్తారు? ఛేజ్డ్ ప్రోగ్రాం పరికారం ముందు వేసవారు బాగుపడేట్లు చూడాలి. చిన్నవారికి దారి చూపాలనే ధర్మం విస్మరించడం సరైనది కాదు. మిగతా పట్టణాల గురించి ఆలోచించాలి. ఎప్పటికప్పుడు పట్టణాలు జనముతో క్రిక్కిరిసి పోతున్నాయి. అనేక మంది ప్రజలు తాలూకాలకు చేరుకుంటున్నారు. అక్కడ యిండ్లు కట్టడములో ప్లాను పద్ధతి లేకుండా కట్టడం వల్ల కొత్త సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి వాటికి తగిన అవకాశం కల్పించాలి.

పరిపాలన వ్యవహారాల్లో ప్రమాణాలు పెంచడములో కేంద్ర ప్రభుత్వం సహాయం యిందులో వుందని చెబుతున్నారు. వచ్చే ఏడాది 8 కోట్ల లీటరులు చేశామన్నారు. ఈ సంవత్సరం ఎంతవరకు అవకాశం యిస్తువ్నారు పరిపాలనా సౌష్ఠవం పెరగడానికి ఏ విధమైన ఖర్చు జరిగితే ఏ విధమైనటువంటి సౌష్ఠవం వస్తుందనేది ఆర్థిక మంత్రి గారు చెప్పాలి.

స్వాతంత్ర్య యోధుల పింఛను విషయం చెప్పారు. కేంద్ర ప్రభుత్వపు స్కీము క్రిందికి రానివారికి యీ పథకం వర్తిస్తుందని చెప్పారు. దానికి సంతోషం అయితే ఆ సరర్సు విద్దల వుద్యోగాల, ఉపాధి కల్పన విషయంలో ప్రయారిటీ యిచ్చే విషయం ఎందుకు ఆలోచించకూడదు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పొలిటికల్ పథరర్సు అనేక మంది ప్రజా సేవలో పరపతి సంపాదించుకున్న వారు వున్నారు. ఇంకా అనేక మంది నిజంగా స్వాతంత్ర్య పోరాటములో నిస్వార్థంగా సేవ చేసి తమ ఆస్తులను ప్రాణాలను పోగొట్టుకున్న వారి కుటుంబాలు అడుక్కుతినే పరిస్థితిలో వున్నాయి. మీరు సహాయం చేయడానికి ముందుకు వచ్చినందుకు సంతోషమే. ఎప్పుడు ఎవరికి హార్ట్ ఎటాక్ వస్తుందో తెలియని పరిస్థితిలో వున్నాం వారి కుటుంబాలకు స్థిరంగా జీవనోపాధి కల్పించే దానికి వీలుగా చదువు సంధ్యలు వుద్యోగ వసతులు వృత్తులతో తగినటువంటి ప్రయారిటీ యిచ్చి దానికి ప్రభుత్వం ఆలోచన చేయాలి.

ప్రైవేటు పంథలకు గ్రాంట్లు యిస్తున్నారు. ప్రాథమిక విద్యను ప్రోత్సహించడానికి పత్తడే పంథ కిందకు యిచ్చి అన్ని వచ్చేట్లు ప్రభుత్వం ఆలోచన చేస్తుందా? లేదా? దీనిని యింకా పెంపొందించడం మంచిది. దానికి ప్రత్యేక రక్షణ కల్పించాలి. దానిలో రాజకీయాలు లేకుండా చూడాలి.

ఈ పంచాయతీరాజ్ ఎన్నికల గురించి 8 కోట్లు కేటాయించారు. ఎందుకు కేటాయించారు? మూడు దశలలో ఎన్నికలు జరుపవలసిన అవసరం ఎందుకు వచ్చింది? పంచాయతీ ఎన్నికలలో గ్రామ పంచాయతీకి పక్షపాతమంగా పార్టీ రహిత యిచ్చి దాని ఉనికి, దాని నిర్మాణం పరిపూర్ణంగా పటిష్టమంతం చేసి దాని

మీద పంచాయతీరాజ్ సౌధాన్ని నిర్మించాలని గాంధీ గారి దగ్గర నుండి పెద్దలందరు ఒప్పుకున్న విషయం. పటిష్టమైనటువంటి గ్రామ పంచాయతీ వ్యవస్థ ఉన్నటువంటి సమాజములో వ్యాయం రాదు. అటువంటి దానిని డీ-కే పంచాయితీరాజ్ నిర్మాణములో బ్లాకు లెవలు, జిల్లా లెవలు అని ఒకరాజకీయ వంబ ధం లేకుండా తెగ తెంపులు చేసి ఐసొలేట్ చేయడం జరిగింది. ఎన్నికలలో కొత్త పద్ధతి పెట్టారు. ఎవరైనా వింటే ఏమీ అనుకోరా! ముందు సమితి గ్రామ డెంటుకు ఎలక్షన్లు జరుపుతారట. తరువాత జిల్లా పరిషత్తు, యిదేదో త్రిశంకు స్వర్గంలాగా పెట్టారు. సెకండు ఫేజ్‌ను తీసుకువచ్చి ముందు పెట్టారు, తరువాత థర్డ్ ఫేజ్ జిల్లా పరిషత్తు, అక్కడి నుండి మళ్ళి వెనక్కు తిరిగి గ్రామ పంచాయతీ ఎన్నికలు చేస్తామని ఆలోచన చేసి 8 కోట్లు దండుక పెడుతున్నారు. ఎందుకు? నిజంగా పంచాయతీరాజ్ పిట్టం మీద విశ్వాసం వుంటే గ్రామ పంచాయతీకి మొదలు జరపండి. పార్టీ టికెట్లు మీద జరుపాలని యిష్టం లేకపోతే మానివేయండి. గ్రామ పంచాయతీలలో పార్టీ లేకుండా పార్టీ రహితంగా జరిపించండి. దానికేమీ అభ్యంతరం లేదు కాని గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడవ దశలు, వెనుకకు పెట్టి మధ్యలో మీదకు పెళ్ళి దిగువ పాఠశాలలోకానికి తెస్తామంటే వద్దని కాగుండలేదు. ఇండియాలో రాజకీయం లేదని చెప్పకుంటే ఆత్మసంతృప్తికి, మీ దగ్గర ఉన్నవాళ్ళను మభ్యపెట్టడానికి చెప్పాలికాని లోకంలో ఎవరూ నమ్మరని 12-20 p.m.
మనవిచేస్తున్నాను. అందరూ నవ్వుతారు ఈ ఎన్నికలలో రాజకీయాలు లేకుండా పవిత్రులుగా మేముచేస్తాము అంటే ఈపవిత్రత లోకానికంతటికి తెలుసు. ఇది తప్పుడు వద్దని, ఇది ఎవరు సహించడానికి వీలులేదు. ఇష్టమైనా పంచాయతీరాజ్‌లో ప్రధానంగా, పునాదిగా ఉన్న గ్రామ పంచాయతీ ఎన్నికలు లేకుండా జరిపే వ్యవహారం మన్ను. అశ్లీలంగా యాభైనా ఈ ఎన్నికలకు 8 కోట్ల రూపాయలు మీరు తగలపెట్టవలసిన అవసరం ఎందుకు ఉందని అడుగుతున్నాను. ఈ డబ్బును గ్రామ పంచాయతీలలో మంచినీటి పథకాలకు ఖర్చు పెట్టండి. మారు 3 పార్టీలు ఎన్నికలు జరిపి 8 కోట్ల రూపాయలు తగలపెట్టడం తప్పు అని మనవిచేస్తున్నాను. మీరు గ్రామ పంచాయతీలను, సమితులను ఒకే సారి ఎలక్షనులు పెట్టండి. జిల్లా పరిషత్‌లకు ఇంజక్షన్లు ఎలక్షను కాబట్టి పెద్ద బాధపడవలసిన అవసరం లేదని మీరంటే నాకు అభ్యంతరం లేదు. కాని గ్రామ పంచాయతీల ఎన్నికలు జరుపకుండా సమితి ఎన్నికలు జరిపి పంకుచితమైన పార్టీ రాజకీయాలను. ధృక్పథాలను పునఃపరిశీలనకు మార్చుకోవాలని వినయ పూర్వకంగా మనవిచేస్తున్నాను. జీతాల సవరణ సంఘం గురించి రెండు విషయాలు చెప్పవలసి ఉంది. ఇది ప్రతి సంవత్సరం స్వరాజ్యం వచ్చిన దగ్గరనుంచి జరుగుతున్నది. ప్రతి సంవత్సరం జరుగవలసిన అవసరం లేకుండా ఒక ఫార్ములాను మీరు ఫార్మ్యులేట్ చేయలేరా? ఈనాడు ఉన్నటువంటి ఇండెక్సుమార్పు వీ వీ తరగతులకు జీతాలు ఎలాగుండాలని ఒక ఫార్ములా పెట్టుకుంటే దాని ప్రకారంగా ధరలు పెరిగినప్పుడు ఆ పర్సంటేజీ జీతాలలో, భత్యాలలో పెరిగే వద్దని, ఫార్ములా ఎందుకు రూపొందించకూడదు? ప్రతి సంవత్సరం ఉద్యోగస్థులు మెమోలు పెట్టుకొని, వత్తులు పెట్టుకొని రాయబారాలు చేసుకొని మీచేత అనిపించుకుని, అమమాశాలు పొందినప్పుడల్లా ప్రభుత్వానికి చేతకాదని, తరతరాల నుంచి

ఉమాపణలు చెప్పుకొని సరిదిద్దుకునే దౌర్భాగ్యపు పద్ధతిని మీరు ఎందుకు సవరించుకోరని మనవిచేస్తున్నాను. దీనిని గురించి ఒక శాశ్వతమైన పరిష్కారం చేయడానికి ఒక ఫార్ములాను తయారుచేసే ఆలోచన ప్రభుత్వం చేయడం మంచిదని మనవిచేస్తున్నాను.

స్టీల్ ప్లాంటు గురించి ఒక మాట చెప్పారు. విశాఖపట్టణం స్టీలు ప్లాంటు త్వరగా రావడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు, అది బాగానే ఉంది. కృషి చేయలేదని నేను చెప్పడం కాదు. క్రిందటిసారి నేను ఢిల్లీ వెళ్ళినప్పుడు ప్రధానమంత్రిగారితో మాట్లాడితే ఫిబ్రవరి 8వ తేదీన ఒక ఉత్తరం వచ్చింది.

Please refer to your letter 29th January 79 regarding the steel plant I underrtand that the proposal regarding the steel plant at Visakhapatnam is actually under consideration and shortly the matter will come up before the public investment board

అని ఉంది క్రిందటిసారి స్టీలు మినిస్టరుగారు ఆంధ్ర ప్రదేశ్ వచ్చినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా జరుగవలసిన సౌకర్యాలు-నీటి సరఫరా, ఎలక్ట్రిసిటీ సరఫరా స్కీములను తయారు చేస్తే వీలైనంతవరకు రష్యా ఫైనాన్షియల్ సహాయంతో తలపెట్టినటువంటి స్కీము త్వరగా ఫైనలైజుచేసి ఏప్రిల్‌లో కనస్ట్రక్షను వర్కు మొదలు అయ్యేట్లు చూస్తామని చెప్పారు. అందువల్ల ప్రభుత్వం వెంటనే నీటి సరఫరా కార్యక్రమం గురించి కొన్ని చర్యలు తీసుకున్న మాట వాస్తవమే. ఎలక్ట్రిసిటీ సరఫరా విషయం గురించి చర్యలు తీసుకున్నామని అన్నారు. ఆవిషయం ఏస్టేజి వరకు వచ్చాయో చెప్పలేదు. ఇది మనం త్వరగా పూర్తిచేసి కేంద్ర ప్రభుత్వంమీద ఒత్తిడి తెచ్చి ఏప్రిల్‌లో స్టీలు ప్లాంటు కనస్ట్రక్షను వర్కు పూర్తి అయ్యేట్లు చూడాలని మనవిచేస్తున్నాను.

ప్రభుత్వంయొక్క సాధారణ పరిపాలనా విధానం గురించి ఎన్నిసార్లు చెప్పినా మార్పులేదు. కనీసం శాసన సభ్యులు ఇచ్చిన ఉత్తరాలకు మన మంత్రులు ఇచ్చే సమాధానాలు చాలా అవమానకరంగా ఉన్నాయని మనవిచేస్తున్నాను. శాసన సభ్యులు ఇచ్చిన ఉత్తరాలకు పి.ఎల దగ్గరనుంచి ఎకనాలెడ్జిమెంటు వస్తుంది. కొంతమంది మంత్రులే సంతకాలు పెట్టి ఎకనాలెడ్జిమెంటు చేస్తున్నారు. ఎకనాలెడ్జిమెంటువరకు కొంతమంది మంత్రులు స్వయంగా సంతకాలు ఉన్నాయి, కొంతమంది పి.ఎలు సంతకాలు పెట్టి ఇస్తున్నారు. ఆ సబ్జెక్టుకు సంబంధించిన వారిన్నుంచి సమాధానం త్వరగా రాదు. ఒక సంవత్సరానికి, రెండు మాసాలకు, మూడు మాసాలకు వస్తాయి. కొన్ని డిపార్టుమెంటువారు ఇస్తున్నారు. డి.ఎస్.ఎస్., లేకపోతే ఆ డిపార్టుమెంటుకు సంబంధించిన డైరెక్టరు, డిప్యూటి డైరక్టరు మా మంత్రిగారికి ప్రవాసి ఫలానా విషయాల్లో మేము పరిశీలించాము, మీరు చెప్పింది తప్పు అని ప్రవాసి షందర్శాలు కూడా ఉన్నాయి. మీరు చెప్పింది పరిశీలించాము, ఇంకా పరిష్కారం కాలేదని కూడా మన్నాయి. కేంద్రంలో ఒక మంత్రికి ఎవరైనా ఒక ఉత్తరం వ్రాస్తే ఆ విషయానికి సమాధానం ఆ మంత్రిగారి సంతకంతో వస్తుంది. ఇక్కడ ఈ మంత్రులకు తీరుబడి లేదా ? ఆ సమస్యమీద మీకు ఎవరైనా శ్రద్ధ ఉందా, దృష్టి ఉందా ? ఉంటే మీరు ఆలాగ చేయడం తప్పు కాదా ?

ఈ విషయం మీరు ఎందుకు ఆలోచించరు?

జిల్లా లెవెల్‌లో ఒక కంప్లయింటు సెల్ అని పెట్టారు. ఆ సెల్లు ఉన్నా కాగితం బయటకు రాకపోవడం లేదు, దానికి టైం లిమిట్ లేదు ఆ సెల్ సెల్‌లో పడిపోతున్నది. జెయిల్‌లో ఉన్న సెల్సు మాదిరిగా ఈ సెల్సు పని చేస్తున్నాయి దానికి సరైన సమాధానం, అవునో, కాదో ఆ పిటిషనర్ చారుకు ఇంత టైములో ఇవ్వాలని లేదు పోతే ఇబ్బంది అవుతుంది ఈ విషయం గురించి చాలా మందితో నేను మాట్లాడాను. దానికి టైం లిమిట్ పెట్టి మీ రిపోర్టు కాల్ ఫర్ చేయాలని ఉద్దరు, ముగ్గురు మంత్రులకు కూడా చెప్పుకోవడం జరిగి ది. ఎంక్వయిర్ అండ్ రిపోర్టు అనో, మార్క్సిస్ట్ సో అండ్ సో అనో ఆ పిటిషనులమీద వాస్తే రాష్ట్ర స్థాయిలో సెక్రటేరియట్‌లో ఉన్న అధికారి స్టేట్ హెడ్ కు, ఆస్టేట్ హెడ్ జిల్లా హెడ్‌కు, ఆ హెడ్ డివిజనల్ హెడ్‌కు డివిజనల్ హెడ్ తాలూకా లెవెల్ కు పంపుతారు అచ్చట నుంచి తహశీల్దారు రెవిన్యూ ఇన్‌స్పెక్టరుకు, గ్రామ మునుబుకు భోగట్టాకు ఆ కాగితం వెళ్ళ వచ్చేవ్వటికి పంచవర్ష ప్రణాళిక పూర్తి అవుతుంది. అది ఎవరి దగ్గరకు వెళ్లాలో అక్కడికి వెళ్లేవ్వటికి విపరీతమైన అలస్యం జరుగుతుంది. ఎవరి నుంచి ఆఇన్ఫర్మేషన్ ఇవ్వాలో వారికే సరాసరి, ఆకాగితం పంపించాలి. దానికి రూల్సు మార్చండి. బహిరంగ సభలలో చెప్పిన మా మాటే జి. ఓ. అని ముఖ్య మంత్రిగారు చెప్పారు. ఇటువంట మాటలు చాలా విన్నామని జి.ఎ.డి. వారు చెబుతున్నారు మాటలతో కోటలు కట్టలేమని అంటున్నారు. మీరు చెప్పిన స్టేట్ మెంటు ప్రకారంగా ఒక జి ఓ, వచ్చిందని ఎవరైనా చెప్పగలరా? అది జరుగదు, జరిగి పోతుందని అనుకుంటే పొరపాటు, దానికి ఒక ప్రొసీజరు ఉంది. ఆ ప్రొసీజరుకు రూల్స్ ఉన్నాయి. తెల్ల కాగితాలమీద సంతకాలతో ఉన్నాయి. అవి మార్చండి, మార్చండా మనము జరుగవు. కాబట్టి ఆ రూల్సును మార్చండి. స్టేట్ లెవెల్‌లో కాని జిల్లా లెవెల్‌లో కాని ఒక సమాధానం కావలసివస్తే సరాసరిగా మంత్రిగారి పి. ఎస్ ఆక్కడికి రిపోర్టుకోసం కాకీదు పంపించి దాని కాపీలు కవరెండు అధారిటీకి ఇవ్వడంలో పొరపాటు జరగదు. దాని వల్ల పై అధికారులకు ఏమి జరుగుతున్నదో తెలియకుండా పోతుందని భయపడ వలసిన అవసరం ఉండదని మనవిచేస్తున్నాను. పార్ల మెంటులో ముం ప్రశ్నలు వేస్తే వారం రోజులలో సమాధానాలు వస్తున్నాయి. పార్ల మెంటుకు మొత్తం దేశానికి సంబంధించిన ప్రశ్నలకు సమాచారం తెప్పిస్తూ ఉంటే మన రాష్ట్రంలో నెల రోజులకు కూడా సమాధానాలు లేకుండా పోతున్నాయి. కొన్ని ప్రశ్నలకు మాకు రిపోర్టు రాలేదని అంటున్నారు, కొంతమందికి సమాధానం వచ్చినా మా దగ్గర ఉన్న భోగట్టా ఇది అని బాధ్యత లేనట్లుగా మంత్రులు మాట్లాడుతున్నారు. ఆ ప్రశ్నకు సంబంధించిన సరైన సమాధానం తెప్పించుకోవలసిన బాధ్యత మంత్రి గారిమీద ఉందా లేదా? ఆ భోగట్టా ఇంతకాలంలో వచ్చి తీరాలని ఈ ప్రభుత్వం నిర్వహిస్తున్నవారు చేయలేరా? దానికి తగిన శ్రద్ధ, దృక్పథం ఉండాలి. అప్పుడు ప్రభుత్వం పరిపాలన బాగా సాగుతున్నదని ప్రజలు అనుకుంటారు. మనకోసం తెల్ల చొక్కాలు వారు విహారములు కాకూడదు. విహారములు లేకుండా మనము బతకడం లేదు. ఇటువంటి అసహ్య పరిస్థితి చక్కదిద్దడానికి అవసరమైతే ముఖ్యమంత్రిగారు ముఖ్యమంత్రిగారితో సంప్రదించి రూల్సు అండ్ రెగ్యులేషన్సు

మార్చాలని మనవిచేస్తున్నాను. మంత్రిగారు ఎస్ అంటే సెక్రటరీగారు నో అన్న సందర్భాలు ఉన్నాయి. రూల్సు ప్రకారం ఆయన నో అంటున్నారు. అటువంటి రూల్సును మీరు మార్చడానికి ఎందుకు ప్రయత్నం చేయరు? వెంగళరావుగారు రెవిన్యూ బోర్డును తీసివేసామని అన్నారు.

ఆ బోర్డెఅని బ్లాకు బోర్డులో వ్రాశారు అక్షరాలు. ఆబోర్డు తీసివేసిన మాట నిజమే. కాని పద్ధతి ఏమైనా మారిందా? ఏ విషయంలోనైనా? మారింది ముఖ్యమంత్రిగారు గాని, రెవిన్యూ మంత్రిగారు గాని, ఆర్థిక మంత్రిగారుగాని చెప్పగలరా? బోర్డు మెంబర్సు ఆని లేకపోయినా కమిషనర్స్ అని వారే ఉన్నారు. వారందరూ హైదరాబాదులోనే ఉన్నారు అదే పద్ధతి నడుస్తున్నది. పద్ధతిలో ఎక్కడా ఏమీ మార్పు లేదు. రివెన్యూ బోర్డు పోయింది రివెన్యూ కమిషనర్స్ వచ్చారు, పాత సారా కొత్త సీసాలో పెట్టారు. అంతే తప్ప ఇందులో మార్పు ఏమీ ఉందో నాకు అర్థము కాదు. ఈ విధంగా మాయగారడీతో మాటల గారడీతో మేము కొత్త పద్ధతి తెచ్చాము కొత్త పద్ధతి అవలంబిస్తూన్నాము ప్రజలకు అభ్యున్నతి చూపిస్తున్నాము అనే ఈ మాయ గారడీ చేసే పద్ధతి మాత్రం మరచిపొండి. మీరు దయచేసి సభ్యుల ఉత్తరాలకి సమాధానాలు పంపించండి. సభ్యులకే సమాధానాలు దిక్కులేకపోతే ప్రజ కు మీరు ఏమి సమాధానాలు ఇస్తారు? ప్రజలకు మీరు కంప్లయింటు పెల్ పెట్టారు. కాని దానిమీద కూడా ఏ అయినటువంటి కృషి జరుగలేదు. దీనికి ఒక సైము బౌండు పెట్టుకొని అవసరమైతే ఒక కమిటీని వేసి మీ రూల్సు పద్ధతిని మార్చి త్వర త్వరిగా పరిపాలనా విధానాలను త్వరగా సాగించడానికి, సమాధానాలు రిపోర్టులు త్వరగా వచ్చే పద్ధతి మాత్రం మీరు చేయలేకపోతే మీరు అనుకున్న ఆలోచనలు మీరు అమలు పెట్టలేకపోతున్నారు. మంత్రి అనుకున్న ఆలోచన మంత్రి డిపార్టుమెంటులో అమలు కాకపోతే ఇక అధికారుల సంగతి ప్రజల సంగతిదేవుడే చూడాలి. అందువల్ల ఆ విషయాలు మాత్రం మీరు జాగ్రత్తగా పరిశీలించాలిఅని మనవిచేస్తూ నాకు ఇచ్చిన ఈ అవకాశానికి ధన్యవాదాలు అర్పిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. ఆదెయ్య (పాయకారావుపేట).—అధ్యక్షా, గౌరవ నీయులు ఆర్థిక మంత్రిగారు ప్రవేశ పెట్టిన బడ్జెట్టుని సమర్థిస్తూ. ప్రభుత్వము ఏర్పడిన తరువాత ముఖ్యంగా బలహీన వర్గాలకు సన్న కారు, చిన్న కారు రైతులకు సమాజంలో వెనుకబడిన వర్గాలకు ఇతోధికమైన సేవ చేయాలనే అభిలాషతో ఎన్నో బృహత్ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అయితే ఈ విషయంలో నేను ఆర్థిక మంత్రిగారికి మనవి చేసేది ఏమిటంటే ముఖ్యంగా ఇళ్ళ స్థలాల విషయంలో బలహీనవర్గాల ప్రజలకు ఇళ్ళు కట్టుకోవడం కోసం సుమారు 11 లక్షల స్థలాలను మంజూరు చేయడం జరిగింది. అయితే వాటిలో ఇళ్లు కట్టుకోవడం కోసం వాటికి 11 కోట్ల రూపాయలు కేటాయించారు. అయితే ఇంతవరకు ప్రభుత్వం వారు ఇళ్ళ స్థలాలు ఇచ్చినప్పటికీ ఘనమైన వేద. ప్రజాపీకం వెనుకబడిన వర్గాల తరగతులు ఇళ్ళు కట్టుకోవడం కోసం కేవలం 11 కోట్లు ఇవ్వడం స్వల్పము. కాబట్టి వీలైతే వంతవరకు ఆ ఎమౌంటుని పెంచితే బాగుంటుంది. ఇచ్చిన

పద్ధినియోగం అవుతున్నదా లేదా అని కూడ పరి అయిన పద్ధతిలో చూడాలి. ముఖ్యంగా ఈ రోజు పల్లె ప్రాంతాలలో సన్నకారు చిన్నకారు రైతులు పండించిన ధాన్యమునకు సరి అయిన గిట్టుబాటు ధర దొరకక ఎంతో ఇబ్బంది పడుతూ ఉన్నారు. ఒక ప్రక్క రిసెన్యూ అధికారులు ఈ రైతాంగాన్ని బాధ ఇబ్బందులూ పెడుతున్న పరిస్థితులలో శిస్తు కట్టలేక చాల ఇబ్బందులు పడుతూ ఉన్నారు. అటువంటి వాస్తవమైన విషయాన్ని గమనించకుండా కేవలం రైతు పండించిన ధాన్యానికి సరి అయిన రేటు లేకుండా రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్న పల్లె ప్రాంతాలలో కేవలం శిస్తు గురించి ఇప్పుడే పరిస్థితి కూడా ఉన్నది. అందుచేత దయచేసి ఈ విషయాన్ని ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలి. ఇప్పటికే షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతులు షెనుకబడిన తరగతులు క్షేమం కోరకు ఎంతో కృషి చేయడం జరుగుతోంది. అయితే ఆ జరిగిన కృషి ఇంకా ఎక్కువగా సరి అయిన పగడబందీగా జరుగుతోందా లేదా అనే విషయంలో, పరి అయిన న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం ప్రయత్నం చేయాలి. పన్నకారు రైతులు అభివృద్ధి సంస్థ, అనావృష్టి ప్రాంతాల అభివృద్ధి సంస్థ సుమారు 5 లక్షల రూపాయలు ప్రతి బ్లాకుకి కేటాయించడం జరిగింది. అయితే ఇది చాలా తక్కువ. సుమారు ఒక కోటి రూపాయలు ప్రతి సమితికి ఇవ్వక పోయినట్లయితే ఈ ప్రతి సమితిలోనూ ఉన్నటువంటి కార్యక్రమాలు స్థగించి పోయే ప్రమాదం ఉంది ప్రతి గ్రామం కూడా ఎంతో అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది. అందుచేత దీనికి సుమారుగా కోటి రూపాయలు అయినా ప్రతి బ్లాకుకి రాష్ట్ర వ్యాపితంగా దీనిని వ్యాపింపచేయాలని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

మంచినీటి సమస్య ఒకటి చాల ప్రధానమైన సమస్య. ఎన్నో గ్రామాలలో త్రాగడానికి మంచి నీరు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న పరిస్థితి మన రాష్ట్రంలో ఉంది. అయితే ఈ విషయంలో సుమారు ఈ పంచవత్సరానికి 72కి లక్షల రూపాయలు పచ్చే పంచవత్సరానికి 1072 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. ఇది చాలా తక్కువ. అందుచేత వీలైనంత త్వరలో ఈ సమస్యను పరిష్కరించడం కోసం ఎక్కువ మొత్తాన్ని కేటాయించి కేవలం పంచాయితీలకు కూడా కలిగించలేని దుస్థితిలో ఉన్న పరిస్థితిని తప్పించాలని. ప్రతి గ్రామానికి నీరు అనుకోవడం చాలా ఇది ప్రధాన సమస్య చాలా ఈ విషయంలో మన ప్రభుత్వమువారు తమ దృష్టిని కేంద్రీకరించి చాలా అనుగుణమైన పరిష్కారం పనుకూర్చి వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని మనవి చేస్తున్నాను.

పనికి ఆహారం పథకం క్రింద ప్రభుత్వము వారు ఈ విషయంలో ఎన్నడూ కూడా లేనటువంటి ఒక మానస దృక్పథం ఒక మానస పద్ధతిలో ఒక విప్లవాత్మకమైన మార్పు తీసుకురావాలి అని ప్రతి గ్రామంలోనూ ప్రతి ఇంటికి ఇళ్లుగాని పూరిపాయి పెట్టించుకుంటే గాని మ్యాచ్ పెట్టగాని లేని వారు ఇటువంటి అవస్థలు కలుగచేయలేని పరిస్థితిలో ఈ పనికి ఆహారం పథకం క్రింద రాష్ట్ర ప్రభుత్వం అమలు జరుపుతూ ఉంది. అయితే దీనికి 11 కోట్ల 50 లక్షల రూపాయలు అంచనా వేయడం జరిగింది. కాని దీనికి ఇంకా 50 కోట్ల

రూపాయలకు పెంచకపోతే ప్రతి సమితికి విస్తరించి ఇచ్చిన గ్రాంటుని అభివృద్ధి చేయకపోతే ఈ అభివృద్ధి కార్యక్రమాలు కుంటు పడే పరిస్థితి ఉంది. దీనిలో గోధుమలకు బదులు అయా ప్రాంతాలలోని ప్రజలకు ఇష్టమైనటువంటి బియ్యము గాని దానికి అనుగుణంగా ప్రత్యామ్నాయమైన మార్గాలు ఏర్పాటు చేసినట్లయితే బియ్యము ప్రదం అవుతుంది. రైతులకు పేదలకు ఆయా ప్రజలకు అనుగుణంగా బియ్యము ఇచ్చినట్లయితే ఇది సక్సెస్ఫుల్ గా ఇంప్లిమెంటు అవుతుంది గ్రామీణ బస్సు సర్వీసులు అవి ఒక నూతన పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ విషయంలో రాష్ట్రంలో ఉన్న విషయం అంతా నాకు తెలియదు గాని మా ప్రాంతంలో ఓ,ఠీ రూట్సు చేర్చి ఈ గ్రామీణ బస్సు సర్వీసులు అమలు పరుస్తామని అంతవరకు ఏ గ్రామానికి కూడా బస్సు వెళ్లని పరిస్థితి వచ్చింది. ఈ విషయాన్ని మంత్రిగారి దృష్టికి, ఆ ఏరియా మేనేజరు దృష్టికి తీసుకువెళ్ళడం జరిగింది ఇంతవరకు దీనిని పట్టించుకునే నాధుడు లేకపోయాడు. అందుచేత మనం చెప్పే విషయాన్ని శ్రద్ధగా అమలు పరిచే విధానం మనం అలవాటు చేయకపోతే రేపు ప్రొద్దున్న ప్రజలు విమర్శించేటటువంటి దుస్థితికి మనం దిగజారి పోతాము అనే భయము కూడా ఉంది. ఈ విషయం తమరు జాగ్రత్తగా ఆలోచించాలి. నేదృపునీటి పారుదల ప్రాజెక్టుల క్రింద మనకు ముఖ్యంగా ఉభయగోదావరి జిల్లాలకు, విశాఖపట్టణం శ్రీకాకుళం జిల్లాలకు పోలవరం కేరేజీ చాల ప్రధానమైన ప్రాజెక్టు. ఈ పథకం క్రింద కేటాయించిన డబ్బు చాలా తక్కువ. నాగార్జునసాగరు ఏలేరు రిజర్వాయరు వీటన్నికీ అనుగుణంగా అటు విశాఖపట్టణంలో కట్టబోయే ఉక్కు ఫ్యాక్టరీకి సరి అయిన నీరు సరఫరా కావాలి అంటే ఇటు విశాఖ జిల్లాలలో ఉన్నటువంటి, తూర్పు గోదావరి జిల్లాలో మెరక ప్రాంతంలో ఉండే ప్రజలకు అందుబాటులో ఉండేట్లు ఓపెన్ చానల్ ద్వారా ఈ నీటిని తీసుకువెళ్ళాలి తప్ప గొట్టాలద్వారా తీసుకువెళ్ళకూడదు. ఇకపోతే చిన్న చిన్న ప్రాజెక్టులు ఎన్నో ఉన్నాయి, వీటన్నిటినీ రద్దచేసుకోవలసిన పరిస్థితి వస్తోంది. విద్యుచ్ఛక్తి విషయంలో కేవలం ఏం. ఎల్ ఏ రికమెండు చేసిన రెండో రెండు గ్రామాలకు విద్యుచ్ఛక్తి ఇవ్వడం జరుగుతుంది. ఇది అధికం చేసి అన్ని గ్రామాలకు ఇది విస్తరింప చేయాలి. పకపోమణ అవసరం. గ్రామాలలో ఇప్పటికి ప్రతిశాతం పేద ప్రజలు ఈ పథకాల మీద ఆధారపడి ఉంటారు.

12-40 p.m.

వెట్టిచాకిరీ అనువ్రత్తులు లేక, ఉంటే వాటిలో మందులు లేక, మందులు ఉంటే డాక్టర్లు లేక ఉన్న పరిస్థితి వా నియోజకవర్గంలో ఉంది. వల్లంలోని రైతాంగం పథకాలమీదనే ఆధారపడిఉంటారు కాబట్టి వాటివిషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకోసం ఏవిధంగా నుంచో కలలుకన్నాము దానిని కోరుకున్నాం, దానికి విద్యుత్తు కేటాయించాలని అడిగాం. ఇప్పటికైనా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యుత్తు కేటాయించాలని కోరుతున్నాము. విద్యుత్తు ప్రభుత్వం ఎంతమేరకు విద్యుత్తు కేటాయించినప్పటికి ఇప్పటికీ గ్రామాలలో ఉపాధ్యాయుడు కొరవడ్డాడు కొర్చే గాని, పిల్లలకు బల్ల గాని, బెంచీలు గాని, పిల్లలకు వర్షం వస్తే ఉండడానికి షెల్టరు గాని లేవు

ఎంతో బాధపడున్నాను. విద్య విషయం ప్రత్యేక శ్రద్ధ తీసుకోకపోతే ఈ అధ్వాన్న స్థితి నుంచి బయటపడలేము. నా నియోజకవర్గంలో ఒక అభ్యుదయ పాఠశాల ఉంది. దానిలో సిలబస్ ఏమిటో, ఏమి చేయాలో ఉపాధ్యాయునికే తెలియని పరిస్థితిగా ఉంది. వాటి విషయంలో కూడా సంపూర్ణమైన శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. వైద్య కార్యక్రమాలకు చాలా తక్కువ డబ్బు 91 లక్షలే కేటాయించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 50 మంది సిబ్బంది ఉంటారు. కానీ అక్కడ ఎ.పి.పి. కేబెల్లెట్ కూడా లేని పరిస్థితి ఉంది. అక్కడ ఉన్న ప్రజల అవసరాలు తీర్చాలంటే కనీసం 8,4 లక్షలు అయినా కేటాయించాలి. లేకపోతే వాటివల్ల ప్రజలకు ఏమీ ప్రయోజనం చేకూరదు. నా నియోజకవర్గంలో కాండవ కోఆపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీ ఉంది. దాని ఎక్స్‌పాన్షన్ కోరుతున్నాము దానికి అవసరంగా నిధులు కేటాయించాలని కోరుతున్నాను. రేకవాగిపాలెం దగ్గిర ప్రాజక్టు ఇన్‌వెస్టిగేట్ చేసి 6 కోట్ల రూపాయలకు ప్రయిమరీ రిపోర్టు పంపించడం జరిగింది దానిని పిక్షైంత తొందరలో మంజూరు చేయాలని కోరుతున్నాను. ఉక్కపల్లి, పెనుగొల్లు, ధర్మవరం ఫిర్కాలు తామంతో బాధపడుతున్నాయి. ఈ విషయం రెవెన్యూ మంత్రిగారి దృష్టికి ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాము. వాటిని డ్రవుట్ ఎఫెక్టెడ్ ఏరియాస్‌గా డిక్లేర్ చేసి కరువు పనులు తీసుకొని, నిమ్ములు అవు చేయాలని కోరుతూ మీరు వాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్ :—అధ్యక్షా, ఈ బడ్జెటును జాగ్రత్తగా పరిశీలించి నట్లయితే ఇదివరలో గత సంవత్సరం వోట్ ఆన్ ఎకౌంట్ సందర్భంలో ఆర్థికమంత్రి చెప్పిన మాటలు గానీ ఆ తరువాత సంపూర్ణ బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు చెప్పిన మాటలకు గానీ పొంతన లేదని స్పష్టం అవుతున్నది. పాత ప్రభుత్వ పాలసీలకు, ఈ ప్రభుత్వం పాలసీలకు ఏ విధమైన తేడా లేదు. వారు స్పష్టంగా మేము పాత ప్రభుత్వ అధునుంతాల లోనే నడుస్తాన్నామని చెబితే మాకు ఏమీ ఇబ్బంది లేక పోయేది. ఈ బడ్జెటును పరిగా వర్గీకరించి చెప్పాలంటే వర్ణించాలంటే, ఇది ఇవ్వాళిటి స్థితిలో, అతి తీవ్ర మైన సంక్షోభంలో కూరుకొని పోయిన పరిస్థితిలో, పెట్టుబడిదారీ, జమీందారీ ఆర్థిక వ్యవస్థయొక్క ప్రతిబింబంగా ఉన్నది. ఇది దివాళా తీస్తున్న ఆర్థిక వ్యవస్థను తెలియజేస్తున్నది. వర్వత్రా వ్యాపించి పెరిగిపోతున్న సంక్షోభాన్ని ఇది ప్రతిబింబిస్తున్నది. పెరిగిపోతున్న అంతర్గాంతీయం, అవినీతి, అక్రిత పక్షపాతం ప్రతిబింబిస్తున్నది. శాంతి భద్రతలు లేకుండా పోయిన ఆర్థిక వ్యవస్థకు, పోలీసు రాజ్యంగా స్థిరపడి క్రమంగా విషమస్థితి స్థితి పోవడానికి కావలసిన మార్గంలో ఈ బడ్జెటు ఉన్నట్లు అర్థమవుతున్నది. ప్రజలకు పదో పరకో సహాయం చేస్తామని చెప్పిన మాటలు కేవలం మొసలి కన్నీరు తప్ప ఆచరణలో ప్రజలకు సహాయం అందించగలిగిన స్థితిలో ఈ బడ్జెటు లేదు. పోకడలు తీసుకుంటే అంకెల గారడీతో అర్థికమంత్రి చిత్రగుప్తుని తలదన్నేవిధంగా గణాంకాలు చూపవలసింది మనంలే అంతకుముందు ఉన్న స్థితి మరింత అధ్వాన్నమైన స్థితి మరియు

అని. మునపటికన్నా 10 రూపాయలు పెంచాము, 10 రూపాయలు తగ్గించాము అన్నది కాదు సమస్య ఈ నాడు సమాజంలో ఉన్న తారతమ్యాలు ఏమిటి మన ప్రజల పరిస్థితి ఏమిటి, వివిధ రంగాలలో ఉన్న వెనుకబాటితనాన్ని పేదరికాన్ని ప్రాంతీయ అసమానతలను తొలగించటానికి ఈ బడ్జెట్ తోడ్పడుతుందా, లేక ఈ పేదరికాన్ని మరింత పెంచడానికే, అసమానతలను మరింత పెంచడానికే ఇది తోడ్పడుతోందా అనే విషయం జాగ్రత్తగా చూస్తే రెండవ అంశమే నిజమైందిగా రూఢి అవుతుంది. మాకు సమర్పించిన ఎకనమిక్ సెక్టార్స్ అనే పుస్తకంలో చూపించిన కేటాయింపులు చూస్తే గత సంవత్సరం రివైజ్డ్ ఎస్టిమేట్‌కన్నా ఈ సంవత్సరం కేటాయింపులు తక్కువగా ఉన్నాయి. వివిధ శాఖలకు సంబంధించిన మొత్తం 29 అయిటమ్స్ మనం జాగ్రత్తగా పరిశీలిస్తే అన్నిటిలో తక్కువే ఉంది. జనరల్ ఎడ్యుకేషన్‌కు గత సంవత్సరం రివైజ్డ్ ఎస్టిమేట్‌లో 775 లక్షలు ఉంటే 461.79 చేశారు. మెడికల్‌లో గత సంవత్సరం 520.5 లక్షలు ఉంటే ఇప్పుడు 91.29 లక్షలు చేశారు. సోషల్ వెల్‌ఫేర్‌లో గత సంవత్సరం 886.81 లక్షలు ఉంటే ఇప్పుడు 285.89 లక్షలు చేశారు. ఈ రకంగా అన్నిటిలో తగ్గిస్తూ వచ్చారు. అందువల్ల ఈ బడ్జెటు కేటాయింపులలో ఇక్కడ ఇంత పెంచాము, అక్కడ ఇంత పెంచాము అని చెప్పే మాటలలో అమలు వాస్తవంగా కనిపించాలి. గత సంవత్సరం అనుభవం మాకు ఏమి చెబుతున్నది కాము ఏ అభివృద్ధి కార్యక్రమాలు సాధించాలనుకున్నారో అవి సాధించ లేక పోయారు. అనేక మైన వాటిని తగ్గించారు. మొత్తం ఆర్థిక విధానం ఏ విధంగా రుణగ్రస్తంతో, రుణ భారంతో కృంగి పోతున్నది తెలియజేస్తున్నారు. గ్రామీణ రైతాంగం, పట్టణ పేదప్రజలు, మధ్యతరగతి ప్రజలు సగటున ఈ రోజున 500 రూపాయలకు తగ్గకుండా అప్పుల భారంతో కృంగి ఉన్నారు. ప్రభుత్వ పబ్లిక్ డెట్ 1978-79 లో రివైజ్డ్ ఎస్టిమేట్ ప్రకారం 1858 కోట్ల 79 లక్షలు, 1979-80 లో 1486 కోట్ల 8 లక్షలు కాబోతున్నది. సెంట్రల్ ప్రభుత్వం ఇచ్చిన లోన్స్ 1978-79లో 1082 కోట్ల 74 లక్షలు అయితే ఇప్పుడు 1194 కోట్ల 52 లక్షలు కాబోతున్నది. మొత్తం చూస్తే 1979-80 బడ్జెట్ అంచనా ప్రకారంగా అప్పులు అన్నీ కలుపుతుంటే 2880 కోట్ల 60 లక్షలు కాబోన్నది. డెట్ సర్వీసెస్ క్రింద మొత్తం ఖర్చు వలటనవి ఈ సంవత్సరం 75 కోట్ల రూపాయలు కాబోతున్నది. గ్రామీణ ప్రజల పరిస్థితి చూస్తే ఆ రుణ బాధ, ప్రభుత్వం స్థితి చూస్తే ఈ రుణభారం. అందుకే మనం చాలా అప్పుల్లో ఉన్నాము. అప్పుచేసి పప్పుకూడు తినమన్నట్లుగా అప్పు చేస్తున్నాము గాని పప్పుకూటికి మాత్రం మనం లోచుకోవడం లేదు. బయట ప్రభుత్వ పనివారి కొంత వరకు లోచుకుంటున్నారు. అభివృద్ధివంతులు పుట్టి పెరుగుతున్నారు. - ధాన్యం ధరలు చూస్తే ధాన్యం ధరలు పడిపోయే విషయం మన జీవితాల ఎకానమీ మీద చాలా ప్రభావం చూపిస్తుంది ? వ్యవసాయ ఉత్పత్తులు వ్యవసాయ ఆదాయం అత్యంత ముఖ్యమయింది. ఈ రోజు ధరలు వరుసగా 30-40 శాతం పడిపోయాయి. ఆ రకంగా జాతీయ ఆదాయం తగ్గుతున్నది. ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతున్నది. గ్రామీణ ప్రజల కొనుగోలు తగ్గటం అంటే మన పారిశ్రామిక అభివృద్ధి కూడా దెబ్బ

తివడం అవుతుంది. వేదరికం పెరుగుతున్నది. వారు ఇచ్చిన లెక్కలతో చూస్తే కానిస్టెంట్ ప్రయిసెస్‌లో లెక్క పెట్టుకుంటే 74-75లో [illegible] పర్ కేపిటా ఇన్‌కమ్ ఉంటే ఈవాడు 77-78లో 821.70 ఉంది. ఈ పదిపోయిన ధరలు తీసుకుంటే అది ఇంకా పడిపోతుంది. ఏమి చేస్తున్నాము ప్రతి సంవత్సరం—నానాటికి తీసికట్టు నాగంభొట్లు లాగా మన ఆర్థిక వ్యవస్థ. తలసరి ఆదాయం పడిపోతున్నది. అదేవిధంగా నిత్య కొనగోలు ధరలు చూస్తే పెరుగుతున్నాయి. వాటిని కూడా ఇదే లెక్కలలో చూపినట్లయితే-1960 కాన్‌స్టెంటు 12-50 p. m. ప్రైసెస్ బేసిస్‌గా చేసుకొని చూపినట్లయితె 1974-75లో 804 ఉంటే ఈ రోజున 897కి పెరిగింది. ఇది 1977-78 లెక్కలు ఇంకా ఈ రోజుకు పెరుగుతూనే ఉంది. ఈ సందర్భములో మనము మన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, పారిశ్రామిక వ్యవస్థ కూడా పునాదిగా ఉండి మార్పుల్లో ఎంతో కీలకమైన పాత్ర వహించగలిగిన భూసంస్కరణల సమస్య తీసుకుందాము. ఈ సమస్య ఎట్లా తయారైంది అంటే పంచపాండవులు ఎంతమంది అంటే మంచము కోళ్ళులా మూడు లేవి అడగ క్రిందికి దించాడట వెనుకటికి ఒకాయన. ఈ లెక్క గనుక సరిగా చూస్తే 14 లక్షల ఎకరాల సర్‌ప్లస్ ఎక్కడికి పోయిందో దేవుడికే ఎరుక వారు ఇచ్చిన లెక్కల ప్రకారంగా మనారుగా 8,20,000 ఎకరాలు మాత్రం స్వాధీనము చేసుకొన్నారు. ఇందులో మనారు 2 లక్షల ఎకరాలు సాగుకు పనికి రాని భూములనే విషయం నేను ఛాలెంజి చేస్తున్నాను. అక్కు చేపేటప్పుడు సాగుకు పనికిరాని భూములు భూస్వాములు ఇచ్చినట్లయితే వాటిని తీసుకోకూడదు, సాగుకు లాయికయిన భూములు మాత్రమే తీసుకోవాలి అన్నాడు. మరి తరువాత జి.వో ఏమి విడుదల చేశారు? భూస్వామి తన ఇష్టం వచ్చినట్లు తీసి వదలి పెడితే అది మాత్రమే ప్రభుత్వం తీసుకోవాలి అంతేకాని సాగుకు లాయికయిన భూమిని మన ప్రభుత్వం ఎన్నుకోవడానికి వీలులేదని చేశారు. ఇదంతా భూస్వాములకు పక్షపాతముగా, వారికి లాభదాయకంగా చేసే చర్యలు కావా? పైగా ఈ తీసుకొన్నటువంటి 8,20,000 ఎకరాలలో, ఈ పదిమిది సంవత్సరాలలో వారు పంచినది ఎంతయ్యా అంటే 2,17,000 ఎకరాలే. ఇంకా 1,03,000 ఎకరాలు ఈ రోజుకు పంచవలసిఉంది. బహుశా అవి ఇప్పటి వరకుకూడా భూములు కావచ్చు. నా నియోజక వర్గంలో నేను స్వయంగా చూశాను తీసుకున్న వస్తి చెరువు మునుగులే, ఎందుకు పనికిరాని వీళ్ళే. సాగుకు లాయికయిన భూములు చాలా తక్కువని నేను మొదటి చేస్తున్నాను. దేనిని ఈ రోజుకు కూడా చెపుతూనే ఉన్నాము. ఈ భూసంస్కరణల చట్టము ఎంత [illegible] అయినప్పటికి విరుపయోగంగా ఉండడానికి చేయబడినటువంటి [illegible] చేశారు, తాలూకా, జిల్లా స్థాయిలలో అన్ని పార్టీల [illegible] కమిటీలను వేయండని ప్రతా వేసినట్లయితే ఈ [illegible] చట్టం అమలులోకి వచ్చినప్పటి నుంచి భూస్వాములు [illegible] మార్గాల ద్వారా తమ భూములను [illegible] ట్రాన్స్‌ఫర్ చేసుకొన్నారో ఈ [illegible]

అవి అన్నీ బయట పెడతారు అలా బయటపడిన భూములను వేదలకు పంచడానికి వీలు పర్వదుతుందని మనవి చేశాము. తప్పు చేసిన భూస్వాములకు శిక్షలు వేయడానికి కూడా వీలు పర్వశ తుందని అలా చేయండని అడిగాం. వారు ఈరోజుకు చేయ లేదు. ఆర్థికశాఖామాత్యులకు కాని. ముఖ్యమంత్రిగారికి కాని భూసంస్కరణల మీద ఈ రోజుకు కూడా ఆసక్తి ఉంటే, వేద పర్జలకు భూమి ఇవ్వాలనే ఆసక్తి ఉంటే మా సూచనను ఆమోదించమని నేను ఇప్పటికీ కోరుతున్నాను.

ఇంక నిరుద్యోగ సమస్యను చూదాము. మాకు ఇచ్చిన లెక్కలలో వారు ఉద్యోగవసతి గురించి బ్రహ్మాండముగా చెపుతున్నారు,వారు కల్పించిన ఉద్యోగాలు ఏమిటి? గత సంవత్సరం 51,702 మందికి ఉద్యోగవసతి కల్పిస్తే ఈ సంవత్సరం 50, 147 మందికి కల్పించారు. బహుశా ఇవి చప్రాసీ, స్వీపర్ పోస్టులతో సహా కలపుకుంటే అనుకుంటాను. అంతేకాకుండా రెండు మూడు నెలల నౌఖరీలను కూడా ఉద్యోగాల క్రిందే తీసుకున్నట్లున్నారు. కాని ఒకటి మాత్రము స్పష్టమవుతోంది, నిరుద్యోగుల సంఖ్య పెరుగుతూ ఉంది. 1976 లో 6,78,000 మంది నిరుద్యోగులు ఉంటే 1977 లో 8,09,000 అయింది. 1978 వచ్చే టప్పటికి 10,07,000 అయిపోయింది ఇంకా వారు ఈ పరుగు ఇలాగే ఉంటే అందుకుంటారా? ఈ బూర్జువా భూస్వామ్య ప్రభుత్వానికి అది జన్మలో సాధ్యం కాదని చెపుతున్నాను. నిరుద్యోగులు ఇంకా పెరిగిపోతూ ఉన్నారు. ఈ ప్రభుత్వ ప్రస్తుత ఆర్థిక వ్యవస్థలో, ఈ విధానంలో, ఈ సమస్యను పరిష్కరించలేరని స్పష్టమైంది. 12 లక్షల మంది వర్క్-షార్ట్ ఎంప్లాయిస్ వారిని పెర్మనెంటు చేయమని అడుగుతూ ఉంటే, ఈ రోజుకు వారి అలనా పాలనా లేదు. పారిశ్రామిక వర్కర్లకు అనేక చోట్ల జీతాలు తగ్గుతున్నాయి. డి ఏ పెంచడం లేదు. సిడి వాపసు చేయడం లేదు. రకరకాల ఇబ్బందులు. ఎక్కడ చూసినా సమస్యలు పెమ్మెలు తగ్గాయని లెక్కలు ఇచ్చారు. ఒక సంవత్సరం కొన్ని ఎక్కొచ్చు, కొన్ని తగ్గొచ్చు. కాని వారు ఇచ్చిన లెక్కలు చూసినట్లయితే పెద్ద సంఖ్యలో మానవ పని దినాలు నష్టపడడం, పరిశ్రమలలో కార్మికులు సమ్మెలు చేయడం దేశం యొక్క అభివృద్ధికి కాని, రాజకీయ సుస్థిరతకు కాని అది హేమమా అని నేను ప్రశ్నిస్తున్నాను? అది హేమం కాదు. అది ఆలోచించమంటున్నాను, మునుపటి కన్నా సమ్మెలు తగ్గాయా లేదా అని అంకెలలోకి పోకండి. ఈ సందర్భములోనే ఆవేక మిల్లులు లాకౌట్ చేస్తున్నాయి. కాని ఈ ప్రభుత్వం ఇన్ వేర్ షిఫ్టిగా వేవేతిమెంట్లకు, మిల్లులకు వత్తాసు ఇస్తున్నది.కార్మిక వ్యతిరేఖవై ఖరి అవలంబిస్తున్నది. గ్రామాలలో వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల చట్టాన్ని అమలుజరపలేరు.బాండెడ్ లేబర్ రద్దు అమలు జరిపారా అంటే పెద్దపెద్ద భూస్వాములు ఉన్నచోట్ల అమలు జరపడంలేదు. మామూలు రైతాంగము ఉన్న చోట్ల అమలుజరపుతున్నారు.ఎక్కడైనా కొంగా భూస్వాములు ఉండి నిజమైన కట్టుబాటిన విధానం అమలులో ఉంటే దానిని రూపు మాపాలని అధికారులు పూనుకుంటే

వారిని వెంటనే అక్కడి నుంచి ట్రాన్స్‌ఫర్ చేసి పారేస్తారు. అవరణలోగ్గుంగా ఈ విశాఖాన్ని రూపు మాపకుండా పీరుకార్చి పారేశారు. దీనికి కావలసిన డబ్బంతా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన డబ్బును మీరు దుర్వినియోగం చేస్తున్నారు. నా నియోజకవర్గములో కొన్ని ఉదాహరణలు ఉన్నాయి. నేను తహశీల్దారుకు, కలక్టరుకు వ్రాత పూర్వకంగా ఇచ్చాను. అక్కడ ఉన్న దొరలు, పటేళ్లు, పట్వారీలు అందరూ ఒకటయి నేను పేర్లను పిలుచుకొని మీరు అంతా ఖాండెట్ లేబర్స్ అని చెప్పి ఒక్కొక్కరికి రు. 1,000 ఇప్పించి వారిలో రు 500 చొప్పున కమీషను కొట్టి తమ ఆధీనము క్రిందనే వారిని బీతగాళ్లుగా ఉంచుకొంటున్నారు. ఈ ఉదంతాలు అన్నీ బుజువు చేస్తానని ఛాలెంజి చేస్తున్నాను. రండి, ఎక్కడయినా విచారణ జరిపించండి. నా నియోజకవర్గంలో చూపుతాను. అదే రకంగా యస్.సిలకు, యస్.టీలకు, బిసిలకు ఇస్తున్న పదుపాయాలు ఉన్నవి. బహుశా మంత్రిగారు మాము వారి కోసమే పుట్టినామని అన్నారు. ఎవరి కోసం పుడితే ఏమి పోయింది కాని, వారికోసం చేసినది ఏమిటి అన్నది మనకు కావలసింది. ఇళ్ళస్థలాల కోసం ఇచ్చిన కేటాయింపుల గురించి నేను చెపుతున్నాను ఇక ముందు ఏమి చేయబోతున్నారో కాదు. ఈ రోజువరకు, లాండు ఎక్విజీషన్ ఆక్ట్ ప్రకారంగా ఏక్వయిర్ చేసిన లాండ్సుకు చెల్లించవలసిన డబ్బులోనూటికి ఏ వంతులు సరిపోదు. అంటే ఇంకా 9 వంతులు డబ్బు చెల్లించవలసి ఉంది; ఈ గవర్నమెంటు, ఫలితం ఏమౌతోంది? డి డి క్లరేషన్స్ క్రింద వచ్చిన భూములు భూస్వాములు కబ్జాచేయడం సాగుచేసుకోవడం కాకుండా వాటిని ఇతరులకు అమ్మేశారు. రెండు మూడు చేతులుఅప్పుడే మారిపోయాయి పడెనిమిది సంవత్సరాల క్రితం ఎక్వయిర్ చేసి ఈ రోజుకు డబ్బు ఇవ్వలేదు. భూమిని స్వాధీనము చేసుకోరు. ఎక్కడో ఒకచోట కొద్దో గొప్పో భూమిని స్వాధీనము చేసుకొన్నా ఇళ్లు కట్టుకోవడానికి పనికి రాదు. పైగా వారికి ఎటువంటి భూములు ఇచ్చారు అంటే. అక్కడ కూడా రాజకీయాలే. హరిజనులకు, ఇతర వెనుకబడ్డ తరగతుల వారికి మంచిగా ఉన్న చోట నివాసయోగ్యమైన భూములు ఇచ్చారా అంటే లేదు. రాజకీయాలను దృష్టిలో ఉంచుకొని తమ ప్రత్యర్థులను ఎట్లా అణగద్రొక్కాలి ఆ రకంగా ఆలోచించి భూములు ఇస్తున్నారు. కొన్ని చోట్ల వీళ్ళే మేముతోటలకి దుస్థితికూడా వచ్చింది కనీసం ప్రభుత్వ భూములయినా ఈ యస్.సిలకు, యస్.టీలకు పంచారా అంటే లేదు. ఆ భూములు ఇప్పటికి భూస్వాముల చేతిలో, ధనికుల చేతిలో ఉన్నాయని నేను గత మూడు సంవత్సరాల నుంచి ఈ సభలో చెపుతున్నాను. నా నియోజకవర్గంలో రాచిపెట్లపాడు అనే గ్రామములో ఇఫ్ ఎలిజిబుల్ పెరసన్సుకి పట్టాలు ఇచ్చారు. కాయింటు కలక్టరు గారు ఒక్కొక్కరికి 40 మైళ్ళ దూరములో ఉన్న హామమకొండలో మేమీ పెట్టి అయిన వారిని, కాని వారిని తిప్పుతున్నాడే కాని మూడు సంవత్సరములయినా ఇఫ్ ఎలిజిబుల్ పెరసన్సుకి తాలింపచడానికి ఈ రోజు వరకు తీర్థ మీమాంసలేదు. ఇది చట్టం అంటారా? చట్టం ప్రకారంగా ఎక్కడికక్కడ ఆఫీసర్సుని వేసి ఇవ్వాలి. అలా ఇవ్వకపోతే వెంటనే తొలగించాలి. కాని ఇది నెగ్లిజెన్సీకింద చర్యలు తీసుకోవలసిన విషయం

చూద్దాము. ఈ విషయంలో హాస్టల్ వసతి ముందు తీసుకుందాము, గత సంవత్సరము బడ్జెట్ సందర్భములో తమకు మనవి చేశాను. ఒక్క వరంగల్ జిల్లాలో యస్.సి. పిల్లలు సుమారుగా 2 వేల మంది హైస్కూలు వరకు చదువుకొనే వారు ఉంటే హాస్టల్స్‌లో సీట్లు దొరకలేదని చెప్పాము. మరొక మూడు వేల మంది బిసి పిల్లలు ఉన్నారు, మొత్తం 4 వేల మంది. 22 జిల్లాలు చూస్తే సుమారు 80 వేల మంది పిల్లలు ఉంటారు. కాలేజీలకు పోయే పిల్లలను కూడా కలుపుకుంటే అర్హత కలిగిన వారు 2 లక్షల మంది ఉంటారు. ఆప్లికేషన్స్ పాంతను అయినటువంటి వారికి లక్ష మందికి గత సంవత్సరం హాస్టల్స్‌లో సీట్లు ఇవ్వలేకపోయారు. ఈ సంవత్సరం ఏమి ఇస్తారు? మునుపుకన్న రెండు, మూడు, అయిదు వంది మందిని పెంచితే సరిపోతుందా? దరఖాస్తు పెట్టుకొనే వాళ్ళే కొద్దిమంది.

1-00 p.m.

సెకండ్ బుక్స్ విషయం చూద్దాం. నేను ఏదో ఊకదంపుడు మాట చెప్పడం కాకుండా కాంక్రీట్‌గా లెక్కలు వేయించాను. నర్సంపేట సమితి బి.డి.ఓ. 1978 డిశంబరు 2 వ తారీకునాడు ఆర్.సి. నం. 21/1141/78 అనే దానిలో ఇచ్చినది—7 వ తరగతి చదువుకొనే కేవలం హరిజన బాలురకు 1018 మంది పిల్లలకు సెకండ్ బుక్స్ ఇవ్వడం జరగలేదు. ఇది డిశంబరు రెండవ తేదీనాటి పరిస్థితి. ఒక బ్లాకులోనే 1018 ఎస్.సి. పిల్లలకు—ఎస్.టి. లు ఉన్నారు. బి.సి.లు ఉన్నారు. అది వేరే సంగతి. అదీ 7వ తరగతి చదివే పిల్లలకు యివ్వలేదు. ఆ విధంగా లెక్కచూస్తే 821 బ్లాకులలో సగటున 8,00,021 మంది హరిజన పిల్లలకు సెకండ్ బుక్స్ డిశంబరు నాటికి ఇవ్వలేకపోయారు. ఈరోజు కైనా యిచ్చారా అంటే అనుమానం. చాల మందికి ఇవ్వలేదు. ఇవ్వకపోతే వారు ఏమి చదువుకుంటారు? ఏమి పాస్ అవుతారు? పరీక్షలు దగ్గరకు వస్తున్నాయి. ఎస్.సి. పిల్లలకు, ఎస్.టి. పిల్లలకు, బి.సి. పిల్లలకు హాస్టల్స్ పెడుతున్నారు. కాని అగ్రకులాలకు చెందిన పిల్లలతో పాటు చదువులో పోటీ పడాలన్నా, ముందుకు రావాలన్నా వారి విద్యా విజ్ఞానం పెంచడానికి ఏమి చర్యలు తీసుకున్నారు? హాస్టల్స్‌లో బడి పంతుళ్లను వీర్పాటు చేశారా? నైట్ క్లాసెస్ పెడుతున్నారా? అడిషినల్ క్లాసెస్ పెడుతున్నారా? మన కాలేజీలో, స్కూల్స్‌లో సాయంత్రం 5 గంటలకు మూతపడితే తెల్లవారి 9 గంటలవరకు తెరిచే దిక్కు ఉండదు. కె.పి. సాయకర్ రిపోర్టులో తెలిపిన ప్రకారంగా వీరందరికి ప్రత్యేకమైన శిక్షణ ఎందుకు ఇవ్వరు? అది ఇచ్చేదాకా ఎస్.సి., ఎస్.టి. పిల్లలు విద్యార్హతలలో ముందుకు పోరు. గ్లేరింగ్‌గా కనబడుతున్నది. ఐ.ఏ.ఎస్ ఎగ్జామినేషన్‌లో ఎంతమందివి సెలక్టు చేశారు. ఎంతమంది పాస్ అవుతున్నారు? మొదటినుంచి కోచింగ్ ఇవ్వకుండా ఏదో వాలుగు ఇంగ్లీషు ముక్కలు చెప్పి వాలుగు రిఫరెన్సులు యిచ్చి ఫార్వర్డ్ కాలేజ్లు అంటే ఎట్లా అవుతారు? ఈ విషయంలో ఇవ్వబడుతున్నటువంటి వర్గీకరణ ప్రమాణంగా ప్రాక్టికల్‌గా ఆలోచిస్తే అవసరమున్నది. ఇస్తున్నటువంటి విద్యాసౌకర్యాలను పూర్తిగా మార్చాలని చాలామంది చెబుతున్నారు. వ్యక్తి వికాసంలోకి మార్చకుండా పోతే విద్యతంతో

మయిన అరాజకంగా తయారై పోతుంది. ఈ అరాచకాన్ని ఆపడం ఎవరికీ ఆపడం చేతకాదు. కుళ్లిపోయిన బూర్జువా భూస్వామ్య సమాజాన్ని మరొక లక్ష్యమే ఈ విద్యావిధానంలో ఏర్పడిన సంక్షోభం. ఒక పంతుల్కు 20 మంది చొప్పున అయితేనే సరిగా చదువు చెప్పగలుగుతారు. కాని 40 మంది పిల్లలను చేశారు. 40 మంది పిల్లలకు ఒక పంతులు చొప్పున వేస్తే ఒక సమితిలోనే, నరసంపేట సమితిలోనే 198 మంది పంతుళ్లు తక్కువ ఉన్నారు. డి.ఇ.ఒ. ఒక అఫిషియల్ లెటర్ వ్రాసి పెట్టారు. మేము అడిగాము, తీసుకువచ్చి యివ్వమని. ఒక సమితిలో 198 మంది పిల్లలు తక్కువ అయితే 82 సమితులలో సగటున 80 వేల పైగా టీచర్స్ తక్కువ ఉంటారు. 80 వేల పైగా ఈ రోజున ఉన్న స్కూల్స్‌లో టీచర్స్ తక్కువ ఉన్నారు. రేపు కూడ 7వ తరగతి వరకే హైస్కూల్, కాలేజెస్‌కు పోవడంలేదు. అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌లోనే ఈ రోజు 80 వేల మంది టీచర్స్ తక్కువ ఉంటే పంతొమ్మిది భర్తీ చేయాలి. ఎన్నడు భర్తీ చేస్తారు? క్రొత్త పాఠశాలలు ఏమి పెడతారు? ఎప్పుడు విద్యా వ్యాప్తి చేస్తారు? ఇది చాల దారుణంగా వున్నది గందరగోళంగా ఉన్నదనే విషయం స్పష్టం అవుతున్నది.

సహకార సంస్థల ఎన్నికలు-పోయినసారి చెప్పారు, జూన్‌లోగా పూర్తి చేస్తామని. జూన్ అయిపోయింది, డిశంబరు అయిపోయింది. ఫిబ్రవరి వచ్చింది. ఇందులో కూడ ఇంతవరకు ఏ రాజకీయ దురుద్దేశ్యంతో వాయిదా వేసివారో అదే రాజకీయ దురుద్దేశ్యంతో వాయిదా వేస్తున్నారు. దానికి అంతకన్న ఇంకో ఎక్స్‌ప్లనేషన్ లేనేలేదు. పంచాయితీ ఎన్నికల విషయం ఇంతవరకు మా వాయకులు అనేకమంది చెప్పారు. గ్రామ పంచాయితీలకు, సమితులకు అన్నిటికి ఒకే సారి జరపండి అన్నాము పార్టీ టికెట్ ప్రవేశపెట్టినప్పుడు దీనిని అన్ని స్థాయిలలో ప్రవేశ పెట్టండి అన్నాము ఖర్చు తగ్గుతుంది, పని తగ్గుతుంది అన్నాము. దానికి అమలు జరపకపోవడం అంటే రాజకీయ పక్షపాతం తప్ప మరేది లేదు. జిల్లా సమితులు, జిల్లా పరిషత్‌లు ఆక్రమించుకుంటూ గ్రామ పంచాయితీలను స్వాధీనం చేసుకోవాలనే దుష్టవాగ్నం తప్ప ఏమి లేదు. మెజారిటీ ఉన్నదని విశాలహృదయంతో ఇప్పటికైనా అంగీకరించి అన్ని స్థాయిలలో ఒకేసారి ఎలక్షన్స్ జరిపేటట్లు అంగీకరించండి.

పరిపాలన విషయం చెబుతాను. ఎక్కడ పరిపాలన వున్నది? పరిపాలన అందరికి సమానం కాదు. పేద వాడిని ఏ ఆఫీసుకు రానివ్వడం లేదు. పేదవాడి సంగతి వదలి పెట్టండి. నాబోటి ఎమ్.ఎల్.ఎ. సంగతి చెప్తున్నాను. కలెక్టరు మా ముందు ఒక నిర్ణయం తీసుకుంటాడు. నేను పైటకు వచ్చిన భూస్వామ్య కుటుంబానికి సంబంధించి మోటార్ కార్ వేసుకొని వస్తే, దోపిడీ వర్గానికి సంబంధించిన ఎమ్.ఎల్.ఎ. పోతే ఆ ఆర్డరు అప్పటికప్పుడు రద్దు చేస్తాడు. ఎక్జిక్యూటివ్ యింజనీర్ నా ముందర ఏడ్చి వ్రాస్తాడు, ఇంకొక అయిదు వచ్చిన తరువాత అది వ్రాస్తారు. అంటే ఎమ్.ఎల్.ఎ.లు అంతా ప్రజాస్వామ్యం అనే మాట బూటకం. భూస్వామ్య కుటుంబాల నుంచి వచ్చినవారు పోతే పాలకపక్షానికి చెందిన భూస్వామ్యంగా ఉన్న ఎమ్.ఎల్.ఎ. అయితేనే వారి మాట నిలబడాలి అని మీరు అనుకుంటారు

లకు చెప్పి ఉంటారా? లేక మీ అధికారుల మనస్తత్వాలలో అదే యిమిడి వున్నదా? ఏమి వున్నా మాకు ఫలితం ఒక్కటే. ఈ ప్రభుత్వం అందరి మాటకు సమాన గౌరవం యివ్వదు అని తేలిపోతుంది అవినీతి గురించి చెప్పాలంటే ఏమి చెప్పాలి. క్రింది నుంచి మీద దాకా అంతా ఒక్కటే. బస్ రూట్స్‌లో అవినీతి, హోటల్స్ దగ్గర అవినీతి పెక్‌స్టుబుక్స్ దగ్గర, లారీల దగ్గర, టాక్సు దగ్గర, ఆఖరుకు వన్ వే ట్రాఫిక్ ఉండాలనా పోవాలనా అనే దగ్గర, వన్ వే ట్రాఫిక్ రద్దు అయి వెనకటి మాదిరి పోతే దుకాణాలకు లాభం వస్తుందని డబ్బులు వసూలు చేస్తున్నారట, వసూలు చేసేది ఎవరు? క్రింగేది ఎవరు? సర్వాంతర్యామిగా ఉన్నటువంటి మహానుభావులు ఎవరో ఆగట్టు ఎప్పుడు బైట పడుతుందోగాని యిక్కడ అక్కడ అని కాకు డా ప్రతి అంశంలో. ఈ రోజున బజారులో వెళ్లండి యిదివరకు ఎన్నడూ లేనటువ టి విధంగా లంచగొండితనం పెరుగుతున్నది ప్రతి దానికి లంచాలు వసూలు చేస్తున్నారు. అధికారులు ముందర పడి వసూలు చేస్తున్నారు. కమిషన్లు తీసుకుంటున్నారు. ప్రతి చిన్న దానికి, పెద్ద దానికి వస్తున్నారు అని ఆరోపణలు వస్తున్నాయి, ఎంత బలంగా వదంతులువస్తున్నాయో అంత బలంగా ఆధారాలు ఉన్నాయి వెనకటికి శ్రీరాముడి కాలంలో శవ పి.ఐ.డి.ని పంపించి నా గురించి ఊరిలో ఏమి అంటున్నారో తెలుసుకు రమ్మన్నాడు అది వారికి తెలియదా? తెలుసు, కాని దానిని పెంచి పోషిస్తున్నారు మీ మీ స్వార్థ పరియోజనాల నిమిత్తం, వర్గ ప్రయోజనాల నిమిత్తం చేసుకుంటున్నారు. ఇదే మీ పతనానికి దారి తీస్తుందని చెపుతున్నాను. అవినీతి విషయంలో మరొక ముఖ్యమైన విషయం మనవి చేయదలచుకొన్నాను. ఈ మధ్య విమాన ప్రమాదం ఘోరంగా జరిగింది. మన ముఖ్యమంత్రిగారు, చీఫ్ సెక్రటరిగారు, ఐ.జి.పి.గారు సురక్షితంగా బైట పడ్డందుకు హర్షించవలసివుంది, బైట పడని రహస్యం బయటి వున్నది. హైదరాబాద్‌నగరం నుంచి ఏ మహారాజుగారు ఏ మహారాణిగారి కోపం డైమండ్ నెక్లెస్ తీసుకుపోతున్నారు? ఎవరి డబ్బు ఎమారు 20 లక్షల రూపాయలు తగలబడ్డాయి? ఎవరి డబ్బు తగలబడకుండా 20 వేల రూపాయలు మిగిలివాయి? వాటిని క్లెయిమ్ చేసే దిక్కు లేదు. ఆ విమానంలో చీఫ్ మినిష్టర్ ఉన్నాడు. చీఫ్ సెక్రటరి ఉన్నాడు, ఐ జి పి ఉన్నాడు. ఇది ఎక్కడి దొంగ డబ్బు? ఇది ఎక్కడి దొంగ నగ? ఈ రహస్యం ఎన్నడు బైటి వస్తుంది? అది బైట పెట్టవలసిన బాధ్యత పాలకవర్గం మీద వున్నది

శాంతి భద్రతలు ప్రతి నిత్యం మనం చూస్తూనే ఉన్నాము, శాంతిభద్రతలు అసలే లేవు. రోజు రోజుకు క్షీణిస్తున్నవి. పోలీసుల మీద వస్తున్న విమర్శలుదృష్టిలో ఉంచుకొని మేము పైరైన చర్య తీసుకోలే పోతున్నామని మంత్రివర్యులు పోలీసు విరుద్ధావా పడుతుందని చెప్పే మాట అబద్ధాలు అని అనేక సంఘటనలు బుజువు చేశాయి. అమాయకులను కొట్టి చ పడానికి స్వేచ్ఛలమ వట్టుకొని భంగం చేయడానికి పోలీసులకు విరుద్ధావాహం లేదు. అతని కొద్ది రూపాయలు కాజేయడానికి నిరుద్ధావాహం లేదు. దొంగతనాలతోపాటు పంచుకొడానికి నిరుద్ధావాహం

లేదు. దొంగలతోపాటు పంచుకోడానికి విముక్కావాం లేదు శాంతిభద్రతలు కాపాడడం కోసం నిష్పాక్షికంగా ఉండండి అంటే నిరుక్కావాం. శాంతియుత వాతావరణం వహించవద్దు అంటే నిరుక్కావాం, నాకు ఉన్న అనుభవాలు మనవి చేయదలచుకొన్నాను వరంగల్ జిల్లాలో, ఖమ్మం జిల్లాలో, నల్గొండ జిల్లాలో ఒక క్రొత్త మార్పు రాబోతున్నది. ఉగ్రవాదులు అని చెప్పుకోదగే కొంత మందిని కాంగ్రెస్-ఐ నాయకులు, భూస్వాములు కిరాయిదారు కలిసి చంపిస్తున్నారు. మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ మీద దాడి చేస్తున్నారు. బాంబులు తుపాకులు యిస్తున్నారు. 1970-72 లో పశ్చిమ బెంగాల్‌లో ఏ రకమైన, దుర్మార్గమైన చర్యలు సాగించబడ్డాయో అదే రకమైన దుర్మార్గ చర్యలు సాగించబడుతున్నాయి. ఈ రకమైన పరిస్థితిని యిదివరకు ముఖ్యమంత్రిగారికి సాక్ష్యాధారాలతో కరపత్రాలతో నేను యిచ్చాను. ఈ రోజువరకు దాని విచారణ జరిపించలేదు అది నిత్యం పెరుగుతున్నది. ఈ మధ్యన వరంగల్ జిల్లాలో నాలుగు గ్రామాల మీద పట్టపగలు, రాత్రిపూట బాంబులతో దాడి చేశారు. మామూలుగా ఎక్కడా ఏమి లేకపోయినప్పటికి మా కార్యకర్తలను నన్ను కూడ హత్యా ప్రయత్నం నేరం క్రింద కేసులు పెడతారు. నరసంపేట జిల్లాలో హత్యాప్రయత్నం కేసులో 400 మంది కార్యకర్తలు ఉన్నారు. వేమా ఒక ముద్దాయిని ఇది కాక యితర కేసులలో మరొక 600 మంది ఉన్నారు. మొత్తం వెయ్యి మందిని మా కార్యకర్తలను నరసంపేట జిల్లాలో కేసులతో యిరికించారు. వరంగల్ జిల్లాలో మిగతా చోట్ల అదే రకంగా ఉన్నారు. మొన్న బాంబులతో తుపాకులతో దాడులు చేసి కత్తులతో పొడిచి హత్యా ప్రయత్నం చేస్తే హత్యా ప్రయత్నానికి సంబంధించిన 307 సెక్షను క్రింద ఈ రోజువరకు పోలీసులు ఆ వేరస్థుల మీద కేసు పెట్టలేదు. కాంగ్రెస్ వాతావరణం, పోలీసులు కలయిక. బాధ్యతతో కూడిన ఆరోపణ చేస్తున్నాను. ఈ వాతావరణం యిదే విధంగా ఉంటే చాల తీవ్రమైన నష్టాలు వస్తాయి. మ్యూనిసిపాలిటీలు కూడా ఉన్న పాపని మీరు తెలుసు.

నక్సలైట్స్ పాలసీ గురించి మేము మొదటి నుంచి చెబుతూనే వున్నాం. 1.10 p.m.
అది ప్రజలకు అనుకూలమైన మార్గం కాదు. అధువవ్వటికి, దాన్ని రాజకీయ సమస్యగా చూడాలి. శాంతిభద్రతలతో ముడిపెట్టి వద్దు. అది పక్షపాత ధోరణి అవుపడినట్లుగా కాల్చి వేయడం చేయవద్దు అని చెబుతున్నాము. ఆదేవిధంగా, జరిగిన్నాళ్ళు. పిసిపిల్లా లాంటి ప్రాంతాలను కల్లోలిత ప్రాంతాలుగా ప్రకటించడం తప్పు అని అంటున్నాం. అయితే దాని అర్థం ఏమిటి? ఎవరిని అడిగే దానిని కాల్చి వేయడానికో, ఎవరిని అడిగే వారిని చిత్రహింసలు పెట్టడానికో, ఎవరిని అడిగే వారిని జైళ్లలో పెట్టడానికో, పూర్తిగా మాత్రం దానిని మేము ఒప్పుకోము. ఒప్పుకోలేదు. ఇంతకుముందు కూడా ఒప్పుకోము. కాని యిప్పుడు ఏమిటి జరుగుతున్నది? మీరంతా నక్సలైట్సును ఎంకౌంటర్ పేరుతో కాల్చివేయమని ఏ విధంగా చెప్పుతున్నారో మీకు తెలుసు. ఇప్పుడు ఎన్‌కౌంటర్ అంటే దోషం అంటున్నారు. కాని, వారిని కాల్చి చంపడానికి

నక్సలైట్సును పట్టుకోవాలి. మార్క్సిస్టుపార్టిని దెబ్బతీయాలి. కాంగ్రెసు-ఐ వలంటీర్సు అంతా నక్సలైట్సు పోరు చెప్పుకొని తిరగవలసిందే. రేపు సమయం వచ్చినప్పుడు వీళ్లు అక్కడ వుండరు. అందులో నిజాయితీపరుడెవరైనా వుంటే వాడిని పట్టుకొని కాల్చివేయ్య వచ్చు. ఈ విధంగా వుంది ఆలోచన. అదే విధంగా మహబూబాద్ తాలూకాలో ఒక కొత్త పరిస్థితి ఏర్పడుతున్నది. వరంగల్లు జిల్లాలో మానుకోట తాలూకా భూస్వాములు 1957 నుంచి సుమారు 75 వరకు వారు జరిపిన ఘోరాలు అందరికి తెలుసు. కొన్ని వందల మందిని హత్య చేశారు. కొన్ని వేల మంది కాళ్లు చేతులు విరగ్గొట్టి చిత్రహింసలు చేశారు. వందల కుటుంబాలను గ్రామాలనుంచి తరిమేశారు. తమకు ప్రతిపక్ష పార్టీ అంటూ లేకుండా వాళ్లు చేసుకున్నారు. ఈ రోజున, చివరకు జనతా పార్టీ మీద దాడులు మొదలు పెట్టారు. మార్క్సిస్టు పార్టీపై దాడులు జరుపుతున్నారు. కత్తులు తుపాకులు పట్టుకుని బహిరంగంగా తిరుగుతున్నారు. పోలీసు అధికారులలో ఎవరయినా గట్టిగా మాట్లాడితే వారిని ట్రాన్స్ఫర్ చేయిస్తున్నారు. మరి గత రాత్రి, మరిపెడ గ్రామం నుంచి గోవర్ధనరెడ్డి అనే మా తాలూకా పార్టీ నాయకుడు వచ్చాడు. వారిని హత్య చేయడానికి గత మూడు వాలుగు రోజులుగా ప్రయత్నిస్తున్నారు. గడ్డి వామికి నిప్పు పెట్టారు. వాళ్లే నిప్పు పెట్టుకున్నారు వీళ్లు నిప్పుపెట్టారు అని చెప్పడానికి, యిటువంటి దుర్మార్గానికి పూనుకున్నారు. పరిస్థితి చాలా ప్రమాదకరంగా వున్నది, ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలియదు. ఈ భూస్వాముల దగ్గరవున్న తుపాకుల లైసెన్సులు కాన్సిల్ చేసి, ప్రభుత్వం వాటిని స్వాధీనం చేసుకోవాలి. నిష్పాక్షికంగా వ్యవహరించే పోలీసు అధికారులను పెట్టి శాంతిభద్రతలను కాపాడాలి. పోలీసులు గనుక నిష్పాక్షికంగావుంటే శాంతిభద్రతల పరిస్థితి సక్రమంగానే వుంటుంది. కాని, మొన్న శుక్రవారం, శనివారంలలో వరంగల్లుకు పోయినప్పుడు తెలిసింది ఏమిటంటే — రామన్న పంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పోలీసు అధికారులందరినీ మార్చివేస్తున్నారు. భూస్వాముల మాట వినే వారిని పెట్టుకుంటున్నారు. అది నా నియోజక వర్గంలో చేయబోతున్నారు. మహబూబాబాద్ తాలూకాలో చేయబోతున్నారు. ఆ జిల్లా అంతా కూడా ఈ విధంగా చేయబోతున్నారు. అన్నిటికంటే దురదృష్టకరమైన విషయమేమిటంటే — ఇద్దరు మంత్రులు ఆ జిల్లా నుంచి వున్నారు. మంచి పనికొరకు జోక్యం చేసుకుంటే మాకు అభ్యంతరం లేదు, కాని, శాంతి భద్రతలు తీయించడానికి వారు కూడా బాధ్యులు. నేను యీ విషయాన్ని హయగ్రీవాచారి గారితో మా జిల్లా పరిషత్తు అడ్వయిజరీ మీటింగులో కూడా అన్నాను — హయగ్రీవాచారి గారూ మీ పేరు పుపయోగించుకుంటున్నారు. మీరు చెప్పారని చెప్పి పోలీసు అధికారులు యీ విధంగా చేస్తున్నారు. మీ పేరు బదనామ్ చేస్తున్నారు, దీనికి మీ బాధ్యత వుందా, లేదా తేల్చుకోమని అన్నాను.

వెంటనే మాట్లాడదామన్నారు, కాని యీ రోజువరకూ ఆ మంత్రిగారిలో చలనం లేదు ఆరు నెలలు దాటింది. మాటలేదు ముచ్చట లేదు. ఇవన్నీ చూస్తుంటే రేపు రాబోయే పంచాయతీ ఎన్నికలు న్యాయంగా, జరగనిస్తారనే నమ్మకం లేదు. చాలా తీవ్రమైన దుర్మార్గాలకు పూనుకోబోతున్నట్లుగా తెలుస్తున్నది అనేక హత్యలు, అనేకమంది కొంపలు తగలబెట్టడం, అనేకమందిని చిత్ర హింసల పాలు చెయ్యడం మొదలయిన దుర్మార్గాలు చేసే ప్రమాదం వుంది. ఇది దృష్టిలో పెట్టుకుని, న్యాయంగా జరగడానికి తగు కట్టుదిట్టాలు చేయవలసిందిగా కోరుతూ నెలపు తీసుకుంటున్నాను.

*శ్రీ ఎం.జగన్నాధం:—అధ్యక్షా, బడ్జెట్ అనేది చాలా ప్రాముఖ్యతతో కూడినదనే విషయం అందరికీ తెలిసినదే. ఈ సభలోకి రాకపూర్వం—యీ బడ్జెట్టుపై వ్రసంగాలు, ప్రతిపక్షాలవారి సూచనలు, తరువాత మెజారిటీ నిర్ణయంతో ఆమోదం జరగడం యివన్నీ నేను పత్రికలలోచూస్తూ వుండేవాడిని. ఏ రాష్ట్రమయినా, ఏ ప్రాంతమయినా ఆర్థిక సమానతతో తులతూగాలంటే వ్యవసాయికంగా పారిశ్రామికంగా అభివృద్ధి సాధించడానికి అవసరమైన సర్వే జరిపి, ప్రతిపక్షాల సూచనలు తీసుకుని, అధికారులు చేసిన సూచనలు తీసుకుని వాటిని చిత్తశుద్ధితో అమలు జరపడంద్వారా ప్రగతి సాధించడానికి అవకాశం వుంటుంది అంతేగాని తమకు మెజారిటీ ఉందని ఆమోదం తీసుకుని వారియిష్టం వచ్చినట్లుగా ప్లాను వ్యతిరేకం లేకుండా చేయగూడదని మనవి చేస్తూ, యీ సందర్భంలో ఒకటి రెండు విషయాలు మాత్రం సభ దృష్టికి తీసుకురాదలచుకున్నాను.

ఒక రాజకీయ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చినప్పుడు—అది తన ఎన్నికల ప్రణాళికలో చెప్పిన విషయాలకు అణుగుణంగా బడ్జెట్ రూపొందించాలి. లేదా రాష్ట్ర విస్తృత అవసరాలను దృష్టిలో పెట్టుకుని అయినా రూపొందించడమైన చేయాలి. అధ్యక్షా యీ బడ్జెట్‌ను చూస్తే దేనికీ పొంతన లేదని మాత్రం మనవి చేస్తున్నాను. వ్యవసాయికంగా మనం అభివృద్ధి చెందవలెనంటే ప్రాజెక్టులకు సంబంధించి వనరులు మనం సమకూర్చుకోవలసి వుంది. ఇది చాలా ముఖ్యమైన విషయం. తెలంగాణా ప్రాంతంలో – హైదరాబాద్ ప్రభుత్వం వున్నప్పుడు—గోదావరి లోయ ప్రాజెక్టు అనేది వుండేది. ఆంధ్రప్రదేశ్ వచ్చిన తరువాత వచ్చిన ఒక్క భారీ ప్రాజెక్టు నాగార్జునసాగర్. ప్రతి పంచవర్షం బడ్జెట్‌లో 40 కోట్లు, 50 కోట్లు యీ విధంగా ఒక భీమ వాటా యీ ప్రాజెక్టు కొరకు కేటాయించడం జరుగుతూ వస్తున్నది. ఇట్లా ఎంతకాలం? తెలంగాణా ప్రాంతంలోని పోచంపాడు మొదలయిన ప్రాజెక్టులకు సంబంధించి చూస్తే—10 కోట్లు, 15 కోట్లు, 20 కోట్లు యీ విధంగా, గతంలో, నామకః కేటాయించడం జరిగి వున్నది. ఇప్పుడు కూడా పోచంపాడుకు యీ బడ్జెట్‌లో 24 కోట్లు కేటాయించారు, నాగార్జునసాగర్‌కు 46 కోట్లు కేటాయించారు. అయితే పోచంపాడు ప్రాజెక్టు ప్రాధాన్యతను గుర్తించినట్లు లేదు. పోచంపాడు ప్రాజెక్టు ఖర్చులు ఎంత అవసరమో, ఎన్ని జిల్లాలకు ఆవసరమో అనేకపార్టీలు ప్రజలు అభ్యర్థన చేయడం, ప్రతిపక్ష, ప్రభుత్వ పక్ష సభ్యులు మాటలు చేయడం, మంత్రులు జిల్లాలో

1-30 p. m.

గ్రామాలలో పర్యటించేటప్పుడు అనేక వాగ్దానాలు చేయడం జరిగింది. ఈ 24 కోట్లలో భూమి స్వాధీనానికి అయ్యే ఖర్చు, ఉద్యోగుల జీతాలు మొదలయినవన్నీ కూడా వున్నాయని నేను భావిస్తున్నాను. గత బడ్జెట్లు అనుభవాలను బట్టి అవసరమైతే యితర కార్యక్రమాలను కొన్ని పోస్టుపోన్ చేసి అయినాసరే ఈ ప్రాజెక్టుపై అధనంగా వెచ్చించాలని కోరుచున్నాను. తెలంగాణా జిల్లాలు, ముఖ్యంగా వరంగల్లు, కరీంనగర్, నిజామాబాద్ మంచినీటి అవసరాలు, సాగు అవసరాలను దృష్టిలో పెట్టుకుని మీరు అధనంగా కేటాయించకపోతే మారుమూ యీ ప్రాంతాలలో తీవ్రమైన అసంతృప్తి బయలుదేరుతుందని నేను అప్పుడు విశ్వాసాన్ని హెచ్చరిస్తున్నాను పోచంపాడు ప్రాజెక్టునుండి, యిటీవల పరి కలలో చూశాను, హైదరాబాదు పట్టణానికి మంచి నీటి సౌకర్యం కల్పించాలని ఒక స్టేట్ మెంట్, పూర్వం నిజాంసాగర్ నుంచి, మరొక సారి శ్రీశైలం నుంచి అని యీవిధంగా పాలకవర్గం ఇంజనీర్లను, యంత్రాంగాన్ని సర్వే చేయడానికే ఎందుకు వినియోగించుకుంటున్నారో నాకు అర్థం కావడం లేదు. వరంగల్లుకు 1980 నాటికి మంచినీళ్ళు ముఖ్యమంత్రి యిస్తామన్నారు. ఇప్పటి పరిస్థితినిబట్టి చూస్తే 80 కాదు, 84కు కూడా మంచినీళ్ళు యిచ్చే పరిస్థితి కనబడడం లేదు, మంచినీటి వసతి, ఎలక్ట్రిసిటీ మొదలయినవి వుంటేతప్ప వరంగల్లు, మిగతా జిల్లాలు పారిశ్రామికంగా అభివృద్ధికావు. హైదరాబాద్ పట్టణానికి మంచినీళ్ళు వద్దనము కాని అవసరమైతే పరిపంచ బ్యాంకు నుంచి, కేంద్రం నుంచి రుణాలు తీసుకుని ఒక సమగ్రమైన ప్రాజెక్టుగా పోచంపాడు ప్రాజెక్టును నిర్మిస్తే మంచినీళ్ళు తీసుకోవడానికి తెలంగాణా ప్రజలు అభ్యంతరం చెప్పరు. కాని, అక్కడి అవసరాలు తీర్చకుండా యిక్కడికి నీళ్లు తీసుకువస్తే మాత్రం పెద్ద అంధోళన బయలుదేరుతుందని నేను తమద్వారా మనవిచేస్తున్నాను.

మరొక విషయం అప్పుడు ప్రభుత్వ పార్టీలోని నాయకులందరూ విశ్వా తమ్ ఉద్బోధాతంలో వేదవర్గాలు, బలహీనవర్గాలు అని మొదలు పెడుతున్నారు. వాయ చెప్పే మాటలలో కవిపం పదోవంతయినా అమలు చేస్తే సంతోషిస్తాం ఇప్పుడు భూపంపకాల గురించి తమ దృష్టికి తీసుకు వస్తాను. భూసామ్యము యంత్రాంగ అధికార దుర్వినియోగం, లంచాలు అని లెక్కలు తామమాలు చేస్తున్న విషయం అందరికి తెలిసింది. అధ్యక్షా, ప్రభుత్వం తేల్చిన లెక్క ప్రకా లక్షల 84 వేల ఎకరాలు వున్నది అని. అందులో 8 లక్షల 85 వేల ఎకరాల భూమి యిచ్చా ట్రిబ్యునల్ ముందు పరిష్కారం కాకుండా వున్నవి, యించాలేదు, అంతకాదు యిచ్చా ప్రభుత్వ భూసాంగం వీని చేస్తున్నామని తేల్చి అట్టిపున్నవాళ్ళు వాటిలో అనేకులు అక్కడ్ అతిక్రమించి పూర్తిగా పంటలేదు. మూడు నిజాల చిచ్చిన్న మాత్రంగా ఉన్నారు. సర్టిఫికెట్ యిచ్చిన వారికి భూమి చూపలేదు, చేవా వివరాలతోకి యిప్పుడు పోవలసిన అవసరం లేదు. భూపంపకాలు అప్పుడు జరిగా. నిజానికి అవసరమైన వారందరికి అయిపోయిన తరువాత ఇంకా ప్రాంతంలో 15 ఎకరాలు భూమి మిగిలింది. ఆలాంటి పాడుబడిపోయిన భూమి ప్రభుత్వానికి యిస్తే తీసుకోవడానికి సిద్ధంగా వున్నారు. అటువంటి భూమి లేని వారికి యివ్వమని నేను సూచిస్తున్నాను. కాని

విరుద్ధంగా అక్కడి తహసిల్దారు, గిర్దావరు ఎవరు వెయ్యి రూపాయలు యిస్తే వారికి కాస్త మంచి భూమి, అయిదు వందలు యిచ్చిన వారికి అంతకంటే చాపి రకము భూమి ఇచ్చారు. హరిజనులకు అప్పుడు మాత్రం రాళ్ళు గుట్టలు వున్నది ఇచ్చారు. ఈ విషయం నేను కలెక్టరు దృష్టికి తీసుకునివస్తే సబ్ కలెక్టరును ఎంక్వయిరికి పంపించారు. సబ్ కలెక్టరు రిపోర్టు వచ్చినా ఆ భూమి సమస్య యింత వరకూ పరిష్కారం కాలేదుగాని, సబ్ కలెక్టరును మాత్రం తక్షణం ట్రాన్స్‌ఫర్ చేశారు ప్రభుత్వం చెప్పే మాటకూ ఆచరణకూ సంబంధం లేకపోతే, ప్రభుత్వం ప్రకటించిన చానిని అమలు జరిపే చిత్తశుద్ధి లేకపోతే, అది రాజకీయాలలో వుండే ప్రజా నాయకులకు మేమం మాత్రం కాదని మనవి చేస్తున్నాను. ప్రజల అవసరాలను దృష్టిలో తీసుకొని, సక్రమ పరిపాలన సాగించడానికి ప్రభుత్వం పూనుకోవాలని మీ ద్వారా సూచిస్తున్నాను. 11 లక్షల మందికి ఇండ్ల స్థలాలు ఇచ్చినామని చెప్పారు. వర్తమాన సంవత్సరానికి 11 కోట్లు కేటాయించారు. ప్రతి జిల్లాలోను గత ప్రభుత్వం సేకరించిన ఇండ్ల స్థలాలకుప్రతి జిల్లాలోమ పాలుగైదు లక్షల రూపాయలు యజమానులకు చెల్లించవలసి ఉంది. ఇటీవల ప్రభుత్వం సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటు ఒక జీవో ఇచ్చారు.

శ్రీ వి. సుందరయ్య:— మొత్తం రాష్ట్రంలో ఇప్పుడు తీసుకున్న భూములకు పన్నెండున్నర కోట్ల రూపాయలు ఇవ్వాలి.

*శ్రీ ఎమ్. జగన్నాధం:— ఇండ్ల స్థలాలని ప్రచారం చేస్తూ బలహీన వర్గాలకు ఎక్కడో కొన్ని సర్టిఫికేట్లు ఇవ్వడంవల్ల అనేక పబ్లిక్ రంగాలలో కార్యకర్తలకు ఇండ్ల స్థలాలు చూపిస్తారా లేదా అనే బాధ చాలా ఎక్కువగా ఉంది. మీరు ఇచ్చే డబ్బు కిస్తులకు సరిపోవడం లేదు. హైకోర్టు ఒకే మొత్తంగా ఇవ్వాలని తీర్పు ఇచ్చినట్లు పత్రికలలో చూచాము. వాటిని దృష్టిలో పెట్టుకొని మీరు యింపు చేయకపోతే బలహీన వర్గాలకు ఏ రకంగా ఇండ్ల స్థలాలు ఇవ్వగలరు? ఇచ్చిన తరువాత వారు ఏ రకంగా ఇండ్లు కట్టుకోగలరు? 11 కోట్ల రూపాయలు ఇండ్ల స్థలాలకు ఇండ్లు కట్టుకోడానికి కూడా కలిపి చూపించారు. ఇటీవల ఒక జీవో ఇచ్చారు. గత నాలుగు సంవత్సరాలుగా పెట్టుబడిదారుల భూములు స్వాధీనం చేసుకొని ఇండ్ల స్థలాలు ఇవ్వాలనే ఆర్డర్సు మొదట సర్వే జరిగి రిపోర్టులు వచ్చిన తరువాత క్రొత్త జీవో పంపారు. ఒక ప్లాటు ఎవ్వరికి తరువాత ప్లాటు ఇంకొకరికి తరువాత ప్లాటు ఇంకొకరికి, తరువాత ప్లాటు ఎవ్వరికి, ఈ విధంగా చకచకా పంచుకుంటూ ఇవ్వటికి వచ్చిన ఫైల్సు అన్నీ సమితి ఆఫీసులకు తిరగగొట్టారు. ఒక వారం లోపల రిపోర్టు రావాలి అన్నారు. సమితి ఆఫీసులలో ఫుడ్ ఫర్ వర్క్ క్రింద అంతా పనిచేస్తున్నప్పుడు ఏమి చేయాలనే విషయం మొన్న జరిగిన బాడీలో చర్చకు వచ్చింది. ఎకరాలలో పెద్ద వసూలు మాత్రం పెంచారు. అధ్యక్షా 1979 ని అంతర్జాతీయ పిల్లల సంవత్సరంగా పరిగణిస్తున్నాము. పెత్తందారుల ఇండ్లలో వెట్టి చాకిరి చేసుకొనే పిల్లలను ఎంతమందిని సమీకరించి కాలవాడీలకు పంపి విద్య గరుపుతున్నారో ఇటువంటి కార్యక్రమాలపై మాకు సమగ్రమైన రిపోర్టు ఇవ్వవలసిన అవసరం ఉంటుందని మనవి చేస్తున్నాము. పరంగాల్లు

జిల్లాకు సంబంధించిన ఒక ముఖ్యమైన విషయం అధ్యక్షా, 10-20 సంవత్సరాలుగా ఆక్కడి మైనరు ఇరిగేషను కార్యక్రమాలు ఎస్టిమేట్లు కావడమే తప్ప పని జరగడం లేదు. ఎసై న్మెంటు కమిటీలలో ఏమి నిర్ణయాలు తీసుకున్నప్పటికి చీఫ్ ఇంజనీరు కార్యాలయాలకు పోయి పైకి క్రిందకు తిరగడమే తప్ప పని జరగడం లేదు. వా నియోజక వర్గంలోనే కాండాపురంలో వనం వారి మాటు అని లంబాడీ ప్రజలు నివసించే స్థలం ఉంది. 60 సంవత్సరాల క్రితం వారు ఆనకట్ట కట్టుకున్నారు. 16 సంవత్సరాల క్రితం అది తెగిపోయింది. అప్పటి నుంచి ఎస్టిమేట్సు జరుగుతున్నాయే కాని చర్య తీసుకోడం లేదు. చీఫ్ ఇంజనీరు కార్యాలయానికి పోయి రిప్రెజెంటేషన్లు చేసాను. అది 4.50 లక్షల స్కీమ. పది సార్లు పైకి క్రిందకు తిరిగింది. ఆ వేద ప్రజల పైరవీ లోపమో, నా రిప్రెజెంటేషను లోపమో. మొత్తం మీద 12 సంవత్సరాలుగా ఆ పని అట్లాగే ఉంది. ఇక్కడనే కాదు వరంగల్లు జిల్లా మొత్తం మీద మైనరు ఇరిగేషను పనులు అధికారుల నుంచి అనేక సూచనలు వెళ్ళి నప్పటికి ప్రభుత్వ ఆమోదం పొందడం లేదు. దీనికి వివరణ అందచేయాలని కోరుతున్నాను. ఇకపోతే అధ్యక్షా, వరంగల్లులో కాకతీయ విశ్వవిద్యాలయం పెట్టారు. కాని యుజిసి గుర్తింపు కోసం కావలసిన మూల ధనం ఇంతవరకు ఆ విశ్వ విద్యాలయానికి ప్రభుత్వం సమకూర్చలేదు. స్థానికుల మంచి వచ్చినది ప్రభుత్వం ఇచ్చింది అంతా కలిసి రెండు కోట్లు ఆస్తులు సంపాదించుకున్నారు. మరొక కోటి రూపాయలు వారికి ఏర్పాటు చేస్తే వారికి యుజిసి గుర్తింపు ఇస్తుంది అంటున్నారు. అది వచ్చిన వాడు విశ్వ విద్యాలయానికి తగిన రూపం వస్తుంది. ఇప్పుడు అది పిజి సెంటర్ మాదిరే ఉంది ఇప్పు కొత్త కోర్సులు ఏమి అక్కడ లేవు. కాకతీయ విశ్వ విద్యాలయం తెలంగాణా ప్రాంతానికి చెందిన విశ్వవిద్యాలయం కనుక దానికి తగిన వసతులు. సౌకర్యాలు సమకూర్చి ప్రభుత్వం సహాయపడాలని కోరుతున్నాను హోమ్ పాడు కాల్వల విషయం మరొక సారి మంత్రిగారి దృష్టికి తెస్తూ వెలువు తీసుకుంటున్నాను

1-30 p. m.

Mr. Deputy Speaker:— The House now stands adjourned till 8-30 a.m. tomorrow,

(The House, then adjourned to met again at 8-30 a.m, on 21st February, 1979).